RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 28.12.2024 | సంపుటి : 11 సంచిక : 170 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ఆయువు తీసిన అతివేగం..

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు దుర్మరణం

హైదరాబాద్ మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

హైదరాబాద్(జనంసాక్షి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి చెందిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బోరబండకు చెందిన ఆకాన్క్ష, రఘుబాబు

మిగతా 2లో..

కానిస్టేబుల్ వేధింపులు భరించలేక

పీహెచ్‌డీ విద్యార్థిని ఆత్మహత్య

ముగ్గురు నిందితుల అరెస్టు

హైదరాబాద్(జనంసాక్షి): కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పరిశోధక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది.

మిగతా 2లో..

అధికార లాంఛనాలతో నేడు మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు

వారంరోజులు సంతాపదినాలు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

- మాజీ ప్రధానికి రాష్ట్రపతి ముర్ము ఘన నివాళి
- ప్రధాని మోడీ, అమిత్‌షా తదితరుల శ్రద్ధాంజలి
- నివాళులర్పించిన సోనియా, రాహుల్, ఖర్గే
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం
- నేడు ఎఐసిసి కార్యాలయానికి పార్థివదేహం

దేశం ఓ గొప్ప నాయకుడిని కోల్పోయింది : సీఎం రేవంత్

మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించిన తెలంగాణ ముఖ్యమంత్రి

తెలంగాణ కాంగ్రెస్ సంతాపం వారంపాటు రాజకీయ కార్యకలాపాలకు దూరం.. టీపిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ప్రకటన

న్యూఢిల్లీ(జనంసాక్షి): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. బెళగావి నుంచి నేరుగా

మిగతా 2లో..

మన్మోహన్ కేబినెట్‌లో పనిచేయడం

మా అదృష్టం

తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం: కేసీఆర్

2లో

మన్మోహన్‌తో మాది విడదీయరాని బంధం

ఇరుదేశాల బంధం బలోపేతానికి ఎంతో కృషి చేశారు

అగ్రరాజ్యం అమెరికా నివాళి

న్యూఢిల్లీ,డిసెంబర్27(జనంసాక్షి): భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివ దేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ

మిగతా 2లో..

తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షల నిర్వహణ

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌కు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జనవరి 2 నుంచి 20 వరకు జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను విద్యాశాఖ అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు నిర్వహిస్తారు. జనవరి 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో ఆరు రోజులు పేపర్ -2 పరీక్షలు

మిగతా 2లో..

అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరడంతో సోమవారానికి వాయిదా వేసిన కోర్టు.. వర్చువల్‌గా పాల్గొన్న నటుడు

హైదరాబాద్(జనంసాక్షి): నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్

మిగతా 2లో..

31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చెయ్యొద్దు

ఫార్ములా ఈ -కార్ రేసింగ్ కేసులో పోలీసులకు హైకోర్టు ఆదేశం

తదుపరి విచారణ..31కి వాయిదా వేసిన ధర్మాసనం

హైదరాబాద్(జనంసాక్షి): ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్

ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క

మిగతా 2లో..

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు

రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న మాజీ సర్పంచ్‌లు

హైదరాబాద్(జనంసాక్షి): పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లంతా మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపు ఘాట్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడ్డ సర్పంచ్‌ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడంతో.. ఆర్థిక ఇబ్బందులు కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు.

మిగతా 2లో..

ముంబై ఉగ్రదాడి కుట్రదారు..

హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ

మృతి

లాహోర్(జనంసాక్షి): ముంబై ఉగ్రదాడి కుట్రదారు, లష్కరే తోయిబా (ఎల్ఈటీ) డిప్యూటీ చీఫ్ హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ శుక్రవారం పాకిస్థాన్‌లో గుండెపోటుతో మరణించారు. గత కొద్ది రోజులుగా లాహోర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ.. శుక్రవారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారని జమాత్-ఉద్-దవా అధికారి ధృవీకరించారు. కాగా, 2019 మేలో మక్కీని పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది. 2020లో పాకిస్తానీ ఉగ్రవాద నిరోధక కోర్టు టెర్రర్ ఫైనాన్సింగ్ కేసుల్లో

మిగతా 2లో..

పార్కర్ సోలార్ ప్రోబ్ సురక్షితంగానే ఉంది

వ్యోమ నౌక నుంచి గురువారమే సంకేతాలు అందాయి: నాసా

జనవరి 1న తన పరిశోధనల టెలిమెట్రీ డేటాను పంపనుందని వెల్లడి

న్యూయార్క్(జనంసాక్షి): సూర్యుడి అన్వేషణ నిమిత్తం దానికి అత్యంత సమీపంలోకి వెళ్లిన పార్కర్ సోలార్ ప్రోబ్ సురక్షితంగానే ఉందని నాసా శుక్రవారం వెల్లడించింది. సూర్యుడి బాహ్య వాతావరణంగా పిలిచే కరోనా పరిశోధన నిమిత్తం శాస్త్రవేత్తలు దాన్ని పంపించారు. కాగా సూర్యుడికి అతి సమీపంలోకి వెళ్లిన తర్వాత తాత్కాలికంగా దాని నుంచి సంకేతాలు అందలేదని అధి కారులు పేర్కొన్నారు. వాటి కోసం శుక్రవా రం వరకూ వేచి చూడాలని భావించారు. అయితే.. ఆ సంకేతాలు గురువారమే అందినట్లు పేర్కొన్నారు. గురువారం రాత్రి పార్కర్ సోలార్ ప్రోబ్ నుంచి సంకేతం వచ్చిందని మేరీలాండ్‌లోని జాన్ హాప్కిన్స్ అప్లైడ్ ఫిజిక్స్ లేబోరేటరీ వెల్లడించింది. డిసెంబరు 24న సౌర ఉపరితలానికి 6.1 మిలియన్

మిగతా 2లో..



తెలంగాణ సిఫార్సు లేఖలు ఆమోదిస్తాం..

కానీ..

వారంలో కేవలం రెండు రోజులు మాత్రమే..

కొత్త మెలిక పెట్టిన టీటీడీ

తిరుమల(జనంసాక్షి): తెలంగాణలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు శుభవార్త చెప్పింది. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే ప్రశ్నపై టీటీడీ ఈవో శ్యామల రావు గతంలో స్పందించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తున్నామని స్పష్టత ఇచ్చారు. తెలంగాణ నుంచి సిఫార్సు లేఖలు తీసుకువస్తే.. చెల్లుబాటు కావని స్పష్టమైంది. దీంతో తెలంగాణ ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో..

డబ్ల్యూహెచ్‌వో అధ్యక్షుడికి

తృటిలో తప్పిన పెనుప్రమాదం

బాంబు దాడి నుంచి తప్పించుకున్న టెడ్రోస్ అధానోమ్.. ఘటనను ఖండించిన ఐరాస

న్యూయార్క్(జనంసాక్షి): ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధానోమ్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. యెమెన్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం ఎక్కేందుకు వేచిఉండగా వైమానిక బాంబు దాడి జరిగింది. సనాలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని ఐక్యరాజ్యసమితి ఖండించింది. 'ఐక్యరాజ్యసమితికి చెందిన ఉద్యోగులతో కలిసి ఖైదీల విడుదలపై చర్చలు,

మిగతా 2లో..

ఉక్రెయిన్‌పై యుద్ధంలో విజయం మాదే

తప్పకుండా గెలిచి తీరుతాం.. రష్యా అధ్యక్షుడు పుతిన్ ధీమా

మాస్కో(జనంసాక్షి): సుదీర్ఘకాలంగా రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈక్రమంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పోరాటంలో తాము విజయం సాధిస్తామని తనకు పూర్తి నమ్మకం ఉందన్నారు. సుప్రీం యూరేషియన్ ఎకనామిక్ కౌన్సిల్ లో ఆయన ఈమేరకు మాట్లాడారు. 'నేను దేవుణ్ణి నమ్ముతాను. ఆయన మావైపే ఉన్నాడు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో 2025లో మాస్కో తప్పక విజయం సాధిస్తుంది. ఇదే విషయాన్ని నివేదికలు సైతం వెల్లడిస్తున్నాయి' అని పుతిన్ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌కు నాటోలో సభ్యత్వం కల్పించడాన్ని ఆలస్యం చేస్తూనే.. యుద్ధాన్ని ముగించాలని అమెరికా యోచిస్తుందని ఓ విలేకరి పేర్కొన్న అంశంపై పుతిన్ స్పందించారు. 'అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ 2021 లోనూ ఇదే ప్రతిపాదన చేశారు. ఆయా ఒప్పందం మాస్కోకు ఆమోదయోగ్యంగా లేదని మేము పేర్కొన్నాం. ఈ యుద్ధాన్ని ఆపాలనే మేము ప్రయత్నిస్తున్నాం. దీనిలో మేము విజయం సాధిస్తాం. ఆర్థికరంగంలో మా లక్ష్యాలను సాధించడంతో పాటు



సామాజిక సమస్యలు, సైనిక భద్రతకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తాం' అని తెలిపారు. ఈసందర్భంగా కీవ్‌తో శాంతి చర్చలు నిర్వహించాలనే స్లోవేకియా ప్రతిపాదనను స్వాగతిస్తునట్లు వెల్లడించారు. 2022 ప్రారంభం నుంచి రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం నడుస్తోంది. ముగింపు ఛాయలు ఎక్కడా కనిపించడం లేదు. ఈనేపథ్యంలో పుతిన్‌తో ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ కు ఉన్న మైత్రితో రష్యా సైన్యాన్ని బలోపేతం చేస్తూ.. కిమ్ సైనికులను బరిలోకి దించారు. ఇందులోభాగంగా మూడు గ్రామాల్లో దాదాపు 10వేల మంది కిమ్ సైనికులు పోరాడుతున్నారు. తొలుత

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
28.12.2024

దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది

దిల్లీ వెళ్లిన సీఎం అక్కడి నుంచి మన్మోహన్ నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పలువురు ఎంపీలు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక వేత్త, మహా నాయకుడు, సంస్కరణ వాది అని అన్నింటికి మించి గొప్ప మానవతావాది అని పేర్కొన్నారు.మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక గొప్ప కుమారుడిని కోల్పోయిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ప్రధానమంత్రి మృతికి తన సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని సీఎం తెలియజేశారు.. నిర్ణయాల తీసుకోవడంలో సమగ్రత, పారదర్శకత అన్నింటికీ మించి మానవీయ స్పర్శను జోడించ ేవారని, నవ భారత శిల్పుల్లో మన్మోహన్ సింగ్ ఒకరని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు..రాజకీయ, ప్రజా జీవితంలో గౌరవ మర్యాదలు ఎలా పాటించాలో ఆయన తన ప్రవర్తన ద్వారా చూపించారని సీఎం పేర్కొన్నారు.

వారంపాటు రాజకీయకార్యకలాపలకు దూరం

– పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷–రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గ్టటెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.

మన్మోహన్‌తో మాది విడదీయరాని బంధం

ఇరుదేశాల బంధం బలోపేతానికి ఎంతో కృషి చేశారు

మాజీ ప్రధానికి అగ్రరాజ్యం అమెరికా నివాళి

వాషింగ్టన్(జనంసాక్షి): ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపం వ్యక్తం చేసింది. యూఎస్–భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గ్రేట్ ఛాంపియన్ అని కొనియాడింది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలలో భారత్, అమెరికా మధ్య అధునాతన సంబంధానికి పునాది వేయడంలో డాక్టర్ సింగ్ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందుకు భారతదేశ ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది. యూఎస్––భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్–ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండిపోతారు. ఇండియా, యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం కృషి చేసిన మన్మోహన్ సింగ్ అంకితభావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం' అని పేర్కొన్నారు. సరికొత్త ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ, దశ చూపిన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను ఈ చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది. ఇక, ఆయన హయాంలో అమెరికాతో జరిగిన అణుఒప్పందం పెను సంచలనమే..! కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వచ్చినా దానిపై ఆయన (ఓజీనిపనీరజీని ÷నాతినిరర) ధైర్యంగా ముందుకెళ్లారు. తన మైనార్టీ ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకొని హెచ్చరికలు జారీ చేసినా వెరవకుండా 2008లో అగ్రరాజ్యంతో అణుఒప్పందం చేసుకున్నారు. అందుకేనేమో.. నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా కు ఈయనంటే ప్రత్యేక అభిమానం. ఈ ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత కెనడాలోని టొరంటో వేదికగా జీ20 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఒబామా మాట్లాడుతూ మన్మోహన్‌పై ప్రశంసలు కురిపించారు. 'ప్రధాని చెబితే ప్రజలు తప్పకుండా వింటారనే మాటను మీరు నిజం చేశారని ఈ వేదికపై నుంచి నేను బలంగా చెబుతున్నా' అని ప్రశంసించారు. ఆ తర్వాత తాను రాసిన 'ఎ ప్రామిస్డ్ ల్యాండ్' పుస్తకంలోనూ మన్మోహన్ గురించి ఒబామా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన నిజాయతీపరుడు అని అభివర్ణించారు. భారత ప్రజల శ్రేయస్సు, ఆర్థిక సంస్కరణల కోసం ఆయన నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. తన సంస్కరణ లతో ఎంతోమందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. తెలివైన, ఆలోచనాత్మకమైన, కపటం లేని నిజాయతీతో కూడిన వ్యక్తిత్వం మన్మోహన్ సొంతమని కొనియాడారు. 1998లో భారత్ పోఖ్రాన్ 2 అణుపరీక్షలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో అగ్రరాజ్యం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ మనపై పాక్షిక ఆంక్షలు విధించింది. అయితే, అమెరికాతో మన్మోహన్ చేసుకున్న అణుఒప్పందం తర్వాత భారత్‌పై ఉన్న ఈ ఆంక్షలు తొలగిపోయాయి.

తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

జరగనుండగా.. జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నాలుగు రోజులు పేపర్–1 పరీక్షలు నిర్వహిస్తారు. నవంబర్ 7 నుంచి 20 వరకు టెట్‌కు దరఖాస్తులు స్వీకరించగా.. దాదాపు 2.75లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.హాల్ టికెట్లను టీజీ టెట్ కన్వీనర్ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. టెట్ రాతపరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు.ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డుల్లో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీని తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

అధికారలాంఛనాలతో నేడు మన్మోహన్ అంత్యక్రియలు

పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది.92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

నేడు ఎఐసిసి కార్యాలయానికి పార్థివదేహం

భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా అపారమైన జ్ఞానం, సమగ్రతతో భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ఆయనలోని వినయం, ఆర్థికశాస్త్రంపై ఆయనకున్న లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తిని చ్చాయి. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను' అని అన్నారు. ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ.. మన్మోహన్ ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేసేవారని పేర్కొన్నారు. ఆర్థిక విషయాలపై ఆయనకు చాలా జ్ఞానం ఉందని అన్నారు. మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంతో మన్మోహన్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. గురువారం రాత్రి ఆయన మరణవార్త తెలియడంతో కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్ధంతరంగా ముగించి.. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే దిల్లీకి బయలుదేరారు. దిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంక ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. దీనిపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన్మోహన్ పార్థివ దేహాన్ని ఆయన నివాసంలో ఉంచారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాల యానికి తీసుకురానున్నారు. రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

మన్మోహన్ సింగ్ అంత్యక్రియలపై కేంద్ర హోంశాఖ కీలక ప్రకటన

మాజీ ప్రధాని అంత్యక్రియలు శనివారం అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. దిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో శనివారం ఉదయం 11.45గంటలకు ఆయన అంతిమ సంస్కారాలు జరుగుతాయని కేంద్ర హోంశాఖ వెల్లడించింది.సైనిక లాంఛనాలతో తుది వీడ్కోలు పలికేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కేంద్ర రక్షణ శాఖను కోరినట్లు ఓ ప్రకటనలో పేర్కొంది.

స్మారక స్థలం నిర్మాణం కోసం ప్రధానికి ఖర్గే లేఖ..

మరోవైపు, మన్మోహన్ సింగ్‌కు అంత్యక్రియలు నిర్వహించే ప్రదేశంలో స్మారక స్థలం నిర్మించాలని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. దేశానికి రెండుసార్లు ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్‌కు స్మారక స్థలం ఏర్పాటుపై ఉదయం ప్రధానితో ఫోన్‌లో మాట్లాడిన ఖర్గే.. తాజాగా ఈ అంశంపై ఆయనకు రెండు పేజీల లేఖ రాశారు. రాజనీతిజ్ఞులు, మాజీ ప్రధానమంత్రులకు అంత్యక్రియలు జరిగిన స్థలంలోనే వారి స్మారకాలను నిర్మించిన సంప్రదాయాన్ని గుర్తు చేశారు. దేశ ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ అత్యంత గౌరవనీయమైన స్థానాన్ని కలిగి ఉన్నారని, ఆయన సేవలు, సాధించిన విజయాలు అపూర్వమైనవన్నారు.దిల్లీలోని మోతీలాల్ నెహ్రూ రోడ్డులో మన్మోహన్‌సింగ్ నివాసంలోనే ఆయన పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. శనివారం ఉదయం 8 గంటలకు అక్కడి నుంచి ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తరలిస్తారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల సందర్శనార్థం ఉదయం 8.30గంటల నుంచి 9.30గంటల వరకు అక్కడే ఉంచుతారు. అనంతరం అక్కడి నుంచి అంతిమయాత్ర మొదలవుతుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు.

మన్మోహన్ కేబినెట్‌లో పనిచేయడం మా అదృష్టం

తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం

రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారు: కేసీఆర్

హైదరాబాద్(జనంసాక్షి):

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనది. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

డబ్ల్యూహెచ్‌వో అధ్యక్షుడికి తృటిలో తప్పిన పెనుప్రమాదం

యెమెన్‌లో ఆరోగ్యం, మానవతా పరిస్థితులను అంచనా వేసేందుకు అక్కడికి వెళ్లాం. ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని మేము పిలుపునిచ్చాం. సనాలో విమానం ఎక్కేందుకు వేచిఉండగా బాంబు దాడి జరిగింది. ఈ దాడిలో ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం. విమానంలోని ఓ సిబ్బంది గాయాలపాలయ్యారు. ఘటన జరిగిన ప్రాంతానికి, మాకు కొన్ని మీటర్ల దూరం మాత్రమే ఉంది. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలియచేస్తున్నాం' అని అధానోమ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.ఈ దాడిని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ఎక్స్ వేదికగా ఖండించారు. 'ఇటీవల యెమెన్, ఇజ్రాయెల్‌ల మధ్య దాడులు తీవ్రతరం అయ్యాయి. సనా అంతర్జాతీయ విమనాశ్రయంతో సహా ఎర్రసముద్రం, ఓడరేవులు, యెమెన్‌లో పవర్ స్టేషన్‌లపై వైమానిక దాడులు ఆందోళనకరంగా ఉన్నాయి' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా అంతర్జాతీయ చట్టాలను గౌరవించాలన్నారు. పౌరులు, మానవతా కార్మికులే లక్ష్యంగా దాడులు చేయకూడదన్నారు. యెమెన్‌లోని సనా విమానాశ్రయం, ఇతర నౌకాశ్రయాలపై, పలు విద్యుత్కేంద్రాలపై గురువారం ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. హమాస్, హెజ్‌బొల్లా, సిరియాలోని అసద్ ప్రభుత్వాలు ఏం నేర్చుకున్నారో, త్వరలో హూతీలు అదే నేర్చుకుంటారని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యాఖ్యలు చేసిన మరుసటిరోజే ఈ దాడులు జరగడం గమనార్హం. గత కొన్ని రోజులుగా హూతీలు.. ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులు చేస్తున్నారు. ఈ దాడుల్లో కొంతమంది ఇజ్రాయెలీ పౌరులకూ గాయాలయ్యాయి. ఈనేపథ్యంలో హూతీలను టెల్‌అవీవ్ లక్ష్యంగా చేసుకుంది. తాజా దాడులను ఇతర సైనికాధికారులతో కలిసి నెతన్యాహు పర్యవేక్షించినట్లు ఇజ్రాయెల్ ప్రభుత్వం తెలిపింది.

హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ మృతి

అతనిని దోషిగా నిర్ధారించడంతో అతనికి ఆరు నెలల జైలు శిక్ష విధించింది.అలాగే, 26/11 ముంబై టెర్రర్ దాడులకు ఆర్థిక సహాయం అందించడంలో హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ కీలక పాత్ర పోషించారు. దీంతో 2023లో మక్కీని ప్రపంచ ఉగ్రవాదిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రకటించింది. దీంతో అతడి ఆస్తులను జప్తు చేయడంతో పాటు ఆయన ప్రయాణాలపై ఆంక్షలు విధించింది.

31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చెయ్యొద్దు

రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

తెలంగాణ సిఫార్సు లేఖలు ఆమోదస్తాం.. కానీ..

దేవస్థానంలో తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి పలు ఘటనలు వరుసగా వెలుగులోకి వచ్చాయి.దీంతో తాజాగా టీటీడీ బోర్డు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖల అంశాన్ని పునఃపరిశీలించింది. మిత్ర, సాటి తెలుగు రాష్ట్రంపై ఇలాంటి నిర్ణయం సరికాదనుకుంది. బోర్డులోని మెజారిటీ సభ్యులు కూడా సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. దీంతో బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలు వారానికి రెండు సార్లు అనుమతిస్తారు

అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమ యం కోరారు. దాంతో కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియ నుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోయిన విషయం తెలిసిందే

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కొందరి సర్పంచ్‌ల కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం తీసుకొచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక వేధింపులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇక మాజీ సర్పంచ్‌లను మభ్యపెట్టకుండా.. వీలైనంత త్వరగా పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, గణేష్, నవీన్ కుమార్, పల్లె వెంకటేశం, సంఘం రాష్ట్ర నాయకులు ప్రణీత్ చంద్, బాషబోయిన ఉప్పలయ్య, లాగ్గాని రమేశ్, పూర్ణ చందర్ గౌడ్ రాష్ట్ర కమిటి తదితరులు పాల్గొన్నారు.

ఆయువు తీసిన అతివేగం

అర్ధరాత్రి సమయంలో బోరబండ నుంచి మాదాపూర్ వెళ్తుండగా.. మాదాపూర్ 100 ఫీట్ రోడ్‌ల

చేదెక్కిన గోదావరి గంగా చక్కెర కర్మాగారం!

- గరళంగా మంజీర నీరు!
- పరిశ్రమకు 'అక్రమంగా మంజీరా నీరు'!
- కలుషిత నీటితో 'మృత్యువాత పడుతున్న మూగజీవాలు'!
- దుర్వాసనతో 'అవస్థల పాలవుతున్న అన్నదాతలు'!

న్యాల్‌కల్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : జిల్లాలోని జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాల పరిధిలోని చెరుకు రైతుల సౌకర్యార్థం తాజాగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ ప్రారంభించిన "మాటూరు గోదావరి గంగా చక్కెర కర్మాగారం"స్థానిక ప్రజానీకానికి, రైతులకు, కార్మికులకు, మూగ జీవాలకు పెను శాపంగా మారింది. కాలం చెల్లిన యంత్ర పరికరాలు, సామాగ్రితో నిర్మాణం చేపట్టడంతో కర్మాగారంలో పని చేస్తున్న కార్మికులకు సైతం పెను ప్రమాదకరంగా మారింది. కార్మిక చట్టాలు, పర్యావరణ, నీటిపారుదల, తదితర శాఖల అనుమతులను బేకాతరు చేస్తూ కర్మాగారాన్ని ఇదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. నిబంధనలకు పాతరేసి అక్రమంగా కొనసాగుతున్న సంగారెడ్డి జిల్లా, రాయికోడ్, న్యా ల్ కల్ మండలాల పరిధిలోని.."మాటూరు గోదావరి గంగా చక్కెర కర్మాగారంపై 'జనంసాక్షి' ప్రత్యేక కథనం!

రూ:250 కోట్లతో నిర్మాణం చేపట్టిన "మాటూరు గోదావరి గంగా చక్కర కర్మాగారాన్ని" రాష్ట్ర మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ నవంబర్ 8న ప్రారంభించారు. చెరుకు రైతుల సంక్షేమానికై నేరుగా.."సీఎం ప్రత్యేక కమిటీ" వేశారని, జిల్లాలోని చెరుకు రైతులకు ఎంతో ప్రయోజనం కలుగనుందని, స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి సమకూరనుందని మంత్రి స్పష్టం చేసి కనీసం పాతిక రోజులైనా గడపక ముందే.. కర్మాగారం వెదజల్లుతున్న వ్యర్థ జలాలతో సమీపంలోని ప్రజానికం, రైతులు తీవ్రమైన దుర్వాసనతో అవస్థల పాలవుతున్నారు. మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. ఇటీవలే ఓ గ్రామానికి చెందిన ఓ పాడి గేదే కలుషిత నీరు సేవించడంతో మృత్యువాత పడింది. పదుల సంఖ్యలో చేపలు మృతి చెందిన ఘటనలు చోటు చేసుకున్నాయి. దాదాపు 800 డిగ్రీల ఉష్ణోగ్రత గల వీడి నీరు ప్రమాదవశాత్తు కార్మికులపై వెదజల్లడంతో ఐదుగురి కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి తృతిలో ప్రణాపాయం తప్పింది.

పరిశ్రమకు 'అక్రమంగా మంజీరా నీరు'!

జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండానే కర్మాగారం మంజీరా నీటిని యదేచ్ఛగా వాడుకుంటున్నారు. రాఘవపూర్ గ్రామానికి చెందిన ఓ రైతు తన వ్యవసాయ పంటల సాగు కోసం మంజీరా నది నుండి పంట పొలాల వరకు పైప్ లైన్ ద్వారా నీటిని తరలించుకొని గత కొంతకాలంగా సాగు చేస్తున్నాడు. రైతు సాగు చేస్తున్న పొలం నుండి అక్రమంగా కర్మాగారానికి మంజీరా నది నీటిని గత కొన్ని రోజులుగా తరలించి అక్రమాలకు పాల్పడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారుల అలసత్వం కారణంగానే కార్మికచట్టాలకు విరుద్ధంగా పరిశ్రమ కొనసాగుతోంది. స్థానిక ప్రజానికం, రైతులు, కార్మికులు అవస్థలు పడుతున్న ఉన్నతాధికారులు మాత్రం దృష్టి సారించక కోవడం పట్ల మండి పడుతున్నారు. అధికారులు వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజానికం, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

త్వరలోనే పరిశీలిస్తాం..

ఈ నెల మొదటి వారం లోనే పరిశ్రమకు అనుమతులు ఇచ్చాం. ఇటీవలే తనిఖీ చేసాం. అతి త్వరలోనే మరో మారు తనిఖీ చేస్తాం. చెక్కర పరిశ్రమ ద్వారా వస్తున్న వ్యర్థ జలాలను సేకరిస్తాం. చట్ట విరుద్ధం, నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమ కొనసాగితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం.

-గీత, జిల్లా కాలుష్య నియంత్రణ అధికారిణి

న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

హైదరాబాద్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండి వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్లాన్ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందు కోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ఫైల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ఫైల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. జాగ్రత్త!! అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.

అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కుటుంబాలకు ఎస్పీ పరామర్శ

గోవిందరావుపేట, డిసెంబర్ 27 (జనంసాక్షి) : అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేతలు బడే చొక్కారావు, కొయ్యాడ సాంబయ్య ఇళ్లను జిల్లా ఎస్పీ శబరీష్ శుక్రవారం సందర్శించారు. తాడ్వాయి మండలం కాల్వపల్లిలో బడే చొక్కారావు ఇంటికి వెళ్లి..తల్లి బతుకమ్మకు నిత్యావసరాలు అందించారు. గోవిందరావుపేట మండలం మొద్దులగూడెంలో సాంబయ్య ఇంటికి కూడా వెళ్లారు ఎస్పీ. సాంబయ్య భార్య సుజాతకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ.. బడే చొక్కారావు, కొయ్యాడ సాంబయ్య అడవి వీడి జనంలోకి రావాలని ఎస్పీ శబరీష్ పేర్కొన్నారు. చొక్కారావు, సాంబయ్యపై ఉన్న రివార్డులతో పాటు ఇండ్ల మంజూరుకు ములుగు ఎస్పీ హామీ ఇచ్చారు.

రైలు పట్టాల మీద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

వరంగల్, డిసెంబర్ 27(జనంసాక్షి) : వరంగల్ కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. దర్గా రైల్వే గేటు వద్ద 40 ఏండ్ల వ్యక్తి డెడ్ బాడీ లభ్యమైనట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. అయితే శు క్రవారం ఉదయం ఈ మార్గం గుండా వెళ్తున్న గూడ్స్ రైలుకు ఎదురుగా వెళ్లి.. ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడు బ్లూ కలర్ ప్యాంట్, తెలుపు రంగు షర్ట్ ధరించాడని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సుపారీ హత్య కేసును చేదించిన పోలీసులు

బెల్లంపల్లి, డిసెంబర్ 27, (జనంసాక్షి) : బెల్లంపల్లి పోలీసులు సుపారీ హత్య కేసును చేదించారు. బెల్లంపల్లి రూరల్ సీఐ ఆష్జలోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం పాత కక్షలు దృష్టిలో ఉంచుకొని పథకం ప్రకారం హత్య చేయించడానికి పూనుకున్న కుట్రను పోలీసులు చేధించి ఐదుగురు నిందితులను పట్టుకున్నట్లు సీఐ వివరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ మండలం పాత సర్సాల గ్రామానికి చెందిన పాముల పురుషోత్తంకు పాముల శివసాయి, జాడి శ్యాంరావ్ కు పాత కక్షలు ఉన్నాయి. వీటిని ద్రుష్టిలో పెట్టుకొని పాముల పురుషోత్తంను చంపడానికి పెంటపర్తి రమేష్, మహేష్ సురేష్ సముద్రాల, ప్రదీప్ ఋషికేష్ కుమార్ లకు 50 వేల రూపాయలు ఇచ్చి హత్య చేయించడానికి పథకం వేశారని వివరించారు. పథకంలో భాగంగా ఈనెల 24 సాయంత్రం పెంటపర్తి రమేష్, మహేష్ సురేష్ సముద్రాల, ప్రదీప్ ఋషికేష్ కుమార్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ వద్ద బాధితుడు అయిన పాముల పురుషోత్తం కారును 2700 రూపాయలకు కిరాయికి మాట్లాడుకొని కాగజ్ నగర్ నుండి మంచిర్యాలకు వెళ్తుండగా ముగ్గురిలో ఒక వ్యక్తి బెల్లంపల్లి శ్రీ నిధి హెూమ్స్ దగ్గర దిగుతాడని చెప్పగా బెల్లంపల్లిలోని పంచముఖ హనుమాన్ విగ్రహం దగ్గర యూ టర్న్ తీసుకొని కొంత దూరం వెళ్లగా తిరుమల హిల్స్ దాటగానే మూత్ర విసర్జన కోసం కారు ఆపమనగా కారు డ్రైవర్ కారు ఆపి, దిగడంతో ముగ్గురు వ్యక్తులు కారు డ్రైవర్ పురుషోత్తంను బండ రాళ్లతో తల మీద, కాళ్ళ మీద కొట్టగా, కింద పడటం తో అతను చనిపోయాడని అనుకోని అతని వద్ద ఉన్న 3500 రూపాయల నగదు, సెల్ ఫోన్, కారును తీసుకొని కాగజనగర్ వైపు వెళ్ళినారని వివరించారు. బాధితుని కుమారుడు పాముల ప్రవీణ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా శుక్రవారం పోలీసులకు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు తాండూర్ మండలం లోని మాదారం 3 ఇంక్లైన్ కు వెళ్ళు మార్గంలో గల అడవిలో నిందితులను పట్టుకోని రిమాండ్ కు తరలించామన్నారు. నిందితుల నుంచి జైలో కారు, 6 సెల్ ఫోన్ లు, 5000 రూపాయల నగదు రికవరీ చేశామన్నారు. నిందితులని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన బెల్లంపల్లి రూరల్ సీఐ ఆష్జలుద్దిన్, ఎస్సైలు రమేష్, మహేందర్, ప్రసాద్, సిబ్బందిని మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అభినందించారు.

మన్మోహన్‌సింగ్ మృతి బాధాకరం

హైదరాబాద్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి చాలా బాధాకరమని టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఏమే ఖాదర్ అన్నారు. గొప్ప ఆర్థిక వేత్త, సంస్కరణ వాది అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పార్లమెంట్లో బిల్లు వచ్చినప్పుడు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చ విధంగా ప్రయత్నించారని, ఆయన్ని మనం ఇప్పుడు కోల్పోయామని అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశన్న అసోసియేట్ ప్రెసిడెంట్. డాక్టర్ సురేందర్. డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

సిఐఎల్ అధికారుల పదవీ విరమణలు

(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)

కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల చైర్మన్‌తో సహా తొమ్మిది మంది ఉన్నతాధికారులు కొత్త సంవత్సరంలో కంపెనీకి గుడ్‌బై చెప్పనున్నారు. కోల్ ఇండియా (సిఐఎల్) మరియు అనుబంధ కంపెనీలకు చెందిన తొమ్మిది మంది ఉన్నతాధికారులు కొత్త సంవత్సరంలో అంటే 2025లో పదవీ విరమణ చేయనున్నారు. కొత్త సంవత్సరం మొదటి నెలలో అంటే జనవరి 31న సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ సిఎండి డాక్టర్ ప్రేమ్ సాగర్ మిశ్రా పదవీ విరమణ చేస్తున్నారు. సీఎండీగా డాక్టర్ మిశ్రా పదవీకాలం 19 ఆగస్టు 2023తో ముగిసింది. అతని పదవీకాలం జనవరి 31, 2025 వరకు పొడిగించబడింది.దీని తర్వాత, కోల్ ఇండియా డైరెక్టర్ (బిజినెస్ డెవలప్‌మెంట్) దేబాశిష్ నందా మే 31, 2025న పదవీ విరమణ చేయనున్నారు. ఈ తేదీన ఎన్‌సిఎల్ డైరెక్టర్ (టెక్నికల్) జితేంద్ర మాలిక్ పదవీ విరమణ చేయనున్నారు.అనిల్ కుమార్ సింగ్, డైరెక్టర్ (టెక్నికల్), వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (డబ్ల్యూసిఎల్), జూలై 31, 2025న పదవీ విరమణ చేయనున్నారు. బిసిసిఎల్ సిఎండి సమీరన్ దత్తా మరియు డైరెక్టర్ (ఫైనాన్స్) రాకేష్ కుమార్ సహాయ్ పదవీకాలం ఆగస్టు 31, 2025తో ముగుస్తుంది, అంటే ఇద్దరు అధికారులు పదవీ విరమణ చేయనున్నారు. జుగల్ కుమార్ బోరా, డైరెక్టర్ (టెక్నికల్, ప్రాజెక్ట్, ప్లానింగ్), మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ సెప్టెంబర్ 30, 2025న పదవీ విరమణ చేస్తున్నారు.కోల్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ పీఎం ప్రసాద్ అక్టోబర్ 31, 2025న పదవీ విరమణ చేయనున్నారు. సీఎంపిడిఐ ఎల్ సీఎండీ మనోజ్ కుమార్ కూడా అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్నారు.

ఆవోపా హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏడో వధూవరుల పరిచయ వేదిక

హైదరాబాద్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : ఆవోపా హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏడవ వధూవరుల పరిచయ వేదిక హైటెక్స్‌లోని నోవాటెల్ హెూటల్‌లో ఘనంగా జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పెళ్లీడు ఉన్న ఆర్యవైశ్య అమ్మాయిలు మరియు అబ్బాయిలు సుమారు 110 మంది పాల్గొని పరస్పర పరిచయాలు చేసుకున్నారు. వాతావరణం సంపూర్ణంగా పెళ్లి వేడుకగా మారింది. ఈ కార్యక్రమానికి దాదాపు 500 మంది హాజరయ్యారు. ఉదయం 9:30 గంటలకు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేదిక రాత్రి 8 గంటల వరకు కొనసాగింది. ముఖ్య అతిథులుగా రమేష్ గెల్లి తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత హాజరై తమ స్ఫూర్తిదాయకమైన మాటలతో కార్యక్రమాన్ని మరింత ప్రోత్సహించారు. రమేష్ గెల్లి మాట్లాడుతూ, జీవిత భాగస్వామి ఎంపికలో ఓపిక, సర్దుకుపోయే గుణం ముఖ్యమని హితవు పలికారు. శ్రీమతి కల్వ సుజాత ఈ సందర్భంలో మాట్లాడుతూ, భాగస్వామి ఎంపిక ఈ రోజుల్లో ఎంత కష్టమైనదో వివరించారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఆవోపా నిర్వాహకుల శ్రమను ప్రశంసించారు. సభాధ్యక్షులు నమశివాయ స్వాగత ఉపన్యాసంలో ఈ సంవత్సరంలో కొత్తగా ఒక మధ్యస్థ కమిటీను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కమిటీకి ఈ పరిచయ వేదిక సలహాదారులు కౌటికె విఠల్ చైర్మన్‌గా నియమించబడగా, ఐదుగురు సభ్యులు ఈ కమిటీలో ఉండబోతున్నారు. ఈ కమిటీ ద్వారా సంబంధాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం తమ కర్తవ్యమని వివరించారు. ప్రధాన కార్యదర్శి మదుపల్లి రవి గుప్తా మాట్లాడుతూ గత ఎనిమిదేళ్ల అనుభవంతో భవిష్యత్తులో ప్రతి సంవత్సరం 25 డిసెంబర్ రోజున ఇదే కార్యక్రమం నిర్వహించబోతున్నామని చెప్పారు. ఉభయ రాష్ట్రాల వైశ్యులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవోపా హైదరాబాద్ కోశాధికారి మాకం బద్రీనాథ్, కమిటి సబ్యులు చింతల శ్రీనివాస్, కే విటల్,బచ్చు శ్రీనివాస్,బైసాని సత్యనారాయణ,మారం లక్ష్మయ్య బిజాల రమేష్, పి. రమేష్ జగిని శ్రీనివాస్, కె.చంద్రమోహన్ యాంకర్ అనూష ,సాంబశివరావు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం నిర్వహణకు ఆర్థిక సహకారం అందించిన బి.వి. మోహన్ రావు, విశిష్ట జువెలరీస్ గందె సుధాకర్, ఎర్రం బాలకృష్ణ, బండారు సుబ్బారావు, తాడేపల్లి రాజశేఖర్ (చెన్నై), పబ్బతి వెంకట రవికుమార్ గార్లకు సంస్థ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. కోషాధ్యక్షులు మాకం బద్రీనాథ్ వందన సమర్పణ ద్వారా కార్యక్రమానికి ముగింపు పలికారు.

కంబలి రాములుపై మతోన్మాదుల దాడిని ఖండిస్తున్నాం

- చైతన్య మహిళా సంఘం

రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం మండలం, తుక్కుగూడ గ్రామ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములుపై, మతోన్మాద మూకలు భక్తి ముసుగు వేసుకుని ఉద్దేశపూర్వకంగా చేసిన దాడిని చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, కో కన్వీనర్స్ రాధ,శ్రీదేవి ఖండించారు. బడిలో గత 21న విద్యార్థులను లెక్కలు అడిగిన పాపానికి, సరిగా లెక్కలు అప్పచెప్పనందుకు, విద్యార్థిని పక్కకు నిలబెట్టినందుకు ప్రతిగా, కాలితో అయ్యప్ప మాల వేసుకున్న స్టూడెంట్ ను తన్నాడనే, దుష్ప్రచారం చేసి దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, 23 వతేదీ వరకు ఒక సెక్షన్ను సమీకరించి, ప్రణాళిక బద్ధంగా అతనిపై దాడి చేసి, క్షమాపణ చెప్పినా వినకుండా, అక్కడున్న మాలను ధరించిన విద్యార్థి,మరియు, ఇతర స్వాములు అనబడే వారి కాళ్లకు మొక్కించడం అత్యంత హేయమైన చర్య. దాడికి గురైన బాధిత టీచర్ దళితుడు కావడం ఇక్కడ గమనార్హం. ఆ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఉండగా ఈ సంఘటన జరగడం ఉపాధ్యాయుల యొక్క మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుందని, అంతేకాకుండా ఈ సంఘటన జరిగినప్పుడు విద్యార్తి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు,లేకుండా హిందుత్వ సంఘాలు,స్వాములు అనే వాళ్ళు ఈ విషయాన్ని పూర్తిగా తమ పరిధిలోకి తీసుకొని కొట్టడం,చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, భయభ్రాంతులకు గురి చేయడం, చట్ట వ్యతిరేకమైనది అమానవీయమైనదని పేర్కొన్నారు. విద్యార్థులు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని, సమాజంలోని ఎలాంటి మూడ విశ్వాసాలకు బానిసగా మారి, శిరస్సు వంచడం, పాదాలకు నమస్కరించడం వంటి పనులు చేయకూడదని చెప్పే ఉపాధ్యాయుల చేతనే విద్యార్థుల కాళ్లు మొక్కించడం, దాని వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం, కుట్రపూరితంగా ప్రణాళిక బద్ధంగా చేసిన భౌతిక, మానసిక దాడిగా పరిగణిస్తున్నామని, అంతే కాకుండా దాడికి సూత్ర దారులైన నిందితులపై, ఉపాధ్యాయుడు రాములు పెట్టిన కేసును అక్కడి పెద్దలంతా ఒత్తిడి చేసి, విరమించుకునేలా చేయడం కూడా అత్యంత దుర్మార్గమైనదిగా స్పష్టం చేస్తున్నాము. కనుక ఈ దాడి విషయాన్ని ప్రభుత్వం, పోలీసులు సీరియస్ గా తీసుకొని నిందితులపై కేసులను నమోదు చేసి,వెంటనే జైలుకు పంపాలని, డిమాండ్ చేస్తున్నామని, పాఠశాలలు శాస్త్రీయ భావనలను పెంపొందించాలని, ప్రధానంగా విద్యార్థులలో సమాజంలో, శాస్త్రీయ భావనలని, ఆలోచన విధానాన్ని పోగు చేసేందుకే ఉంటాయని, మూఢ విశ్వాసాలకు, అందులో చోటు ఉండకూడదని, ఈ దిశగా ప్రభుత్వం కదిలేలా సమాజం ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

- బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని విమర్శించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
28 డిసెంబర్ 2024

దేశం వృద్ధి కోసం..



తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చిన నేత, భారతదేశం వృద్ధి కోసం ప్రధాన మంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్(92) చేసిన కృషి ఎన్నటికీ మరుపు రానిదిగా పేర్కొనవచ్చు! తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్ష ను మన్మోహన్ సింగ్ అర్థం చేసుకున్నారు. తెలంగాణ గోస, ఘోషను ఆయన చూసారు. తెలంగాణ సిద్ధాంతకర్త అయిన జయశంకర్ సర్‌తో ఉన్న అనుబంధం ద్వారా పలు మార్లు చర్చించడం ద్వారా ఆయనకు అవగాహన వచ్చింది.

ఆర్థిక వేత్త కావడం వల్ల కూడ, తెలంగాణ ను ఎలా పాలకులు వెనుక పడ వేసారో ఆయన కు తెలుసు!ఈ కారణాల వల్లే తెలంగాణ ఇస్తామని అప్పటి ఆర్థిక మంత్రి చిదంబరం డిసెంబర్ 9 న ప్రకటన చేశారు. అప్పటి ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, పీఎం మన్మోహన్ సింగ్, ఆర్థిక మంత్రి చిదంబరం లు, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ లతో చర్చించిన అనంతరం తెలంగాణ ప్రకటన వచ్చింది. మాజీ సీఎం కెసిఆర్ తోను చర్చలు జరిపారు.

సింగరేణి నేతలతో చర్చలు

సకల జనుల సమ్మె సందర్భంగా సింగరేణి సమ్మె వల్ల నోయిడా దాకా ఆ ప్రభావం ఉందని, సమ్మె విరమించాలని, పీఎం మన్మోహన్ సింగ్ అటు కేసీఆర్, తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాం, సింగరేణి జేఏసీ నేతలను పిలిచి మాట్లాడారు. తెలంగాణ ఇస్తున్నాము, కదా, సమ్మె విరమించండి, అని మన్మోహన్ సింగ్ కోరిన విషయం ను నేను మర్చి పోలేను.అది పీఎం మన్మోహన్ కమిట్మెంట్ అనక తప్పదు. అనుకున్న ప్రకారం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశం, రాజ్యసభ లోను బిల్లును తీసుకురావడం(మెజారిటీ లేకున్నా, ఆంధ్రా ప్రాంతం ఎంపిలు వ్యతిరేకించినా,మన అప్పటి ఎంపీ, ప్రస్తుత తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ మీద పెప్పర్ స్ప్రే దాడి నేపథ్యంను ఎలా మర్చి పో గలం) ఆమోదింపచేయడంలో మన్మోహన్ సింగ్ కృషిని ఎలా మర్చి పొగలం! నిజానికి ఆయన ఒక మానవతావాది. రాజకీయాల్లో ఎలాంటి స్వార్థం లేని,ఒక నిబద్ధత, నిజాయితీ గల మంచి మనిషి! పలు నెలలుగా అనారోగ్యంతో ఉన్న మన్మోహన్ సింగ్ గురువారం ఊపిరి వదిలారు. ఉత్తమ ఆర్థిక మంత్రిగా,పద్మ విభూషణ్,వరల్డ్ స్టేట్స్ మెన్ గా పలు లెక్క లేనన్ని అవార్డు లు అందుకున్న మన్మోహన్ సింగ్ భారతదేశం ఆర్థిక పరిస్థితి ని పటిష్టం చేయడంలో ఎంతో కృషి చేశారు.ప్రొఫెస్సర్ గా,ఆర్థిక శాస్త్రం లెక్చరర్ గా, ఆక్స్ఫోర్డ్ నుంచి డాక్టరేట్ పొందిన వాడు,ఆర్బిఐ గవర్నర్ గా, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు గా పని చేసిన మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పని చేసిన పీరియడ్ లో ఎన్నో ఆర్థిక సంస్కరణలు జరిగాయి.

అంతర్జాతీయ సదస్సుల్లో రాణించిన పీఎం

పలు అంతర్జాతీయ సదస్సులకు నాయకత్వం వహించారు. అమెరికా తో దశాబ్దాలు గా పెండింగ్ లో ఉన్న అణు ఒప్పందంను డబ్ల్యూ జోర్జ్ బుష్ అధ్యక్షులు గా ఉన్న సమయంలో చేసుకోవడం చరిత్రాత్మకం! ఉపాధిహమి పథకం ను తెచ్చి కొట్లాది మందికి గ్రామీణులకు ఉపాధి కల్పించారు.భోజన అధికారం, చదువు అధికారం,రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఇలా ఎన్నో హక్కులను, తీసుకుని వచ్చి, హక్కులు కల్పించడంలో ఆయన పాత్ర ను మర్చి పోలేము. ప్రైవేటికరణకు ప్రోత్సాహం ఇచ్చారు.టెన్షన్స్ ఉన్నా, ఎన్నడూ టెన్షన్ కు లోను కాకుండా పీఎం గా నిలబడ్డారు.పది ఏండ్ల ఆయన పాలన మన దేశానికీ ఎన్నో అనుభవాలను, గుణ పాఠాలను నేర్పించింది.దేశాన్ని ఆర్థికంగా మన్మోహన్ నిలబెట్టారు.జీడీపీ ని 8.5 శాతం కు తెచ్చారు. 33 ఏండ్ల పాటు, అంటే ఈ ఏడాది ఏప్రిల్ వరకు మన్మోహన్ సింగ్ రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు.

ప్రత్యక్ష ఎన్నికలకు దూరం

ఆయన ఎన్నడూ ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొన లేదు.మాజీ పీఎం పీవీ నర్సింహారావ్ మంత్రి వర్గం లో ఆర్థిక మంత్రి గా ఉన్న మన్మోహన్ సింగ్ పీరియడ్ అద్భుతమైన దిగా పేర్కొంటారు.మొత్తంగా మన్మోహన్ సింగ్ ఒక నికార్సు అయిన కమిటెడ్ కాంగ్రెస్ నాయకుడు గా ఉన్నారు.సోనియా గాంధీ కి ఆ కుటుంబానికి మన్మోహన్ సింగ్ చాలా దగ్గరగా ఉండే వారు.యూపీఏ చైర్మన్ గా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడానికి సిద్ధం అయినపుడు వచ్చిన అవాంతరాలను తొలగించడం లో మన్మోహన్ సింగ్ ఎంతో కీలకం గా వ్యవహరించారు. ఎలాంటి అర్భాటాలు లేని జీవితం మన్మోహన్ సింగ్ ది అంటే అతిషయోక్తి కాదు. భార్య ముగ్గురు కూతుర్లు ఆయనకు ఉన్నారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా మన్మోహన్ సింగ్ ను నాకు కలిసే అవకాశం వచ్చింది. చాలా గొప్ప నాయకుడు ఆయన, మాజీ కేంద్ర మంత్రి కాకా జి. వెంకట స్వామి నన్ను వెంట తీసుకెళ్లినపుడు ఒకసారి ఆయనను కలిసాను.

నరేంద్ర మోడీకి సూచనలు

ఆయన ఎంతో సౌమ్యుడు, నిగర్వి, ప్రపంచ భవిష్యత్తును చెప్పే మేధావి, ఆర్థిక వేత్త, పరిపాలనదక్షుడు, మాజీ పీఎం గా ప్రస్తుత పీఎం నరేంద్ర మోడీకి ప్రస్తుత దేశ ఆర్థిక పరిస్థితి మీద ఆందోళన వ్యక్తం చేస్తూ మన్మోహన్ సింగ్ పలు సూచనలు, సలహాలు సైతం ఇచ్చారు. అయితే వాటిని మన పీఎం మోడీ ఇగ్నోర్ చేసారు అనుకోండి!మన్మోహన్ సింగ్ దేశం వృద్ధి కోసం వేసిన బాట ను కొంతలో కొంత అయినా అవలంభించి ఉంటే ప్రస్తుతం దేశం ఆర్థిక పరిస్థితి కొంత బాగుపడి ఉండేది అంటూ ఉంటారు, ఆర్థిక వేత్తలు!మన్మోహన్ సింగ్ ఒక నిజమైన దేశ భక్తుడు!భగత్ సింగ్ లాంటి వీరుడు పుట్టిన నేల నుంచి వచ్చిన నాయకుడు!ఆయన ఆర్థిక సంస్కరణలు దేశం లో కొన్ని చేదు అనుభవాలు చవి చూసిన దాఖలాలను కాదనలేము.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

చస్నాల సంఘటనకు 49 ఏండ్లు

49సంవత్సరాల క్రితం, ఈ రోజున, చస్నాల బొగ్గు గనిలో 375 మంది బొగ్గు గని కార్మికులు మరణించారు. ఈ సంఘటనపై 'కాలా పత్తర్' చిత్రం రూపొందించబడింది. చస్నాలా గని ప్రమాదం: డిసెంబర్ 27, 1975. మధ్యాహ్నం 1:30 గంటల సమయం. అకస్మాత్తుగా ఒక పేలుడు సంభవించింది మరియు పెద్ద శబ్దంతో, దామోదర్ నీరు నిమిషానికి డెబ్బై లక్షల గ్యాలన్ల చొప్పున భూగర్భ గనిలోకి ప్రవహిస్తుంది. అనతికాలంలోనే 375 మంది బొగ్గు కార్మికులు మరణించారు.

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) కాలరీస్ డివిజన్‌కు చెందిన చస్నాలా కొలీరీ డీప్ మైన్స్ గనిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల 49వ వర్ధంతి. హృదయ విదారకమైన ఈ ప్రమాదాన్ని తలచుకుంటే నేటికీ ప్రజలు భయపడుతున్నారు.

భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద గని ప్రమాదం ధన్‌బాద్‌కు 20 కిలోమీటర్ల దూరంలోని చస్నాల వద్ద జరిగింది. చస్నాల కాలరీ క్యాపిట్ నంబర్ 1 మరియు 2 పైన ఉన్న పెద్ద రిజర్వాయర్ (చెరువు)లో నిల్వ చేయబడిన సుమారు ఐదు కోట్ల గ్యాలన్ల నీరు గని పైకప్పును పగులగొట్టి లోపలికి ప్రవేశించింది. అక్కడ పనిచేస్తున్న గని కార్మికులుఈ వరదలో చిక్కుకున్నారు. నీటిని తోడేందుకు హడావుడిగా ఆర్డర్ చేసిన పంపులు సరిపోలేదు. కలకత్తాలో ఉన్న వివిధ ప్రైవేట్ కంపెనీలను సంప్రదించారు. అప్పటికి చాలా సమయం గడిచిపోయింది. గనిలో చిక్కుకున్న వారిని రక్షించలేకపోయారు. కంపెనీ మేనేజర్ చనిపోయిన వారి జాబితాను నోటీసు బోర్డులో పెట్టారు.

అప్పట్లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఘటన జరిగిన సమయంలో చండీగఢ్‌లో కాంగ్రెస్ సమావేశం జరుగుతోంది. అందులో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ, బీహార్ ముఖ్యమంత్రి డాక్టర్ జగన్నాథ్ మిశ్రా, గనుల శాఖ మంత్రి చంద్రదీప్ యాదవ్, కార్మిక శాఖ మంత్రి రఘునాథరావు తదితరులున్నారు. గని ప్రమాద వార్త దావానంలా వ్యాపించింది. దేశ విదేశాల్లోని ఆనాటి వార్తాపత్రికలు, న్యూస్ నెట్‌వర్క్‌లు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించాయి. ఇక్కడ, చస్నాలా ఖాన్ ప్రమాదం తర్వాత హింసాత్మక భయం దృష్ట్యా, జిల్లా

పోలీసు సూపరింటెండెంట్ తారకేశ్వర్ ప్రసాద్ సిన్హా మరియు డిప్యూటీ కమీషనర్ లక్ష్మణ్ శుక్లా స్వయంగా శాంతిభద్రతల బాధ్యతలు తీసుకున్నారు.ఆనాడుఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

గని అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్లు విచారణలో తేలింది. గనిలోకి వచ్చే నీటిని సేకరించేందుకు ఇక్కడ ఆనకట్ట నిర్మించారు. డ్యామ్‌కు 60 మీటర్ల పరిధిలో బ్లాస్టింగ్ చేయరాదని ఆదేశాలు కూడా ఇచ్చినా బొగ్గు ఉత్పత్తి కారణంగా అధికారులు ఆ సూచనలను పట్టించుకోకుండా భారీగా బ్లాస్టింగ్‌లు చేశారు. దీని కారణంగా, 375 మంది కార్మికులు నీటి ప్రమాదంలో మరణించారు. ప్రమాదం జరిగిన తర్వాత నెలరోజుల పాటు గని నుంచి నీటిని తోడే పని జరిగింది. ఇందులో భారత ప్రభుత్వం పోలాండ్, రష్యా శాస్త్రవేత్తల సహాయం తీసుకుంది.

ఈ ఘటనపై యశ్ చోప్రా కాలా పత్తర్ అనే సినిమా తీశారు. 1979 ఆగస్టు 9న విడుదలైన ఈ చిత్రం భారీ విజయాన్ని సాధించింది. ఈ చిత్రంలో శశి కపూర్, అమితాబ్ బచ్చన్, శత్రుఘ్న సిన్హా, సంజీవ్ కుమార్, రాఖీ, నీతూ సింగ్, పర్వీన్ బాబీ, ప్రేమ్ చోప్రా, శిక్షణ పొందిన సాహ్ని ప్రధాన పాత్రలు పోషించారు.ఆ సినిమా నేటికీ బొగ్గు గనుల ప్రాంతంలో తాజాగానే ఉంటుంది. శత్రుఘన్ సిన్హా నటించి, ప్రొడ్యూస్ చేసిన కల్కా సినిమా కూడ బొగ్గు గని ప్రమాదాల పైన తీసిందే.

ఎండి. మునీర్
సీనియర్ జర్నలిస్ట్, 9951865223

మన్మోహన్ సింగ్ ఏమి సాధించారంటే..

1 జననం: మన్మోహన్ సింగ్ సెప్టెంబర్ 26, 1932న పంజాబ్‌లోని గాహ్ గ్రామంలో (ప్రస్తుతం పాకిస్తాన్‌లో) జన్మించారు. భారత విభజనతరువాత, కుటుంబంతో కలసి భారత్‌కు వలస వచ్చారు.

2.తల్లి మరణం: చిన్న వయసులోనే తన తల్లిని కోల్పోయిన సింగ్, తన అమ్మమ్మ చేతనే పెరిగారు.

3.గ్రామ జీవనం: ఆయన పుట్టిన గ్రామంలో విద్యుత్ కూడా లేకపోవడంతో కిరోసిన్ దీపం వెలుగులో చదువుకుంటుండేవారు.

4.విద్య: సింగ్ అమృతసర్‌లోని హిందూ కళాశాలలో చదివి, పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్, మాస్టర్ డిగ్రీలను పూర్తిచేశారు.

5.ఉన్నత విద్య: ఆయన కెంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఎకనామిక్స్ ట్రిపాస్ పూర్తి చేసి, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి డి.ఫిల్ సాధించారు.

6. 1966 నుండి 1969 వరకు ఐక్యరాజ్యసమితి వాణిజ్య అభివృద్ధి సదస్సులో (యూఎన్ సి టి ఎడి) పనిచేశారు.

7.వాణిజ్య మంత్రిత్వ శాఖ సలహాదారు: లలిత్ నారాయణ మిశ్రా చేత నియమించబడి వాణిజ్య మంత్రిత్వ శాఖకు సలహాదారుగా..

8.ఆర్థిక మంత్రిత్వ శాఖ: 1972లో ముఖ్య ఆర్థిక సలహాదారుగా, 1976లో ఆర్థిక మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా నియమితుల య్యారు.

9.ఆర్బిఐ గవర్నర్: 1982లో భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా నియమించబడ్డారు.

10.ప్రణాళిక సంఘం: 1985 నుండి 1987 వరకు ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్‌గా పని చేశారు.

11.యూజీసీ చైర్మన్: 1991లో యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చైర్మన్‌గా నియమించబడ్డారు.

12.ఆర్థిక మంత్రి: 1991లో పీవీ నరసింహారావు క్యాబినెట్‌లో ఆర్థిక

మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, భారత ఆర్థిక సంస్కరణలకు నాంది పలికారు.

13.రాజ్యసభ: 1991లో రాజ్యసభకు ఎన్నికై, 1995, 2001, 2007, 2013లో తిరిగి ఎన్నికయ్యారు.

14.ప్రధానమంత్రి: 2004 మే 22న మన్మోహన్ సింగ్ భారత్‌కు 14వ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పుడే జాతీయ ఉపాధి హామీ అదేనండీ 100 రోజుల పని పథకం ప్రారంభించారు.

15.1987లో పద్మ విభూషణ అవార్డు.

1993లో "ఫైనాన్స్ మినిస్టర్ ఆఫ్ ది ఇయర్" గా యూరోమనీ ఆసియమోనే గుర్తింపు.

2002లో "ఔట్‌స్టాండింగ్ పార్లమెంటేరియన్ అవార్డు".

2005లో టైమ్స్ పత్రిక "ప్రపంచంలోని అత్యంత ప్రభావవంతులైన 100 మంది వ్యక్తులలో ఒకరిగా" ఆయనను గుర్తించింది.

16.మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించేందుకు అద్భుతమైన నాయకత్వాన్ని ప్రదర్శించి, తాను ఒక నిపుణుడిగా, మార్గదర్శిగా చరిత్రలో నిలిచారు.

మన్మోహన అస్త్రం

భారత్ ఆర్థిక సంక్షోభంలో
కొట్టిమిట్టడి కుంగిపోతున్న
దశలోజి
సరళీకరణ, ప్రపంచీకరణ
అస్త్రాలుగా మలిచి
100 రోజుల్లో దేశ దిశను
దశను మార్పుచేసిన
మాంత్రికుడు
అర్థ శాస్త్ర పరిజ్ఞానంలో
మిన్న రాజకీయ క్రీడలు
తెలియవుజి
తన ధర్మాన్ని తను ఆచరించి
చూపే ఖర్మ యోగి
బాల్యం అంత పేదరికం
అమ్మమ్మ పెంపకంలో
స్వయం కృషితో ఎదిగి
ఏ రంగంలో పనిచేసిన
నిక్కిచ్చిగా నిర్భయంగా
పనిచేసే భారత రత్నం
ఆర్థిక సుస్థిరతకు పునాదులు వేసి
శాంతి అభివృద్ధి ఒకే చెట్టు కొమ్మలని
ఎన్ని గంజాయి మొక్కలు
ఉన్న తులసి మొక్కల
పుణితమైన నిష్కళంక ఖర్మ యోగి
ఆయన వేసిన ఆర్థిక వృక్షాలు
ఫలితాలు ఇస్తూనే ఉంటాయి
మౌనంగా ఉండే మౌనంగానే
నిప్రుమించి శోకాన్ని ఇచ్చి
స్వర్గంలో లెక్కలు సరిచూసేందుకు
వెల్లుతున్నారేమో

ఉమాశేషారావు వైద్య
లెక్చరర్ ఇన్ పాలిటిక్స్
కామారెడ్డి

గూడూరు శిలాశాసన స్మృతి

తెలంగాణలోని చారిత్రాత్మకమైన శాసనాలలో జనగామ జిల్లాలోని గూడూరు శాసనానికి ఒక ప్రత్యేకత ఉన్నది. ప్రామాణికమైన తెలుగు వృత్త పద్య రచనకు ఇది ఆధారం. కుర్మ్యాల శాసనంలో అందమైన కందం కనపడితే ఇక్కడ వృత్త పద్యాలు ఉన్నాయి. దీనిని క్రోధి నామ సంవత్సర పుష్య బహుళ పాడ్యమి బుధవారం అనగా 24 -12-1124 నాడు వేయించారు. విరియాల వంశానికి చెందిన మల్లన ఇందులో తన పూర్వీకుల ప్రశంస తో పాటు గూడూరులో మల్లేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించి సాగునీటికి చెరువును, తాగునీటికి బావిని తవ్వించి స్వామి ధూప దీప నైవేద్యాలకై బమ్మెరను మధిర గ్రామంగా దానం చేసినట్లు ఈ శాసనంలో ఉన్నది. మూడు వైపులా కన్నడంలో ఒకవైపు తెలుగు భాషలో ఉన్న ఈ శాసనంలో మూడు చంపకమాల రెండు ఉత్పలమాల పద్యాలు ఉన్నాయి. కన్నడ లిపిలో 111 పంక్తులు తెలుగులో 36పంక్తులు ఉన్నాయి.

కాగా ఈ శాసనం వేయించి 24-12-2024 నాటికి 900 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని గూడూరు గ్రామంలోని శ్రీ పోతన చైతన్య వేదిక వారు గత మంగళవారం ఇప్పటి తరానికి గ్రామ చరిత్రను, ప్రాశస్త్యాన్ని తెలియజేయాలనే తలంపుతో గూడూరు శిలా శాసన స్మృతి అనే గ్రంథాన్ని వెలువరించారు. చరిత్రలో ఒక శాసనానికి ఇంత వైభవంగా నీరాజనం పట్టిన దాఖలాలు లేవు. అందుకు శ్రీ పోతన చైతన్య వేదిక నిర్వాహకులను అభినందించాలి. చరిత్రకారులు, సాహితీవేత్తలు, పరిశోధకులకే పరిచయం కలిగిన శాసనాన్ని గ్రామస్తులకు ఔత్సాహికులకు తెలియజేయాలనే తలంపుతో గూడూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రతిష్టించిన శాసనానికి పోతన చైతన్య వేదిక వారు 24 -12 -2024 న శాసనాన్ని పూలమాలతో సుందరంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి గ్రంథావిష్కరణ సభను ఏర్పాటు చేయడం అభినందనీయం, హర్షణీయం.

యాజ్ఞవల్క్య స్మృతి అనుసరించి ఒక రాజు భూమిని దానం చేసిన లేదా ఒక కొత్త నిబంధన విధించిన ఆ విషయాలను తర్వాత రాబోయే రాజులకు తెలియజేయడం కోసం శాసనాల అవసరం ఉందన్నారు. అలాగే పూర్వీకుల వివరాలు, తన వివరాలు,దాన వివరాలు చివర చేవ్రాలు వంటివి ఉండాలన్నారు. దేశంలో దొరికిన శాసనాలను సూక్ష్మంగా పరిశీలిస్తే వాటిని 13 రకాలుగా విభజించారని తెలిపారు.

2017లో ఏర్పాటైన శ్రీ పోతన చైతన్య వేదిక నిర్దిష్ట ప్రణాళిక రచన, దానికి తగిన కార్యాచరణ, లక్ష్యసాధనలో ముందడుగు వేస్తూ వేదిక తరపున ఇప్పటికే గూడూరు చరిత్ర ప్రాచీన వైభవం, పోతన పద్య మాధుర్యం, స్వాగత ఫలకాలఏర్పాటు, స్వాతంత్ర సమరయోధులు స్వర్గీయ చౌడవరపు విశ్వనాథం స్మారక గ్రంథాలయ నిర్వహణ, ఎల్లంభట్ల నాగయ్య సాహితీ సౌరభములు, ప్రహేళికలు, పాలడుగు రత్నాకర్ రావు గూడూరు చరిత్ర, నేటి గూడూరు శిలాశాసన స్మృతి మొదలైన గ్రంథాలను ప్రచురించి తెలంగాణలోని మిగతా గ్రామాల స్థానిక చరిత్రల వెలికితీతకు పరిశోధనలకు పాదులు తవ్వింది. అందుకు కారకులైన కార్యవర్గ సభ్యులకు గ్రామస్తులకు నా హార్దిక అభినందనలు. ఇటీవల సభలో కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన విశ్రాంత చరిత్ర ఆచార్యులు కె .విజయబాబు ఆవిష్కరించిన ఈ గ్రంథంలో 72 పుటలు ఉన్నాయి. విశ్వం మానవ సృష్టి,స్వాతంత్ర్య పూర్వ చరిత్ర, విశాల దృక్పథంలో శాసనములు, కళ్యాణి చాళుక్యుల పోరాటాలు, విరియాల పాలకులు, గూడూరు ప్రాచీన వైభవం, గూడూరు శిలా శాసనం తెలుగు కన్నడ లిపులు, గూడూరు శాసన ప్రచురణల వివరాలు మొదలైన అంశాల గురించి సాకల్యంగా వివరించారు. చరిత్రలో చర్చనీయమైన ఈ శాసనం గురించి పి.వి. పరబ్రహ్మ శాస్త్రి,బి.ఎన్.శాస్త్రి వంటి చరిత్రకారులు, భారతి లాంటి పత్రికలు వ్యాసాలు రాశాయి. విశాల దృక్పథంలో శాసనములు అనే వ్యాసంలో శాసనం అంటే ఏమిటో వివరిస్తూ శాశ్వతమైన పదార్థంపై రాయబడిన దానికి శాసనం అని పేరు శాశ్వతం అంటే తొందరగా నాశనం కానీ రాయి, లోహం, కాల్చిన మట్టితో చేసిన ఇటుకలు మొదలైన వాటిపై రాసిన లేదా చెక్కబడిన రాతలను శాసనం అని పేర్కొన్నారు. అలాగే యాజ్ఞవల్క్య స్మృతి అనుసరించి ఒక రాజు భూమిని దానం చేసిన లేదా ఒక కొత్త నిబంధన విధించిన ఆ విషయాలను తర్వాత రాబోయే రాజులకు తెలియజేయడం కోసం శాసనాల అవసరం ఉందన్నారు. అలాగే పూర్వీకుల వివరాలు, తన వివరాలు,దాన వివరాలు చివర చేవ్రాలు వంటివి ఉండాలన్నారు. దేశంలో దొరికిన శాసనాలను సూక్ష్మంగా పరిశీలిస్తే వాటిని 13 రకాలుగా విభజించారని తెలిపారు. కామసానమ్మ పిన్నవయస్కుడైన గరుడ బేత రాజును ఆదరించి కాకతీయ వంశాన్ని నిలబెట్టింది. ఇలా ఎన్నో అంశాలు ఈ గ్రంథంలో వివరింపబడ్డాయి. పరిమాణంలో చిన్న గ్రంథం అయినా ప్రభావంలో ఇది గొప్ప గ్రంథం. 900 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఈ గ్రంథాన్ని వెలువరించిన శ్రీ పోతన చైతన్య వేదిక వారు ధన్యులు.

డాక్టర్ శంకరమంచి శ్యాం ప్రసాద్
9989148305

ఆగు పాఠకా..!

కవిత చదువకుండా
ముందుకు వెళ్ళకు
శీర్షిక చూడకుండా
చకచకా పరుగెత్తకు

అర్థం చేసుకోకుండా
నోరును పారవేసుకోకు
పూర్తిగ పఠించకుండా
పుక్కిటిపురాణము చెప్పకు

భావము తెలుసుకోకుండా
అభిప్రాయము తెలుపకు
విషయము విశ్లేషించకుండా
విమర్శలకు దిగకు

అక్షరవిన్యాసాలు గమనించకుండా
అమాయకుడవని అనిపించుకోకు
పదప్రయోగము పరికించకుండా
వ్యాఖ్యానాలు చేయకు

ప్రాసలు పరిశీలించకుండా
పసందును పంచలేదనకు
శ్రోతలు ఎవరూలేకుండా
కూనిరాగాలు తీయకు

లోతులు చూడకుండా
లోటుపాట్లు ఎంచకు
కయితలను స్వాగతించు
కవులను ప్రోత్సహించు

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్
భాగ్యనగరం

రైల్వే గేట్ల చక్రబంధం నుండి విముక్తి కల్పించాలి

- ఆర్‌యుబి పనులు మొదలు పెట్టాలి
- రైల్వే జీఎంతో సమావేశమైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 27 (జనంసాక్షి) : మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలను రైల్వే గేట్ల చక్రబంధం నుండి విముక్తి కల్పించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని సికింద్రాబాద్ రైల్ నిలయం రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ జైన్ తో సమావేశమై నియోజకవర్గ పరిధిలోని రైల్వే గేట్ల సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి గత ఏడాది కాలంగా రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయించడం కోసం పక్కా ప్రణాళికతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖలను సమన్వయ పరుస్తూ వాజపేయి నగర్ గౌతమ్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన అన్ని అనుమతులు పొందామని బ్రిడ్జిల నిర్మాణం కోసం రైల్వే అధికారుల సహకారం అవసరమని అన్నారు. అలాగే ఆర్కె పురం ఫ్లై ఓవర్ అదనంగా రెండు లైన్ల నిర్మించాలని, తుర్కపల్లి ఆర్యుబి నిర్మాణం కోసం అన్ని అనుమతులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లభించాయని రైల్వే శాఖ పనులు త్వరగా ప్రారంభించాలని, బొల్లారం బజార్ కొత్త బస్తీ ప్రాంతంలో రైల్వే స్థలంలోని నాలా సమస్యను టన్నెల్ విస్తరించి పరిష్కరించాలని, గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాల్ గూడ శ్రీ రేణుకా ఎల్లమ్మ టెంపుల్ మరియు మల్కాజిగిరిలోని రైల్వే క్వార్టర్స్ దుర్గా మాత దేవాలయాలు దశాబ్దాల క్రితం ప్రతిష్టించడం జరిగిందని, ఈ ఆలయాలను కూల్చి వేయాలని రైల్వే అధికారులు నోటీసులు జారీ చేయడంతో స్థానిక ప్రజలు మా దృష్టికి తీసుకురావడంతో దశాబ్దాలుగా అక్కడి ప్రజలు నమ్మకంగా అమ్మవార్లను కొలవడం, తెలంగాణ రాష్ట్ర ప్రతీక అయిన బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని కాపాడాలని, ఆలయాలను కూల్చే ఆలోచన విరమించుకోవాలని ఆయన దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కేశవ్ నగర్ లో రైల్వే స్థలం ప్రహారీ గోడను ఆనుకుని ఉన్న చిన్నపాటి స్థలంలో స్థానిక పేద మహిళలు కుట్టు మిషన్ ఏర్పాటు చేసుకుని,జీవనోపాధి సాగిస్తున్నారని, ఆ స్థలం ఖాలి చేయాలని రైల్వే అధికారులు బోర్డు ఏర్పాటు చేశారని, మహిళలకు న్యాయం చేయాలని కోరమని తెలిపారు. సానుకూలంగా స్పందించిన అరుణ్ జైన్ త్వరలోనే వాజపేయి నగర్ గౌతమ్ నగర్ ఆర్యుబి పనులు ప్రారంభం అవుతాయని, ఆర్కే పురం ఫ్లై ఓవర్ అదనంగా రెండు లైన్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపిస్తామని ఇతర సమస్యలను కూడా త్వరితగతిన పూర్తిచేస్తామని తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నియర్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, జీకే.హనుమంతరావు, చిన్న యాదవ్, రాజశేఖర్ తదితరులు అన్నారు.

విద్యుద్ఘాతంతో మహిళ మృతి

మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 27 (జనంసాక్షి) : విద్యుత్‌ఘాతానికి గురై మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం సంగాయిపేట తండాలో చోటు చేసుకుంది. కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం... సంగాయిపేట తండా కు చెందిన గుగులోతు బూలి (28) శుక్రవారం ఉదయం ఇంట్లో నీళ్లు హీటర్ సాయంతో వేడి చేస్తుండగా ప్రమాదవశాత్తు చేతు తగలడం తో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. మృతురాలి భర్త శివ ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం శవాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

అర్యభట్ట గణిత ఛాలెంజ్‌లో మెరిసిన ఆరవ్

హైదరాబాద్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : తెల్లాపూర్‌లోని మంథన్ స్కూల్‌కు చెందిన ఆరవ్ పదో తరగతి విద్యార్థి 'అర్యభట్ట గణిత ఛాలెంజ్ 2024'లో సత్తా చాటారు. జాతీయ స్థాయి పోటీలో మొదటి, రెండువ దశలను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రతిష్టాత్మక మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. విజయవాడ ప్రాంతం (సీబీఎస్ఈ) నుంచి టాప్ 100 మంది విద్యార్థులలో స్థానం సంపాదించారు. ఈ ఛాలెంజ్ దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో గణిత ప్రతిభను, విమర్శనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించినది. గత ఏడాది దేశంలోని 5,050 పాఠశాలల నుంచి 5,50,000 పైగా విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. వీరిలో 8,590 మంది రెండో దశకు అర్హత సాధించారు. సీబీఎస్ఈ 18 రీజియన్స్ నుంచి 100 మంది విద్యార్థులు ఈ ప్రతిష్ఠాత్మక మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఆర్యభట్ట గణిత ఛాలెంజ్ 2024లో ప్రతిష్టాత్మక మెరిట్ సర్టిఫికెట్ పొందడం ద్వారా హైదరాబాద్‌లోని మంథన్ స్కూల్‌కు చెందిన ఆరవ్ అద్భుతమైన మైలురాయిని సాధించారు. ఆరవ్ జాతీయ స్థాయిలో రెండు దశలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆరవ్ మాట్లాడుతూ నా విజయంలో ప్రధాన పాత్ర పోషించిన పాఠశాలకు కృతజ్ఞతలు తెలిపారు. మా టీచర్లు, ప్రిన్సిపాల్, స్నేహితుల సపోర్ట్, గైడెన్స్ లేకుండా ఈ విజయం సాధ్యమయ్యేది కాదన్నారు. ఈ విజయం సాధించడంలో వెన్నుదన్నుగా నిలిచి, నాలో నమ్మకాన్ని కలిగించిన కపిల్ సార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు.

దుందిబి నదిలో యథేచ్ఛగా అక్రమ ఇసుక తరలింపు

- పొలాలలో జెసిపి ద్వారా ఇసుక డంపులు
- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న పోలీసులు అధికారులు
- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు

ఉప్పునుంతల, డిసెంబర్ 27 (జనంసాక్షి) : దుందిబి నదిని ఇసుక అక్రమ రవాణా దారులు కోలా కొడుతున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది నెలల నుండి పెద్దాపూర్ గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు జెసిపిల ద్వారా పొలాల్లో డబ్బులు ఏర్పాటు చేసి టాక్టర్స్ ద్వారా ఇసుక తరలిస్తూ డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు అని అదేవిధంగా గత ప్రభుత్వంలో ప్రజల ఇంటి నిర్మాణం కొరకు సీసీ రోడ్లు ప్రభుత్వ పనుల కోసం ఇసుక తరలిస్తే ఎంతో రాదాంతం చేసిన నాయకులు ఇవాళ ఏకంగా రాత్రి పది అయితే చాలు ఇసుక ట్రాక్టర్లతో వివిధ ప్రాంతాలకు ఇసుక తరలిస్తూ భూగర్భ జలాల అడుగంటిపోయి పంటలు పండే పరిస్థితి చేయి దాటిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు తమ పొలాల ద్వారా ట్రాక్టర్స్ తరలిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు అధికారుల అనుమతుల తోటి ప్రభుత్వం నిర్మాణాలకు ఇసుక తరలిస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని రాత్రి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని పారగాస్తున్న సిబ్బందికి సమాచారం ఇచ్చిన ప్రయోజనం లేదని వారు ఆరోపించారు ఏది ఏమైనప్పటికీ ఇసుక అక్రమ రవాలను ఆర్కటాల్సిన బాధ్యత ఉన్నత అధికారులపై ఉందని అదేవిధంగా భూ యజమానులు తమ పొలాల ద్వారా వాగులోకి ట్రాక్టర్స్ పోకుండా కందకాలు తీయాలని అధికార యంత్రాంగం నిఘా పెంచి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

కార్మికుడి కుటుంబానికి రూ. 25 లక్షల నష్టపరిహారం

జిన్నారం, డిసెంబర్ 27 (జనంసాక్షి) : జిన్నారం మండలం ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీ పారిశ్రామిక వాడలో నివసించే కడారు కిషన్(38) రబ్బర్ పరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తూ ప్రమాదం జరగగా స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి జైపాల్ రెడ్డి చొరవతో పరిశ్రమ యాజమాన్యం మృతుని కుటుంబానికి రూ.25 లక్షల రూపాయలను నష్టపరిహారాని ఇవ్వడానికి పరిశ్రమ యాజమాన్యం నాయకులు తెలిపారు.

సెలవు దినం అయినా కొనసాగిన ప్రజావాణి

హైదరాబాద్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్లో శుక్రవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 154 అర్జీలు అందాయి. ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సెలవు దినంగా ప్రకటించినప్పటికీ ఈ సమాచారం తెలియక వచ్చిన ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులు

- మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక సంస్కర్త
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జీ డాక్టర్ జీ. చిన్నారెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : అనారోగ్యంతో న్యూఢిల్లీ ఎయిమ్స్ లో మృతి చెందిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్, ప్రజావాణి అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ఏర్పాటుచేసిన సంతాప కార్యక్రమంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి చిన్నారెడ్డి, దివ్య, సిబ్బంది శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక సంస్కర్త అని దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా తన మెదస్సుతో దేశాన్ని ఆర్థికంగా గట్టెక్కించిన గొప్ప మేధావి అని కొనియాడారు. ఉపాధిహామీ పథకం సమాచార హక్కు చట్టం వంటి గొప్ప కార్యక్రమాలకు మన్మోహన్ సింగ్ శ్రీకారం చుట్టారని చిన్నారెడ్డి తెలిపారు. పదేళ్లపాటు దేశ ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ చేపట్టిన అనేక సంస్కరణలు భావి తరాలకు స్ఫూర్తి అని చిన్నారెడ్డి అన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

మఖ్తల్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 27, 28 తేదీల్లో రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మెలో భాగంగా శుక్రవారం మక్తల్ ఎంపీడీవో కార్యాలయం ముందు టెంట్ ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, జిల్లా నాయకులు నరేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చెత్త, చెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారి శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నారని విమర్శించారు. మున్సిపాలిటీలో, గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు ఓకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ప్రకారం 16,500 చెల్లిస్తుంటే గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం 9500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఈ వేతనాలు కూడా ప్రతి నెల చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారు. దీనివల్ల కుటుంబ పోషణ భారమై కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. మల్టీపర్పస్ విధానం పేరుతో అనుభవం లేని పనులు చేయించడం వలన అనేక మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎలాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్ కింద 5 లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీ విరమణ పొందినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, చంద్రప్ప, నరసింహులు, లక్ష్మమ్మ, సాయప్ప, లక్ష్మయ్య, నర్సింలు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం... ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

- కిష్టాపూర్‌లో బాధిత కుటుంబాలకు ఓదార్పు
- మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 27 (జనంసాక్షి) : మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన విద్యుత్ ప్రమాద బాధితులకు చెరి ఐదు లక్షల రూపాయలు తాను సొంతంగా చెల్లిస్తానని... విద్యుత్ శాఖ ద్వారా మరో ఐదు లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించడంతోపాటు ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హామీ ఇచ్చారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ లో విద్యుత్ ప్రమాద బాధితులు నవీన్ ప్రసాద్ కుటుంబాలను శుక్రవారం డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ లతో కలిసి పరామర్శించారు. అక్కడి నుంచే విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ తో ఫోన్లో మాట్లాడి నెల రోజులోపు విద్యుత్ శాఖ ఎక్స్గ్రేషియాను అందజేయాలని సూచించారు. ఈ బాధ్యతను మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డిని పర్యవేక్షించాలని తెలిపారు. సీఎం మెదక్ పర్యటన కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తుండగా కిష్టాపూర్ గ్రామానికి చెందిన నవీన్, ప్రసాద్ అనే యువకులు మృతి చెందడం తనను కలచి వేసింది అన్నారు. గ్రహచారం... ఏం చేస్తాం... ఇలా జరుగుతుందని తెలుసా... సీఎం ను మెదక్ తీసుకొచ్చి చర్చికి 30 కోట్ల రూపాయలు మంజూరు చేయించాను. ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామన్నారు. అలాగే కొల్చారం గ్రామం చెందిన ఎస్సై సాయికుమార్ కుటుంబీకులను పరామర్శించారు. మెదక్ ఎస్పీ కార్యాలయంలో పనిచేసే కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, మృతి చెందిన ఎస్సై తండ్రి అంజయ్య ను అక్కున చేర్చుకొని ఓదార్చారు. మృతి చెందిన ఎస్ ఐ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించేందుకు తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్, మెదక్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మాజీ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, టీపీసీసి రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు, కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం, నాయకులు నర్సాగౌడ్,ఎంబరి రాజయ్య,శ్యామ్, కోళ్ల సత్యం మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి

- ఎంసీసీ ఫిర్యాదులను సమీక్షించిన జలమండలి ఎండీ

హైదరాబాద్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : బోర్డు దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్‌తో కలిసి ఓ అండ్ ఎం అధికారులతో ఎంసీసీ(మెట్రో కస్టమర్ కేర్) ఫిర్యాదులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అధికారులు సొంతంగా ప్రణాళికలు వేసుకుని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. తాగునీటి సరఫరా, కలుషిత నీరు సమస్యలపై వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మరోవైపు రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మ్యాన్ హోళ్లు ఉప్పొంగితే వెంటనే పూడిక తీయాలని వివరించారు. వాటి నుంచి తీసిన వ్యర్థాల్ని (సిల్ట్) వెంటనే అక్కడ్నుంచి తొలగించాలని ఆదేశించారు. ఎక్కడైనా మ్యాన్ హోళ్లు ధ్వంసమైతే వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలని, మ్యాన్ హోళ్ల కవర్లు కనిపించని స్థితిలో ఉన్నా.. వెంటనే కొత్త మూతలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంసీసీలో వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం వివరాలపై ఆరా తీశారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న 90 రోజుల డీసిల్టింగ్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలి

- సాంకేతికంగా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి
- రౌడీలు, సస్పెక్ట్స్ పై నిఘా ఏర్పాటు చేయాలి
- డిఎస్పి ఎన్. లింగయ్య

మఖ్తల్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని డిఎస్పి లింగయ్య అన్నారు. మక్తల్ పోలీస్ స్టేషన్‌ను డిఎస్పి ఎన్ లింగయ్య వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించి వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని, వారానికి ఒకసారి శ్రమదాన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని బాధితులు ఏ సమయంలోనైనా పోలీస్ స్టేషన్‌కు వస్తే అందరికీ సమాన న్యాయం అందేలా చూడాలని, బాధితులు తీసుకు వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని సూచించారు. ఒకవేళ ఫిర్యాదు పెండింగ్‌లో ఉంటే ఫిర్యాదుకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు బాధితులకు తెలుపుతూ ఉండాలని, ప్రజలకు పూర్తి భద్రత, భరోసా కల్పించాలని సూచించారు. అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు చేయాలని, అక్రమ వ్యాపారాలు చేసే వారిపై, రౌడీలు, సస్పెక్ట్స్ వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని తనిఖీలు నిర్వహించాలి. పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్ ఫైల్స్‌ను తనిఖీ నిర్వహించి పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. వర్టికల్స్ నిర్వహణ, ఆన్‌లైన్ వినియోగించు విధానము, ఆన్‌లైన్ కేసుల వివరాలు నమోదు చేయు తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషన్‌ను ఆన్లైన్లో నమోదు చేయాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దొంగదనాల నివారణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి బ్లూకోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు జీడి ఎంట్రీ, సిబ్బందికి రోల్ కాల్స్ నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, అలాగే సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాల్లు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ చంద్ర శేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్వేర్ ఉద్యోగుల మృతి

శేరిలింగంపల్లి, డిసెంబర్ 27 (జనంసాక్షి) : బైక్‌పై వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగులు ప్రమాదానికి గురై దుర్మరణం పాలైన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ మేరకు మాదాపూర్ ఇన్స్పెక్టర్ వెల్లడించిన వివరాల ప్రకారం... ముల్క ఆకాంష్ 24 సంవత్సరాలు మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఐటి కారిడార్‌లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా విధులను నిర్వర్తిస్తున్నాడు. కాగా శుక్రవారం తెల్లవారుజామున అతని స్నేహితుడైనటువంటి రఘుబాబుతో కలిసి ఉదయం 12 గంటల 30 నిమిషాల ప్రాంతంలో వారి యొక్క జావా మోటార్ సైకిల్ నెంబర్ టియెస్ 02 ఎఫ్ఇ పై బోరబండ నుండి మాదాపూర్ వెళుతుండగా మార్గమధ్యంలో పర్వత్ నగర్ సిగ్నల్ దాటిన తర్వాత జావా బైక్ ఒక్కసారిగా అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలు పాలై రోడ్డుపై పడి ఉండడంతో వారిద్దరిని చికిత్స నిమిత్తం మాదాపూర్ లోని మెడికవర్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ కొంతసేపటి తర్వాత వారిద్దరూ మరణించడం జరిగింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా మెడికల్ హాస్పిటల్ కు తరలించి, పోస్టుమార్టం అనంతరం వారి యొక్క బంధువులకు అప్పగించడం జరిగిందని సీఐ వివరించారు. ఈ మేరకు మాదాపూర్ పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెరువుల పరిరక్షణ ఒక సామాజిక బాధ్యత

● **పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 27 (జనంసాక్షి) : మనిషి జీవనాధారానికి మూలాధారమైన మంచినీటి సంరక్షణ, ఆ నీటికి ప్రధాన వనరులుగా నెలకొని ఉన్న చెరువుల పరిరక్షణ ఒక సామాజిక బాధ్యతగా భావించి వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శుక్రవారం ఆయన మియాపూర్ డివిజన్ పరిధి గురునాథం చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ కార్యక్రమంలో భాగంగా లక్షల రూపాయల అంచనావ్యయంతో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ పరిశ్రమ నూతనంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురునాథం చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులను నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేపట్టడం జరుగుతుందని, చెరువులో కలుషితనీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజి వ్యవస్థ మల్లింపు పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరడం జరుగుతుందన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలను చేపెట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అరికెపూడి, ఉప్పలపాటి తెలియచేసారు. చుట్టుపక్కల కాలనీల నుండి వచ్చే మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలకు, చెరువు చుట్టుపక్కల నివసిస్తున్న కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని వారు ఆదేశించారు. ప్రజల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని పనులు వేగవంతం చేయాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. చెరువు సుందరికరణలో భాగంగా చెరువుకట్టను పటిష్ట పరిచేలా పునరుద్ధరణ, మురుగునీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యుజిడి) నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని పీఏసీ చైర్మన్, కార్పొరేటర్ వివరించారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణపు పనులు చేపడుతున్నామని, త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, చైతన్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు రూ. రెండు కోట్లు చొప్పున ఇవ్వాలి

● **బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్**

మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 27 (జనంసాక్షి) : మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఇద్దరు పిల్లల కుటుంబాలకు రెండు కోట్ల రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వాలని మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం కిష్టాపూర్ గ్రామం వద్ద ప్రధాన రహదారిపై ప్రమాదానికి కారణమైన ఫ్లెక్సీలను బిజెపి జిల్లా నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, కొల్చారం మండల బిజెపి అధ్యక్షుడు పాతూరు దయాకర్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. అలాగే మృతి చెందిన నవీన్, ప్రసాద్ కుటుంబాలను ఓదార్చి పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మృతి కారణమైన సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు తొలగించ నందుననే బుధవారం రాత్రి ఈ ప్రమాదం చోటుచేసుకుని కిష్టాపూర్ గ్రామానికి చెందిన నవీన్, ప్రసాద్ అనే యువకులు విద్యుత్ షాక్ తో మరణించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా విద్యుత్ వైర్ల కింద కట్టిన ఫ్లెక్సీలను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన నవీన్, ప్రశాంత్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ ఏ విధంగా నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు, అదే విధంగా ఫ్లెక్సీలు తొలగించిన పిల్లలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, కౌన్సిలర్ గోడ రాజేందర్, రమణారావు, మండల అధ్యక్షులు దయాకర్ గౌడ్, బీజేవైఎం మండల యువత అధ్యక్షులు పంతులు హరీష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు పల్లె రవికాంత్, మాజీ సర్పంచ్ గోదావరి, నాని, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్, శేఖర్, శ్రీశైలం, దుర్గేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ కృషితోనే అంతర్జాతీయస్థాయికి ఆర్థిక వ్యవస్థ

● **జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి**

హైదరాబాద్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి ఆకస్మిక మరణం పట్ల గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి, ప్రజాస్వామ్యానికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. ఆయన ప్రధానమంత్రిగా చేసిన సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ మన్మోహన్ సింగ్ మృదుస్వభావం, నిష్పాక్షిక తీరు, ప్రజల పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమ దేశ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు, డిప్యూటీ మేయర్ సహాయ సిబందులు అందరూ చిత్రపటానికి పూలమాలలు వేసి తమ నివాళి అర్పించారు.

సైకిల్‌పై వెళ్తున్న బాలుడిని ఢీకొన్న లారీ...

● **అక్కడికక్కడే మృతి**

వేములవాడ, డిసెంబర్ 27 (జనంసాక్షి) : వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామంలో సైకిల్ పై వెళ్తున్న బాలుడిని లారీ ఢీకొనడంతో సాత్విక్ (12) అనే బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడనీ గ్రామస్తులు తెలిపారు, ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పారిపోతుండగా గ్రామస్తులు వెంబడించి పట్టేంలా గ్రామం దగ్గర పట్టుకున్నామన్నారు. మృతి చెందిన బాలుడు చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన వాడుగా సెలవు దినం కావడంతో అమ్మమ్మ ఊరు అయినా శాత్రాజ్ పల్లికి లో ప్రమాదం చోటు చేసుకుందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గద్వాలలో న్యాయవాదులు వంటావార్పు

గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 27 (జనంసాక్షి) : రిలే నిరసన దీక్షలో ఉన్న గద్వాల న్యాయవాదులు శుక్రవారం గద్వాల కోర్టు ముందు వంట వార్పు చేశారు. జిల్లా కోర్టు నిర్మాణానికి పిజెపి కాలనీలో స్థలం కేటాయించేబదేలా చూడాలని దీక్షకు మద్దతుగా ఐజ అఖిలపక్ష కమిటీ నాయకులు తో పాటు, సిపిఐ, పిఆర్‌టియు సంఘ నాయకులతోపాటు కార్యకర్తలు వారికి సంఘీభావం వ్యక్తం చేశారు. అనంతరం పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ నివాసంలో శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన న్యాయవాదుల బృందం ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా సంఘమ అధ్యక్షులు ఆర్ రఘురాం రెడ్డి ,జిల్లా కోర్టుకు స్థల కేటాయింపులో జరుగుతున్న పరిణామాలను మంత్రి ముందు ఉంచారు.ప్రజలు విస్తృత ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఉండేలా చూడాలని సీనియర్ న్యాయవాదులు సుధాకర్, ఖాజా మోహినుద్దీన్ తదితరులు కోరారు.

పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ నారాయణ రెడ్డి

కొడంగల్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి శుక్రవారం కొడంగల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ కొడంగల్ మండలం కర్ణాటక బార్డలో ఉన్నందున దొంగతనాలు ఎక్కువ అవుతవని కావున దొంగతనాలు అరికట్టేందుకు పోలీసులు విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి క్రైంను కట్టడి చేయడంలో పోలీస్‌లు సహకరించేలా ఉండాలని కర్ణాటక సరిహద్దుల్లో ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పరిగి డిఎస్పి శ్రీనివాస్, సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

వేములవాడ, డిసెంబర్ 27 (జనంసాక్షి) : పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్న యూత్ సభ్యులు, వేములవాడ అర్బన్ మండలంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ అనుపురం గ్రామానికి చెందిన అక్షిత అనే అమ్మాయి ఇటీవల ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మృతి చెందింది, నిరుపేదరికంలో ఉన్న అక్షిత తల్లిదండ్రులు పత్రి దశరథం- తిరుపతి లకు వేములవాడ మార్కండేయ నగర్ సాయిబాబా టెంపుల్ టీం ,వివేకానంద యూత్, మహంకాళి టెంపుల్ ముదిరాజ్ గల్లీకా గణేష్ యూత్ సభ్యులతోపాటు ప్యా బ్లూస్ బ్యూటీ పార్లర్ రవళి కలిసి 10000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

● **మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

చండూర్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరదృష్టి గల నాయకుడు, ప్రఖ్యాత ఆర్థికవేత్త,రాజనీతిజ్ఞుడు, భారతదేశ పురోగతికి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి తీరని లోటన్నారు.దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన కృషి,దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుందన్నారు.మన్మోహన్ సింగ్ మరణంతో కాంగ్రెస్ పార్టీ ఒక సుశిక్షితుడైన సైనికుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ విషాద తరుణంలో ఆయన కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు రాజ్ గోపాల్ రెడ్డి తన సానుభూతి తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళి...

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చండూరు పట్టణ కేంద్రంలో ని ఇందిరాగాంధీ సెంటర్లో శుక్రవారం మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపకంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మున్సిపల్ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్,తస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, మంచుకొండ సంజయ్,గండు వెంకట్ గౌడ్,నాతాల విష్ణువర్ధన్ రెడ్డి,కట్టాభిక్షం, మేకల సాగర్ రెడ్డి, అంగడిపేట మాజీ సర్పంచ్ మల్లేష్, సాపిడి రాములు,నేర్లకంటి రవికుమార్,పొన్నాల లింగయ్య, మాస కృష్ణ,తదితరులు ఉన్నారు.

సామాజిక మాధ్యమాలలో తప్పుడు వార్తలను ప్రచారం చేయవద్దు

● **చందానగర్ సిఐ**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 27 (జనంసాక్షి) : సామాజిక మాధ్యమాలలో ఈ మధ్యకాలంలో అనవసరమైన విషయాలను బయట వ్యక్తులకు పంపడం ద్వారా సామాజిక అలజడి, శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని, అలాంటి వాటిపై కఠిన చర్యలు చేపట్టక తప్పదని చందానగర్ సిఐ పాలవెల్లి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. ప్రకటన సారాంశం ప్రకారం చందానగర్ ప్రజలకు పలు సూచనలు చేస్తూ సోషల్ మీడియాలో అనవసరమైన, పనికిరాని అంశాలను, వాటికి సంబంధించిన ఫోటోలను పోస్ట్ చేస్తూ సామాజిక అశాంతి, అలజడిని సృష్టించడానికి కారణభూతమవుతున్నారని, అలాంటి వారిపై తప్పకుండా చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని చందానగర్ సిఐ స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాలలో ప్రసారమయ్యే ప్రతి అంశాన్ని ప్రజలు సీరియస్ గా తీసుకోవద్దని, నిజానిర్ధారణ జరిగే వరకు, పోలీసులు, ఇతర బాధ్యత కలిగిన ప్రభుత్వ పెద్దల ద్వారా స్పష్టమైన సమాచారం అందినప్పుడే వాటి పట్ల స్పందించాలని స్థానిక ప్రజలను, సోషల్ మీడియా ప్రతినిధులను కోరడం జరుగుతుందన్నారు.

నూతన సంవత్సర వేడుకలను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

● **మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 27 (జనంసాక్షి) : నూతన సంవత్సర వేడుకల పేరుతో ఇష్టానుసారంగా ఈవెంట్లను నిర్వహించి అసాంఘిక కార్యక్రమాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తామంటే ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని మాదాపూర్ జోన్ డిసిపి డాక్టర్ జి. వినీత్ స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు విషయాలను వెల్లడించారు. ఇందులో భాగంగా డిసిపి మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించే ఈవెంట్ ఆర్గనైజర్లు తప్పకుండా సైబరాబాద్ కమిషనరేట్ సలహాలు సూచనలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈవెంట్ల నిర్వహణ కోసం తీసుకునే అనుమతి పత్రంలో ఈవెంట్ నిర్వహించే స్థలం, ఈవెంట్ యొక్క ఉద్దేశ్యం, ఆహ్వానించిన వారి పూర్తి వివరాలు తదితర కీలక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందజేయడంతోపాటు గతంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల సమాచారాన్ని సైతం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ విభాగం అధికారుల ముందస్తు అనుమతి తీసుకున్న తర్వాతనే సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయాన్ని సందర్శించాల్సి ఉంటుందన్నారు. నూతన సంవత్సర ఈవెంట్లను ఎలాంటి షరతులతో, ఏయే నియమ నిబంధనలు పాటించాలో తెలుసుకోవడం మంచిదన్నారు. పూర్తి సమాచారంతో ఆన్లైన్లో దరఖాస్తులను అందుబాటులో ఉంచామని అడిషనల్ డిసిపి తెలిపారు. ఈవెంట్లు నిర్వహించాలనుకున్నవారికి ఇటు పోలీస్ శాఖ నుండి, అటు ప్రభుత్వ అధికారులనుండి ముందస్తు అనుమతులు లేకుంటే ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలకు సంబంధించిన కార్యక్రమాలలో నిర్వహించే ప్రాంతంలో, పరిసర ప్రదేశాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, చర్యలకు ఆస్కారం ఉండకూడదని... మద్యాన్ని ప్రోత్సహించడం, డ్రగ్స్ ని అందుబాటులో ఉంచడం, చిన్న వేధింపుల చర్యలుసైతం తీవ్రమైన నేరం కింద పరిగణించబడతాయని, పూర్తి బాధ్యత ఈవెంట్ నిర్వాహకులదేనని డిసిపి హెచ్చరించారు. గేటెడ్ కమ్యూనిటీస్ లో ఎవరైనా నూతన సంవత్సర ఈవెంట్ లను జరుపుకోవాలని అనుకుంటే వారు భారీ సౌండ్ సిస్టం లను ఉపయోగించి పబ్లిక్ న్యూసెన్స్‌కి కారణం కావద్దని డిసిపి కోరారు. ఈ కార్యక్రమంలో ఏసిపి, మాదాపూర్ ఇన్స్పెక్టర్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గంలో మహబూబ్‌నగర్‌కు చెందిన నలుగురికి చోటు

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 27 (జనంసాక్షి) : సిద్దిపేటలో ఇటీవల జరిగిన ఏబీవీపీ మహాసభల్లో 2024-25కు సంబంధించిన ఏబీవీపీ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి ప్రకటించారని, అందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నలుగురికి రాష్ట్రస్థాయిలో పదవులు లభించాయని ఏబీవీపీ మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ సతీష్ కుమార్ తెలిపారు.

ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నరేష్ తేజ, రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా దుర్గం మల్లికార్జున్, సౌమ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శివసాగర్ లు ఎన్నికయ్యారని అన్నారు.

మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 27 (జనం సాక్షి) :

మాజీ ప్రధాని స్వర్గీయ డా.మన్ మోహన్ సింగ్ మరణించడం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ శుక్రవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి లతో కలిసి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ.. కవ్వంపల్లి సత్యనారాయణ, పార్టీ శ్రేణుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ జెండాను సగం క్రిందికి దింపి అవనతం చేయడం జరిగింది. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్రిస్టియన్ మైనార్టీ నేత బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. వారి మృతి పట్ల ఏఐసీసీ పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ పక్షాన ఏడు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, వైద్యుల అంజన్ కుమార్, పులి అంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, హైమద్ అలీ, ముస్తాక్ అహ్మద్, వెన్న రాజ మల్లయ్య, నిహాల్ అహ్మద్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్ను సింగ్, కలవల రామచందర్, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, రామిడి రాజిరెడ్డి, సిరిపురం నాగప్రసాద్, బాకార శివయ్య, బాల భద్ర శంకర్ లాయేక్ అమీర్, హసీనా, మాదాసు శ్రీనివాస్, దికొండ శేఖర్, కోడూరు రవీందర్ గౌడ్, బండి శరణ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ప్రజా వ్యతిరేక, మతోన్మాదం విధానాలపై సమరశీల పోరాటాలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 27 , (జనం సాక్షి)

బిజెపి ప్రజా వ్యతిరేక, మతోన్మాదం విధానాలపై సమరశీల పోరాటాలు చేస్తామని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ అన్నారు. జనగామ జిల్లా ఉద్యమాల రథసా రథి సిపిఎం జనగామ జిల్లా మూడో మహాసభల సంద ర్భంగా స్టేషన్గన్పూర్ మండలకేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్దనుండి రైల్వే గేట్ క్రీడాప్రాంగణం వరకు భారీ ర్యాలీ అనంతరం భారీఎత్తున బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. సిపిఎం మండల కార్య దర్శి మునిగేల రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఎం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ హాజరై మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలో వచ్చిన నాటి నుండి కార్మికుల, రైతుల, పేద ప్రజ వ్యతిరేక విధానాలను తీసుకువస్తూ రైతు వ్యతిరేక చట్టాలను, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి తప్పుడు పద్ధ తుల్లో పరిపాలన చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం పై సమరశీల ఉద్యమాలకు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సిపిఎం సిద్దిపేట జిల్లాకార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జగిత్యాల జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, పాల్గొన్నారు.

హాస్టళ్ళలో నూతనమెనూ కష్టాలు

డబ్బులు చాలక ఇబ్బందుల్లో వార్డెన్లు

ఒక్కో విద్యార్థికి రూ.100 కావాలి

వనపర్తి, డిసెంబర్27 (జనంసాక్షి)

ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అందుకోసం ఇటీవల నూతన మెనూను ప్రకటించింది. అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో ప్రతీ రోజు నూతన మెనూ అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేగాక, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు నూతన మెనూ అమలును హాస్టళ్లలో అట్టహాసంగా ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాకరంగా భావిస్తుండడంతో హాస్టళ్ళ నిర్వాహకుల్లో గుబులు నెలకొంది గత కొంత కాలంగా విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడం ప్రభుత్వం ప్రతిపక్షాలు రాద్దాంతాలు చేయడం వార్డెన్లకు మింగుడు పడని సమస్యలా మారింది. అయితే ప్రస్తుత ధరలతో ఈ మెనూ అమలు సాధ్యం కాదని వార్డెన్లు తేల్చి చెబుతున్నారు. దీంతో కొన్ని చోట్ల వార్డెన్లు పాత మెనూనే అమలు చేస్తున్నారు.

ధరలు, గ్రాముల వివరాలు ప్రకటించాలి

నూతన మెనూ అమలు చేయాలంటే ముందుగా ఆహార పదార్థాల ధరలు, ఒక్కో విద్యార్థికి ప్రతి రోజు ఆహారంలో అందించాల్సిన కూరలు, వాటి పరిమాణాన్ని ప్రకటించాలంటున్నారు వార్డెన్లు. అప్పుడే విద్యార్థుల సంఖ్యను బట్టి నూతన మెనూ అమలు చేయడం సాధ్యం అవుతుంది. ప్రస్తుతం మూడో తరగతి నుంచి ఏడో తరగతి విద్యార్థులకు నెలకు రూ.1330, 8వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు నెలకు రూ.1540, ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు నెలకు రూ.2100 ప్రభు త్వం డైట్ చార్జీగా ఇస్తోంది. అయితే విద్యార్థులకు రోజూ ఉదయం ఏదో ఒక టిఫిన్, మధ్యాహ్నం అన్నం, పప్పు, సాంబారు మాత్రమే ఇస్తున్నారు. రాత్రి సమయంలో అన్నం, ఏదైనా కాయగూరలతో కూర, మజ్జిగతో పాటు వారంలో ఐదు రోజులు కోడిగుడ్డు అమలు చేస్తున్నారు.

ఒక్కో విద్యార్థికి రూ.100 కేటాయించాలి

నూతన మెనూ ప్రకా రం ప్రతీ రోజు ఆరు నుంచి ఏడు రకాల కూరలు వడ్డించాలి. దీంతో పాటు ఉడకబెట్టిన కోడిగుడ్డు అందించాలి. ఇవన్నీ అమలు చేయాలంటే సాధ్యంకాదని వార్డెన్లు చెబుతున్నారు. మెనూ అమలుకు జిల్లా సంక్షేమాధికారులు ఒత్తిడి తేవడం భావ్యం కాదంటున్నారు. ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి కనీసం రోజుకు రూ.100 కేటాయిస్తేనే ప్రకటించిన మెనూ అమలు చేయడం సాధ్యమవు తుందంటున్నారు. దీంతో వార్డెన్లు ఆయా జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే వినతి పత్రాలు కూడా అందజేశారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి స్పష్టత ఇస్తేనే విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందే అవకాశం ఉంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ధరలతో నూతన మెనూ అమలు చేయడం సాధ్యకాదని వార్డెన్లు చెబుతుండగా, ప్రభుత్వం నూతన మెనూ ప్రకటించినా, వాటి ధరలు, విద్యార్థులకు ఎన్ని గ్రాములు అందించాలో మాత్రం ప్రకటించలేదు. ఒక్కో విద్యార్థికి ఎన్ని గ్రాముల చికెన్, మటన్ అందించాలో మెనూలో లేదు.

గురుకులాల్లో కాస్త మెరుగు

ప్రభుత్వం ప్రకటించిన మెనూ అమలు విషయంలో గురుకుల విద్యాలయాలు కాస్త మెరుగ్గా ఉన్నాయి. గురుకులాలకు ఆహారం అందించే బాధ్యతను ప్రభుత్వం ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించింది. రోజు వారీగా విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాల్సిన కూరగాయలు, కిరాణ సరుకులు, పండ్లు, చికెన్, మటన్, గుడ్లు, పాలు వంటి వాటిని ఈ కాంట్రాక్టర్లు సరఫరా చేస్తున్నారు. వచ్చిన సరుకులు, కూరగాయలను విద్యార్థులకు వండి పెట్టే పనిని కూడా ప్రభుత్వం ఏజెన్సీలకు అప్పగించింది. దీంతో అక్కడ నూతన మెనూ అమలులో ఎలాంటి ఇబ్బందులు లేవలేవని గురుకులాల పర్యవేక్షక అధికారులు అంటున్నారు.

కరీంనగర్ కలెక్టర్ కు యూనిసెఫ్ ప్రశంస..

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ (జనం సాక్షి) :

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి యూనిసెఫ్ ప్రశంసిస్తూ, లేఖను శుక్రవారం రోజు యూనిసెఫ్ రాష్ట్ర వాష్ స్పెషలిస్ట్ వెంకటేష్ అందజేశారు. జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలకు నాంది పలుకుతున్న జిల్లా కలెక్టర్, ప్రత్యేకంగా పారిశుద్ధ్య కార్మికుల రక్షణ, భద్రతా, గౌరవం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారికి వివిధ రకాల బీమా సౌకర్యం 100% కల్పించుట. ఎక్కడా లేని విధంగా ఆరోగ్య పరీక్ష కార్డుల పంపిణీ, నిరంతరం వైద్య పరీక్షలు జరిపించుట, రక్షణ కవచాలు అందజేసి పని సమయంలో తప్పక వాడుకునేలా చేయుట, పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ, సన్మానిస్తూ, ప్రోత్సహిస్తూ వారికి కావలసిన సౌకర్యాల కల్పన,(కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు, దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స) తదితర అనేక కార్యక్రమాల పట్ల శ్రద్ధ కనబరుచుచున్న జిల్లా కలెక్టర్ కి యూనిసెఫ్ మూడు రాష్ట్రాల చీఫ్ జిలాలెమ్. బి. టఫ్సీ సంతక ముతో కూడిన ప్రశంసలేఖను శు క్రవారం రోజు జిల్లా కలెక్టర్ కి కలిసి అందజేయడం జరిగింది. ఇదే సహకారం తర్వాత కాలంలో కూడా తప్పక ఉండాలని జిల్లా కలెక్టర్ యూనిసెఫ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ రాష్ట్ర కన్సల్టెంట్ ఫణీంద్ర కుమార్, జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ జిల్లా సమన్వయ కర్తలు రమేష్, వేణు ప్రసాద్, క్లస్టర్ ఫెసిలిటేటర్లు కళ్యాణి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

సిపి ఆఫీస్ లో నేర సమీక్ష సమావేశం

వరంగల్ బ్యూరో, డిసెంబర్ 27 (జనం సాక్షి)

ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులకతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శుక్రవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు,అదనపు డిసిపి,ఎసిపిలు,ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రౌడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులకు పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ పెండిరగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు

దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తూ సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు రాజమహేంద్రనాయక్, రవీందర్, ఏఎస్‌పి మనాన్ భట్, అదనపు డిసిపి రవితో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు సుభిక్షంగా వర్ధిల్లాలి

శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

శ్రీశైలం, డిసెంబర్ 27 (జనంసాక్షి)

తిరుమల తిరుపతి దేవస్థానానికి తెలంగాణ నుంచి వచ్చే భక్తులకు కొంత ఇబ్బందికర పరిస్థితి నెలకొందని, దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏపీ ప్రభుత్వం ఈ విషయంపై చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. గురువారం రాత్రి మంత్రి సురేఖ తన కుటుంబ సభ్యులతో కలిసి ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ "శ్రీశైలం మల్లికార్జున స్వామివారిని ఏదైనా మొక్కుకుంటే తప్పకుండా జరుగుతుం దనేటువంటి అచంచల విశ్వాసం ఉంది. నా కూతురు తనకు కొడుకు పుడితే స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తానని మొక్కుకున్నది. కోరిన కోరిక నెరవేరడంతో మొక్కును తీర్చుకు నేందుకు కుటుంబమంతా కలిసి వారిని దర్శిం చుకోవడం జరిగింది" అని మంత్రి తెలిపారు. రాష్ట్రం విడిపోయాక దేవాలయం మాకు రాకపోయినా శ్రీశైల మల్లికార్జున స్వామి వారిపై మా భక్తి,విశ్వాసాలు మాత్రం అలాగే ఉన్నాయని మంత్రి అన్నారు. తెలంగాణ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనం విషయంలో కలుగుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మంచి సురేఖ ఆకాంక్షించారు. ఇప్పటికే ఈ దిశగా కమిటి ఏర్పాటు కావడం, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానాకూలంగా స్పందించడం శుభపరిణామమని మంత్రి అన్నారు. "తెలంగాణ నుంచి తిరుమల తిరుపతి దేవస్థానికి పెద్ద సంఖ్యలో భక్తులు రావడం వలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదాయం కూడా సమాకూరుతుంది. గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుండి తెలంగాణలో ఉన్న దేవాలయాలకు, కళ్యాణ మండపాలకు నిధులు అందేవి. అయితే ప్రస్తుతం ఈ నిధులు రావడం లేదు. తెలంగాణలో ప్రాచీన దేవాలయాలు చాలా ఉన్నాయి. అలాగే కళ్యాణ మండపాల అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి గతంలోలాగా నిధులు అందించాలి" అని మంత్రి సురేఖ కోరారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు రెండు కూడా సుభిక్షంగా వర్ధిల్లాలని, మంచి పాడి, పంటలతో రైతులు సంతోషంగా ఉండాలని, ప్రభుత్వానికి బలాన్ని, ధైర్యాన్ని, ఆర్థికవృద్ధిని కలుగజేసి ముందుకు నడిపించాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు.

ప్రభుత్వం జీపీ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

కొండపాక,డిసెంబర్,27(జనం సాక్షి):

ప్రభుత్వం జీపీ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ టోకెన్ సమ్మె పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కొండపాక మండల కమిటీ ఆధ్వర్యంలో వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బర్మా కొమురయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు .కార్మికు లందరని పర్మనెంట్ చేసి వారి వారి అకౌంట్లో ప్రభుత్వ గ్రాండ్ తో అకౌంట్లో వేతనాలు వేయాలని డిమాండ్ చేశారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే రకమైన పద్ధతిన పని కొనసాగించాలని అన్నారు.తారతమ్యాలు లేకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.

28న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో

పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ ,నాయ కులు పెరిక మల్లేశం ,యాదగిరి, పరుశరాములు ,కిష్టయ్య ,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
28 డిసెంబర్ 2024

బోస్‌పై విచారణ ఉన్నట్టా..? లేనట్టా..?

- బీఆర్ఎస్‌ను అడ్డుపెట్టి అడ్డగోలు దోపిడి..?
- మాజీ మంత్రికి తప్పుడు సలహాలు
- తుమ్మల, పొంగులేటిలపై అనేక కుట్రలు
- అడ్డగోలు పోలీస్ పైరవీలు

ఖమ్మంతోఏ మాత్రం సంబంధం లేని మాజీ డిసిపి అత్తలూరి సుభాష్ చంద్ర బోస్ చేసిన అక్రమాల పై విచారణ జరుగుతుందా .. ఆగిపోయిందా అనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. బిఆర్ఎస్ పార్టీని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని అడ్డు పెట్టి అడ్డగోలు సంపాదనతో పాటు అనేక అక్రమాలకు పాల్పడ్డాడు. అనేక మందిని బెదిరించాడు. మహిళలు , వృద్ధులు, సామాన్యులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిపై కేసులు బనాయించడమే విధిగా నిర్వర్తించాడు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (జనంసాక్షి)

నాడు వన్ టౌన్ సిఐ స్వామి, టూటౌన్ సిఐలను వాడుకొని తన దందాను కొనసాగించాడు. విచారణ చేపట్టి నాడు టూ టౌన్ సిఐగా పని చేసిన శ్రీధర్‌పై చర్యలు తీసుకున్నారు. తర్వాత జరిగిన పరిణామాల్లో భాగంగా సిఐ స్వామి తప్పించుకున్నాడు. బోస్ విఆర్ఎస్ తీసుకొని బిఆర్ఎస్‌లో చేరి ఆ తర్వాత బీజేపీలో చేరాడు. జిల్లా బిజేపితో పాటు అనేక మంది బోస్ బిజేపి క్రియాశీల కార్యకర్త సాయి గణేశ్ మృతికి ఖమ్మం పోలీసులు మరీ ముఖ్యంగా బోస్ వేధింపులే కారణమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన వెంటనే స్పందించి బోస్‌కు బిజేపి పార్టీకి సంబంధం లేదని గుంపులో వచ్చి కండువా కప్పుకొని బిజేపి పార్టీ కండువాతో ఫోటో దిగిన బోస్‌కు బిజేపి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ప్రకటన విడుదల చేసారు. ఆ తర్వాత అనేక మంది బాధితులు బోస్‌పై ఫిర్యాదులు చేయడం ప్రారంభించారు. గతంలో బోస్‌కు డ్రగ్ పెడ్లర్ కేపి చౌదరికి సంబంధాలున్నాయని, ఓ మీడియా యజమాని హత్య కేసును సైతం బోస్ తారుమారు చేసాడని ఆరోపణలు వెల్లువెత్తాయి. మీడియా యజమాని తరుపున ఎవరు పట్టించుకోకపోవడంతో ఆ ఘటన సర్దుమణిగింది. ఖమ్మం కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకులపై భారీగా కేసులు నమోదు చేసి జైళ్ల పాలు చేసి అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసాడు. చీటికి, మాటికి కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ అమలు చేసాడు. కొందరు మీడియా వాళ్లను తన దగ్గరకు చేర్చుకొని వారి ద్వారా అవినీతి దందా కు తెరలేపాడనే చర్చ కొనసాగింది.

మంత్రి తుమ్మలపై దాడికి యత్నం..?

ఎన్నికల సమయంలో ప్రచారం నిర్వహిస్తున్న తుమ్మల నాగేశ్వరరావుపై దాడి చేసి గాయపరిచాలని కుట్రపన్నారని సమాచారం. రైతుల ముసుగులో దాడి చేసి తుమ్మలను ఇంటికే పరిమితం చేయాలని స్కెచ్ వేసినట్లు ప్రచారం జరిగింది. రోజు రోజుకు ప్రచారంలో దూకుడు పెంచిన తుమ్మలను చూసి ఓర్వలేక, కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను సహించలేక హింస మార్గన్ని ఎంచుకొని తుమ్మల నాగేశ్వరరావుపై ముప్పేట దాడి చేయించాలని పథకం రచించాడని చర్చ కొనసాగింది. ఆ స్కెచ్ వేయడంలో ఎవరెవరున్నారనేది బోస్ ను విచారిస్తే తెలిసే అవకాశం ఉంది.

ఫోన్ ట్యాపింగ్

ఖమ్మం రాజకీయాల్లో కీలకంగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ల ఫోన్లు ట్యాపింగ్ చేసాడనే ఆరోపణలున్నాయి.కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన పాత్రికేయుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు సమాచారం. తుమ్మల, పొంగులేటిలతో ఎవరు మాట్లాడుతున్నారు..? ఏ విషయాలు మాట్లాడుతున్నారు అనే విషయాలను క్షుణ్ణంగా విని మాజీ మంత్రికి చేరవేసి ఎన్నికల తర్వాత ఒకవేళ గెలిస్తే మాట్లాడిన వారి అంతు చూడాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం. ఖమ్మం జిల్లా బోస్‌కు తల్లి పుట్టినిల్లు , తండ్రి పుట్టినిల్లు కాదు. ఉద్యోగ రీత్యా ఖమ్మం జిల్లాకు వచ్చి ఇక్కడ ఉన్న కొందరితో అక్రమ సంపద సంబంధాలు పెట్టుకొని జిల్లా రాజకీయాల్లో వేలు పెట్టి తలపండిన వారితో ఢీకొనే ప్రయత్నం చేసి చివరికి బొక్కబోర్లా పడ్డాడు. ఏకంగా తన నివాసంలో ప్రెస్‌మీట్ పెట్టి సీనియర్ నాయకులు ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సవాలు చేస్తూ , ఏకవాక్య పదజాలంతో అవమానించే విధంగా మాటలు దొర్లాడూ.. తుమ్మల అనుచరుల పై కేసులు నమోదు చేయించాడు. బోస్ వల్లనే మాజీ మంత్రి భారీ ఓటమిని మూట కట్టుకున్నాడనేది బహిరంగ రహస్యం.

ప్రతి ఒక్కరు టార్గెట్

ఖమ్మం వన్ టౌన్ ప్రాంతంలో పని చేసిన సిఐ స్వామి కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పిన ప్రతి ఒక్కరిని టార్గెట్ చేసి వేధించాడు. కాంగ్రెస్ , బిజేపి వారిని అణువణువున వెంటాడి వేధించి వారిని జైలు పాలు చేసాడు. అనేక మందిని కొట్టడం రౌడీ షీట్లు ఓపెన్ చేయడం బూతు పదజాలంతో హింసించడం చేసాడు. ప్రస్తుతం శిక్షించబడకుండా కమీషనరేట్ లోనే లూప్ లైన్లో విధులు నిర్వహిస్తున్నాడు. బోస్ డిసిపి గా ఉన్న సమయంలో పని చేసిన సిఐలను పిలిచి విచారిస్తే అనేక కుట్రలు, అక్రమాలు, వేధింపులు బయటపడే అవకాశాలున్నాయి. కాంగ్రెస్, బిజేపి, కమ్యూనిస్టులు బిఆర్ఎస్ హయాంలో హింసించిన పోలిస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని బలంగా కోరుతున్నారు.బోస్ పై జరుగుతున్న విచారణ గురించి పోలీస్ అదికారులని వివరణ కోరగా అధికారికంగా ధృవీకరించలేదు.

ప్రకృతిని, భూమాతను కాపాడుటలో భాగస్వాములు కావాలి

సూర్యాపేట ప్రతినిధి, డిసెంబర్ 27 (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలో సరస్వతి విద్యానిలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడారు.కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ 2015 సంవత్సరంలో ప్రారంభించి ఇప్పటికి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంస్థగా గుర్తింపు పొంది పర్యావరణ మీద ఉమ్మడి రాష్ట్రంలో 276 స్కూళ్లలో పని చేస్తూ సుమారు 35 లక్షలకు పైగా మొక్కలు నాటి పర్యావరణం కోరకు పని చేస్తున్న తమ సంస్థలో అందరూ భాగస్వాములై ప్రకృతిని, భూమాతను కాపాడుటలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములై పర్యావరణం కొరకు కంకణ బద్దులు కావడం అభినందనీయమని అన్నారు.మనం మట్టి,గాలి, నీరు, కలుషితం కాకుండా చూడాలని, ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని, ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ దండ మురళీధర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నెమ్మాది సంజీవయ్య, కొండారెడ్డి, ముప్పారాపు నరేందర్, యాతకుల సునీల్, బాలాజీ, జ్యోతుల శ్రీనివాస్, సుధాకర్, వంశీ, వేణు మాధవ్, మామిడి పరంధాములు,డి.మదనచారి, అలెగ్జాండర్, సిజిఆర్ జిల్లా బాధ్యులు మామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తు

- నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని

నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.శబరిష్

ములుగు బ్యూరో, డిసెంబర్ 27 (జనంసాక్షి) : ములుగు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దొంగతనాలు,ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి. పిఎస్ పరిధి లోని గ్రామలని సందర్శించాలని,గ్రామ సభ లని ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు మరియు కమ్యూనిటి పోలీసింగ్ లో బాగంగా మెడికల్ క్యాంప్ నిర్వహించాలి అని సూచించారు. కొత్తగా సిసి టీవీలని ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతన సంవత్సర వేడుకలలో ఎటువంటి అపశ్రుతులు జరగకుండా చూడాలని,అంతేకాకుండా ఎవరయినా చట్ట వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడితే తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.మేడారం మిని జాతర సందర్భంగా బందోబస్త్ ఏర్పాట్ల సమీక్షించారు.మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించ డానికి తగిన చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ అజయ్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమేశ్, సిఐ పస్రా రవీందర్,సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సిఐ వెంకటాపురం బి కుమార్,ఎస్ఐ ములుగు రామకృష్ణ,ఎస్సై వెంకటాపూర్ సతీష్,ఎస్సై పస్రా కమలాకర్,ఎస్సై తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి,ఎస్సై ఏటూర్ నాగారం తాజుద్దీన్,ఎస్సై మంగపేట సూరి, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్,ఎస్సై వెంకటాపురం తిరుపతి,ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్,డిసిఆర్బి ఎస్సై జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బుక్ ఫెయిర్ వేదికగా యువ కవుల సమ్మేళనం

హైదరాబాద్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికగా జరిగిన యువ కవుల సమ్మేళనం ఆహుతులను అలరించింది. తగుళ్ళ గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు యువకవులు పాల్గొని కవితలను వినిపించారు. పుస్తకాల గొప్పదనం, అడుగంటి పోతున్న మానవత్వం, మనీ మాయాలో పడుతున్న మనిషి, కుటుంబ పేదరికం, కుటుంబ ప్రేమ ఆప్యాయలు, స్త్రీ సమస్యలు ఇలా చాలా అంశాలపై అద్భుతమైన కవితల్ని చదివారు. సాహిత్య వేదిక పుస్తక స్ఫూర్తి మూడో సెషన్‌లో జరిగిన ఈ కార్యక్రమం రెండు దఫాలుగా జరిగింది. తగుళ్ళ గోపాల్ యువ కవులను పరిచయం చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగిళ్ళ రమేష్, దిలీప్ వనపాకల, జబ్బు వెంకటేష్, దొంతం చరణ్, శ్రీనిధి విప్లవశ్రీ, ధరణి సుంక, రాము పెరుమాండ్ల, హాథిరామ్ సభావట్, సలీం కందికొండ, ఉప్పుల లింగన్న, సందీప్ వొటార్కరీ, మహేష్ వేల్పుల, లిఖిత్ కుమార్ గోదా, వినోద్ విను, గుర్రాల అనూష, సాత్విక, శిరీష చిట్లపల్లి, హిమాన్నుక, పేర్ల రాము, చిక్కొండ రవి, చిలుమోజు సాయి ఈ కార్యక్రమంలో పాల్గొని కవితలు వినిపించారు. ఈ సందర్భంగా యువకవుల్ని బుక్ ఫెయిర్ కార్యవర్గం సన్మానించింది.

వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 27 (జనంసాక్షి) : మహబూబ్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో ఏర్పాటు చేయనున్న వడ్డె ఓబన్న విగ్రహ ఏర్పాట్లను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే తో పాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

శ్రీ సిద్ధి వినాయకుడికి మొక్కులు తీర్చుకున్న ఎంపీ షెట్కార్ దంపతులు

- ఆలయాభివృద్ధికి రూ. 1,11,111 విరాళం

న్యాల్‌కల్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ దంపతులు ప్రఖ్యాత స్వయంభు శ్రీ సిద్ధి వినాయకున్ని శుక్రవారం దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన సురేష్ కుమార్ షట్కార్ ఘన విజయం సాధించాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా షట్కార్ కుటుంబ సభ్యులు, పలువురు పార్టీ శ్రేణులు శ్రీ సిద్ధి వినాయకున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఘన విజయం సాధించడంతో శుక్రవారం ఉదయం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ స్వయంభూ శ్రీ సిద్ధి వినాయకున్ని ఎంపీ సురేష్ కుమార్ – ఉమా షెట్కార్ దంపతులు, కుమారుడు రాకేష్ షెట్కార్, కుమార్తెలు గిరిజ, శివాని షట్కార్, కుటుంబ సభ్యులు నగేష్–మాల షెట్కర్, జితేందర్ – సంగీత షట్కార్ దంపతులు దర్శించుకున్నారు. శ్రీ సిద్ధి వినాయకుడి కృపతో ఘనవిజయం సాధించడం పట్ల ప్రత్యేకంగా చందన వదనుడికి అభిషేకం, గణపతి హెూమం, మహా యజ్ఞాన్ని, పూర్ణాహుతి, మహా హారతి చేపట్టారు. అనంతరం ఆలయ ప్రధాన వేద పండితులకు ఆలయ మర్యాదలతో ఎంపీ దంపతులు, కుటుంబ సభ్యులు సత్కరించారు. మండలంలోని పార్టీ శ్రేణులతో పాటు జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ శ్రేణులు ఎంపీ దంపతులు నిర్వహించిన మహా యజ్ఞంలో హాజరై సిద్ధి వినాయకుని దర్శించుకున్నారు. స్వయంభూను దర్శించు కున్న వారిలో పార్టీ శ్రేణులు, భక్తులు నరేష్ గౌడ్, హనుమంతరావు పాటిల్, కే.భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిద్దిలింగయ్య స్వామి, తిరుపతి రెడ్డి, శేఖర్ పాటిల్, అశోక్ కుమార్, శుక్లవర్ధన్ రెడ్డి, గోసోదిన్, శామెల్, అడివప్ప, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయింది

తలకొండపల్లి, డిసెంబర్ 27 (జనంసాక్షి) : దేశం ఒక గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..దేశం ఆర్థికంగా క్లిష్ట సమయంలో వున్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థికరంగ నిపుణుడుగా తన విజ్ఞతను ప్రదర్శించారని కొనియాడారు.పీవీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ అనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డగా కొనియాడారు.మిత భాషిగా,అత్యంత సౌమ్యుడుగా,జ్ఞానాన్ని సొంతం చేసుకున్న స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా,భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు గొప్పవి అన్నారు.మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటని శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎమిరెడ్డి భగవాన్ రెడ్డి,శతాబ్ది ఫౌండేషన్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా,అజీజ్,శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,మాజీ సర్పంచ్ శ్రీశైలం,మాజీ ఎంపిటిసి జోగు రమేష్,కాంగ్రెస్ నాయకులు డేవిడ్, డిగ్రీకృష్ణ, రవీందర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

డోకూరు కుటుంబంలో తీవ్ర విషాదం

- కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, డిసెంబర్ 27 (జనంసాక్షి) : తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి సహోదరుడు డోకూరి నరేందర్ రెడ్డి బుధవారం హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి శాసనసభ సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి పడకల్ గ్రామంలో డోకూరి నరేందర్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం డోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో దైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాట నరసింహ, కాసు శ్రీనివాస్ రెడ్డి, భగవాన్ రెడ్డి, అంజయ్య గుప్తా,మోహన్ రెడ్డి,అజీజ్, రమేష్, పయ్యావుల రమేష్ యాదవ్, రఘురాములు, డేవిడ్, రేణు రెడ్డి, శ్రీశైలం, డిగ్రీ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

డ్రై పోర్టు పేరుతో సిమెంట్ ఫ్యాక్టరీ పనులు ప్రారంభిస్తే సహించేది లేదు

- పనులకు యత్నించిన యాజమాన్యం
- యంత్రాలను అడ్డుకున్న పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు
- ఆందోళనతో యంత్రాలను బయటకు పంపిన యాజమాన్యం

రామన్నపేట, డిసెంబర్ 27 (జనంసాక్షి) : అదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలంలో భారీ యంత్రాలతో పనులకు ప్రయత్నిస్తున్న సిబ్బందిని స్థానిక ప్రజలు,పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు వెళ్లి అడ్డగించి వాహనాలను బయటకు పంపడం జరిగింది. యంత్రాల ముందు నిరసన తెలిపి అనంతరం యంత్రాలను, వాహనాలను గేటు బయటకు పంపించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లల పెంటయ్య, కో కన్వీనర్ ఎండి రెహాన్ మాట్లాడుతూ అదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టగా ప్రజలందరూ 100% వ్యతిరేకించి రెండు నెలలు గడిచిన ఎలాంటి ప్రకటన చేయకుండా గుట్టు చప్పుడు కాకుండా భారీ యంత్రాలతో పనులు ప్రారంభించాలని చూస్తున్నదని అన్నారు.ప్రజలకు తెలియకుండా పనులను ప్రారంభిస్తే సహించేది లేదని డిమాండ్ చేశారు.ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే కాలుష్య పరిశ్రమను నెలకొల్పితే రామన్నపేట మరో లగచర్ల లాగా ప్రజా పోరాటం తప్పదని అన్నారు. గత మూడు నాలుగు రోజుల నుండి గుట్టు చప్పుడు కాకుండా పనులు కొనసాగిస్తూ యంత్రాలను దింపడం జరుగుతుందన్నారు. లాజిస్టిక్ పార్క్ పేరుతో అంబుజా సిమెంట్ పరిశ్రమ పనులు ప్రారంభిస్తే ప్రజలు తిరగబడతారని అన్నారు. లాజిస్టిక్ పార్కు కూడా అనుమతి తీసుకొని కట్టాలని ఎలాంటి అనుమతులు లేకుండా పనులు ప్రారంభించకూడదని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు ఆందోళనకారులకు, పర్యావరణ పరిరక్షణ వేదిక సభ్యులకు సర్ది చెప్పి వాహనాలను బయటికి పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు బలగూరి అంజయ్య,కందుల హనుమంతు, కల్లూరి నగేష్, గొరిగే సోములు, ఎండి రషీద్,మునికుంట్ల లెనిన్, పులి బిక్షం, శానకొండ వెంకటేశ్వర్లు, బుర్ర శ్రీశైలం రేపాక లింగస్వామి, మోటె నరేష్,పుట్టల ఉదయ్ కుమార్, గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గడువు పెంచిన 3 స్కీమ్స్ ఇవే..

పలు పథకాలకు డిసెంబర్ 31తో గడువు ముగిసిన సంగతి తెలిసిందే. అయితే, కొన్ని స్కీమ్స్, కొత్త రూల్స్ సంబంధించి డిసెంబర్ గడువు పొడిగించారు. మరి ఆ ముఖ్యమైన అంశాలు ఏంటి అనేది ఇప్పుడే తెలుసుకోండి. లేదంటే నష్టపోవాల్సి వస్తుంది. లిస్ట్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే అమృత్ కలశ్ స్కీమ్ ఉంది. ఆర్థిక అంశాలను ప్రభావితం చేసే కొన్ని స్కీమ్స్, కొత్త నిబంధనల అమలుకు సంబంధించి డిసెంబర్ 31, 2023 తో డెడ్‌లైన్ ఉన్న సంగతి తెలిసిందే. అందాలో కొన్నింటి గడువు తీరిపోగా.. మరికొన్నింటి గడువును పొడింగించారు. ఈ గడువు పెంపు అంశం చాలా మందికి తెలియకపోవచ్చు. ఆ స్కీమ్ డెడ్ లైన్ ముగిసింది కదా అని వాటి ప్రయోజనాల్ని అందుకోలేక పోయే ప్రమాదం ఉంది. మరి ఈ డిసెంబర్ 31 తో ముగియాల్సిన గడువును పొడిగించిన 3 ముఖ్యమైన పథకాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ఎస్‌బీఐ అమృత్ కలశ్ ఎఫ్‌డీ స్కీమ్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గరిష్ట వడ్డీ ఆఫర్ చేస్తూ తీసుకొచ్చిన స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ అమృత్ కలశ్ గడువును మరోసారి పొడిగించారు. డిసెంబర్ 31 తో ఈ గడువు ముగియాల్సి ఉండగా దానిని 2024, మార్చి 31 వరకు పెంచింది ఎస్‌బీఐ. 400 రోజుల టెన్యూర్ కలిగిన ఈ స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం ద్వారా జనరల్ కస్టమర్లకు 7. 1 శాతం వడ్డీ ఇస్తోంది. అలాగే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7. 6 శాతంగా ఉంది.

డీమ్యాట్ ఖాతా నామినేషన్ గడువు.. మ్యూచువల్ ఫండ్స్ ఖాతాదారులు, డీమ్యాట్ ఖాతా ఉన్న వారు తప్పనిసరిగా నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ గడువు డిసెంబర్ 31 వరకే ఉండేది. దానిని పొడిగిస్తూ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ గత బుధవారమే ప్రకటన చేసింది. 2024, జూన్ 30 వరకు ఈ గడువును పొడిగించింది. ఈ గడువు వరకు నామినీ యాడ్ చేయవచ్చు. లేదంటే నామినీ యాడ్ చేయాల్సిన అవసరం లేదనే డిక్లరేషన్ ఇచ్చేందుకు అవకాశం ఉంది.

ఆధార్ కార్డు ఫ్రీ అప్డేట్.. ఆధార్ కార్డులో పేరు, చిరునామా, డేట్ ఆఫ్ బర్త్ వంటి వివరాలను ఉచితంగా ఆన్ లైన్ ద్వారానే మార్చుకోవచ్చు. ఎలాంటి ఫీ చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ గడువు డిసెంబర్ లోనే ముగియగా.. దానిని మరోసారి పెడిగించింది యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా. మార్చి 14, 2025 వరకు ఇప్పుడు ఆధార్ కార్డులోని వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకునేందుకు అవకాశం ఉంది.

అదరగొట్టిన రూ.7 షేరు.. 1400 శాతం లాభం..

టెక్స్‌టైల్ రంగానికి చెందిన ఓ పెన్నీ స్టాక్ అదరగొట్టింది. తమ ఇన్వెస్టర్లకు మూడేళ్లలోనే ఏకంగా 1400 శాతం లాభాలు అందించింది. ఇప్పుడు ఒక షేరు ఉన్న వారికి మరో షేరు ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఆ కంపెనీ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి.. స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన ఇంటిగ్రా ఎస్సెన్షియా లిమిటెడ్ కంపెనీ స్టాక్ అదరగొడుతోంది. తాజాగా తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. నవంబర్ 27న జరిగిన కంపెనీ బోర్డు డైరెక్టర్ల సమావేశంలోబోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలిపింది. ఒక ఈక్విటీ షేర్ ను కలిగి ఉన్న వారికి అదనంగా మరొక షేరు బోనస్ గా ఇవ్వనుంది. ఈ బోనస్ షేర్ జారీకి సంబంధించిన రికార్డు తేదీని జనవరి 11, 2024 గా కంపెనీ ప్రకటించింది. మరోవైపు ఈ షేర్ గత మూడేళ్ళలో ఏకంగా 1400 శాతం పెరిగింది. మల్టీ బ్యాగర్ రిటర్న్స్ అందించింది. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. తమ వాటాదారులకు 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు జారీ చేయడానికి బోర్డు సిఫార్స్ చేసింది. అంటే రికార్డు తేదీ నాటికి రూ. 5 ముఖ విలువ కలిగిన ఒక ఈక్విటీ షేర్ తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్నవారికి అదనంగా రూ. 5 ఫేస్ వ్యాల్యూ కలిగిన మరో షేర్ బోనస్ గా లభిస్తుందని కంపెనీ పేర్కొంది. ఈ రికార్డు తేదీని జనవరి 11, 2024 గా వెల్లడించింది. అలాగే ఈ బోనస్ షేర్ల జారీకి సంబంధించి డిసెంబర్ 29, 2023 న వాటాదారుల ఆమోదం పొందిందని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ లో తెలిపింది. కంపెనీ షేర్ అవుట్ లుక్ చూసుకుంటే.. ఈ రోజు జనవరి 1, 2024 రోజ ట్రేడింగ్ సెషన్ లో ఇంటిగ్రా ఎస్సెన్షియా లిమిటెడ్ షేరు సుమారు 4.29 శాతం లాభపడి రూ. 7.30 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 8.80 వద్ద ఉండగా.. 52 వారాల కనిష్ట ధర రూ. 5.30 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు సుమారు 15 శాతం లాభపడింది. అలాగే గత నెల రోజుల్లో చూసుకుంటే సుమారు 10 శాతం రిటర్న్స్ ఇచ్చింది. అదే విధంగా గత మూడు నెలల్లో సుమారు 13 శాతం పెరగగా.. గత ఏడాది కాలంలో సుమారు 5 శాతం లాభాన్ని ఇచ్చింది. ఇక గత మూడేళ్ల కాలంలో ఏకంగా 1400 శాతం పెరిగింది. ఐదు సంవత్సరాలలో 1076 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ సుమారు రూ. 320 కోట్లుగా ఉంది. మూడేళ్ల క్రితం ఇందులో రూ. 1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే ఇప్పుడు వాటి విలువ రూ.15 లక్షల పైన ఉంటుంది.

కేంద్రం న్యూ ఇయర్ గిఫ్ట్.. తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర ధర..

కొత్త ఏడాది తొలి రోజు గుడ్‌న్యూస్ అందించింది కేంద్ర ప్రభుత్వం. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో లక్షల మందికి లబ్ది చేకూరనుంది. మరి ఏ ప్రాంతంలో గ్యాస్ రేట్లు ఇవాళ ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం. వంట గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వ నూతన సంవత్సరం కానుక అందించింది. తాజాగా ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర ధరలను తగ్గిస్తున్నట్లు ఆయిల మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. అయితే, ఈ తగ్గింపు కొందరికి మాత్రమే వర్తించనుంది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రస్తుతం 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ రేట్లను మాత్రమే అది కూడా మూడు మెట్రోపాలిటన్ నగరాల్లో మాత్రమే తగ్గించాయి. తాజాగా 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర ఒక్కోదానిపై రూ. 5 వరకు తగ్గించింది. ఈ మూడు నగరాలతో పాటు హైదరాబాద్ లో ఇవాళ గ్యాస్ సిలిండర్ రేట్లు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం.

దేశ రాజధాని ఢిల్లీలో కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను స్వల్పంగా తగ్గించింది కేంద్రం. ఇప్పటి వరకు రూ. 1757 ఉన్న ధరను రూ. 2.50 తగ్గించి రూ. 1755.50కి తగ్గించింది.

ఇగ దేశ ఆర్థిక రాజధాని ముంబైలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ రేట్లు 1710 నుంచి రూ. 1708.50కి తగ్గాయి. ఇక చెన్నైలో 19 కిలోల గ్యాస్ సిలిండర్ రేట్లు రూ.5 వరకు తగ్గాయి. ఇప్పటి వరకు రూ. 1929గా ఉన్న సిలిండర్ రేటు రూ. 1924కు తగ్గింది. మరోవైపు.. కోల్‌కతాలో సిలిండర్ ధర కాస్త పెరిగింది. ఇప్పటి వరకు రూ. 1868.50 ఉన్న సిలిండర్ రేటు మరో 50 పైసలు పెరిగి రూ. 1869కి చేరింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ధరలు వేరు వేరుగా ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఎందుకంటే స్థానిక ట్యాక్సులు ధరలపై ప్రభావం చూపిస్తాయి. అలాగే గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు చమురు మార్కెటింగ్ సంస్థలు. ఈ క్రమంలో హైదరాబాద్ లో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర 2002 వద్ద ఉంది. ఇక 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ రేటు ప్రస్తుతం రూ. 955 వద్ద స్థిరంగా ఉంది. ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా ఇదే రేటు ఉంటుంది.

లోన్ కట్టలేనివారికి ఆర్‌బీఐ గుడ్‌న్యూస్..

బ్యాంకుల్లో లోన్ తీసుకుని వివిధ కారణాలతో సరైన సమయానికి చెల్లించలేక పోతున్న వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీ ఉపశమనం కల్పించింది. కొత్త పెనాల్టీ ఛార్జీల నిబంధనల అమలును వాయిదా వేసింది. మరో మూడు నెలల పాటు సమయం ఇచ్చింది. ఆ వివరాలేంటో తెలుసుకుందాం. బ్యాంకుల్లో హోమ్ లోన్, పర్సనల్ లోన్ వంటి వివిధ రకాల లోన్స్ తీసుకున్నవారికి భారీ ఉపశమనం కల్పించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. వివిధ కారణాలతో సరైన సమయానికి లోన్ తిరిగి చెల్లించలేక డీఫాల్ట్‌గా మారిన వారిపై కొత్త పెనాల్టీ ఛార్జీల నిబంధనల అమలును వాయిదా వేసింది. జనవరి 1, 2024 నుంచి ఈ కొత్త రూల్స్ అమలులోకి రావాల్సి ఉన్నప్పటికీ దానిని ఏప్రిల్ 1, 2024 వరకు వాయిదా వేసింది. ఈ గడువు కొత్తగా లోన్ తీసుకునే వారికి వర్తిస్తుంది. అదే ఇప్పటికే బ్యాంకుల్లో లోన్ తీసుకున్న వారికి మాత్రం కొత్త పెనాల్టీ రూల్స్ అనేవి జూన్ 30, 2024 నుంచి అమలులోకి వస్తాయి. అంటే మరో మూడు నెలల సమయం ఉంటుంది. ఈ మేరకు గత శుక్రవారమే నోటిఫికేషన్ జారీ చేసింది ఆర్‌బీఐ. రుణాలు తీసుకున్నవారు సమయానికి చెల్లించలేక డీఫాల్ట్ గా మారినప్పుడు బ్యాంకులు పెనాల్టీ వడ్డీ రేట్లు విధించకుండా ఈ కొత్త నిర్ణయం ఉపయోగపడుతుంది. అంటే లోన్ చెల్లించలేని వారికి అదనపు వడ్డీ భారం మరో మూడు నెలల పాటు ఉండదు. 'మరో మూడు నెలల పాటు కొత్త నిబంధనల అమలును వాయిదా వేస్తున్నాం. ఏప్రిల్ 1, 2025 నుంచి తీసుకునే కొత్త లోన్స్ కి మాత్రమే ఈ రూల్స్ అమలు చేయాలి. ఇప్పటికే తీసుకున్న లోన్ల విషయంలో.. ఈ కొత్త నిబంధనలు అనే వచ్చే సమీక్షా సమావేశం వరకు వాయిదా వేస్తున్నాం. అయితే, అది జూన్ 30 లోపే ఉంటుంది.' అని ఆర్‌బీఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత ఏడాది ఆగస్టు 18, 2023 న ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం.. లోన్ చెల్లించలేని వారిపై విధించే ఛార్జీలను పెనాల్టీ ఛార్జీలు అంటారు. అయితే, అది వడ్డీ రూపంలో ఉండకూడదు, పెనాల్టీగానే ఉండాలి. పెనాల్టీ ఛార్జీలపైన మళ్లీ వడ్డీ లెక్కించకూడదు. అలాగే పెనాల్టీ ఛార్జీలు అనేవి ఒక నిర్దిష్ట లోన్ కేటగిరీలోని వివక్ష చూపకుండా జరిమానా ఛార్జీల పరిమాణం సహేతుకమైనదిగా ఉండాలి. మరోవైపు.. వ్యాపారేతర రుణాలను వ్యక్తులకు మంజూరు చేసినప్పుడు సంస్థలతో పోలిస్తే వారిపై విధించే ఛార్జీలు తక్కువగా ఉండాలి.

అమెరికా, దక్షిణ కొరియాలకు కిమ్ వార్నింగ్

దాదాపు రెండేళ్లుగా రష్యా– ఉక్రెయిన్ దేశాల మధ్య భీకర యుద్ధం జరుగుతుంది. ఇంకోవైపు, గతేడాది అక్టోబరు నుంచి హమాస్ మిలిటెం ట్‌లు–ఇజ్రాయెల్ సేనల మధ్య కూడా భీకర పోరాటం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలోనే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ కూడా యుద్ధంపై ప్రకటన చేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. దీంతో మూడో ప్రపంచ యుద్ధం అనివార్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే ప్రపంచం తీవ్ర సంక్షోభంతో కొట్టిమిట్టాడుతుండగా.. యుద్ధాల వల్ల మరింత దిగజారిపోతోంది. దక్షిణ కొరియా, దాని మిత్రదేశం అమెరికాతో యుద్ధానికి సిద్ధంగా ఉండాలని సైన్యానికి ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పిలుపునిచ్చారు. ఇకపై పొరుగు దేశంతో ఎటువంటి సయోధ్య, పునరేకీకరణ ప్రయత్నాలు ఉండబోవని ఉద్ఘాటించారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత దారుణంగా పతనమయ్యాయని, శత్రుదేశాల మాదిరిగా మారాయని కిమ్ వ్యాఖ్యానించినట్టు ఉత్తర కొరియా అధికారిక మీడియా కేసీఎన్ఏ వెల్లడించింది. ముఖ్యంగా అమెరికా రూపంలో వచ్చే ముప్పును పసిగట్టి ఉండాలని సైన్యాలకు ఆయన సూచించారు. ఒకవేళ యుద్ధానికి దిగితే వాటిని నాశనం చేయడానికి సిద్ధం కావాలని అన్నారు. కొత్త ఏడాదిని పురస్కరించుకుని సైనిక కమాండర్లతో నిర్వహించిన సమావేశంలో కిమ్ జోంగ్ ఉన్ మాట్లాడుతూ.. 'వాస్తవాన్ని గుర్తించి దక్షిణ కొరియాతో మన సంబంధాలపై స్పష్టతనివ్వాల్సిన సమయం వచ్చింది. ఒక వేళ అమెరికా, ద.కొరియాలు యుద్ధానికి ప్రయ త్నిస్తే.. మన దగ్గర ఉన్న అణ్వాయుధాలను కూడా వినియోగానికి వెనుకాడబోం. మనల్ని ప్రధాన శత్రువుగా ప్రకటించి.. మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు అవకాశం కోసం చూస్తున్న వారితో ఎటువంటి సంబంధాలు కొనసాగించం' అని స్పష్టం చేశారు. 2024 విధాన ఎజెండాను నిర్ణయించడానికి నిర్వహించిన ఈ సమావేశంలో ఉత్తర కొరియా అధినేత.. అమెరికా వివిధ మార్గాల్లో ముప్పును కలిగిస్తోందరని ఆరోపిం చారు. సాయుధ పోరాటాన్ని ప్రస్తావిస్తూ.. అనుకోని సంఘటన సంభవించినప్పుడు అణు బలగాలతో సహా. అన్ని భౌతిక మార్గాలను సమీకరించే దక్షిణ కొరియా మొత్తం భూభాగాన్ని అణచివేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ సోమవారం మాట్లాడుతూ.. ప్యాంగ్‌యాంగ్ కవ్వింపులను కట్టడి చేయడానికి 2024 మొదటి అర్ధభాగంలో అమెరికాతో కలిసి ఉమ్మడి నిరోధక వ్యవస్థను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఇది ఏదైనా ఉత్తర కొరియా అణు, క్షిపణి ముప్పును ప్రాథమికంగా అడ్డుకుంటుందని యూన్ తన నూతన సంవత్సర దినోత్సవ ప్రసంగంలో అన్నారు. కాగా, 1953లో సైనిక ఘర్షణ తర్వాత కొరియా ద్వీపకల్పం ఉత్తర, దక్షిణ కొరియాలుగా విడిపోయింది. కానీ, అప్పట్లో యుద్ధ విరమణ ప్రకటన చేయలేదు. దీంతో సాంకేతికంగా రెండు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇరు దేశాలు ఎప్పటికైనా విలీనం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నా.. అది నెరవేరడం అసాధ్యంగా మారింది. కిమ్ అధికారం చేపట్టాక.. ఇవి పతాక స్థాయికి చేరాయి.

కిమ్ తాజా ప్రకటనతో పునరేకీకరణ అసాధ్యమని తేలిపోయింది. భవిష్యత్తులో దక్షిణ కొరియా శాంతి ప్రతిపాదనలు చేసినా.. ప్యాంగ్‌యాంగ్ వాటిని తిరస్కరించడం ఖాయం. ఇది ఆసియాలో ఘర్షణలకు దారితీసే ప్రమాదం ఉంది. గత వారం కిమ్ జోంగ్ ఉన్ దేశంలోని ఆయుధ తయారీదారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అమెరికాతో ఎలాంటి ఘర్షణ తలెత్తినా.. తట్టుకొనేలా ఆయుధ తయారీని వేగవంతం చేయాలని సూచించినట్టు కేసీఎన్ఏ వెల్లడించింది. అమెరికా కారణంగా కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు పెరిగిపోయాయని ఆరోపించింది. 2023లో ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. దేశ హోదాను రాజ్యాంగంలో అణుశక్తిగా పొందుపరిచింది. అత్యంత అధునాతన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించింది. అంతకు ముందు 2022లో తనను తాను తిరుగులేని అణుశక్తిగా ప్రకటించుకుంది. తన అణ్వాయుధ కార్యక్రమాన్ని ఎప్పటికీ వదులుకోదని పదేపదే నొక్కిచెప్పిన కిమ్.. పాలనలో తన మనుగడకు అవసరమైనదిగా స్పష్టం చేశారు.

సునామీ హెచ్చరికలు జారీ

మహా సముద్రంలోని భూకంపాల జోన్‌లో ఉన్న ఇండోనేషియాలో ఆదివారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. ఇది రిక్టర్ స్కేల్‌పై 6.1 తీవ్రతగా నమోదయ్యింది. అయితే, దీనికంటే అతి శక్తివంతమైన భూకంపం జపాన్‌లో చోటుచేసుకుంది. 24 గంటల వ్యవధిలో సంభవించిన ఈ భూకంపం వల్ల జపాన్‌కు సునామీ ముప్పు ఉన్నట్టు నిపుణులు హెచ్చరికలు చేశారు. ముఖ్యమంగా పశ్చిమ తీరంలోని నగరాలకు ప్రమాదం పొంచి ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జపాన్‌లో కొత్త ఏడాది మొదటి రోజున భారీ భూకంపం సంభవించింది. ఉత్తర మధ్య జపాన్‌లో రిక్టర్ స్కేల్2పై సోమవారం 7.6 తీవ్రతతో భూకంపం చోటుచేసుకున్నట్టు ఆ దేశ అధికారిక మీడియా ఎన్‌హెచ్‌కే వెల్లడించింది. భూకంపంతో పశ్చిమ తీరానికి జపాన్ వాతావరణ విభాగం సునామీ హెచ్చరికలు జారీచేసింది. జపాన్ వాతావరణ సంస్థ పశ్చిమ తీర ప్రాంతాలైన ఇషికావా, నీగాటా, టొయామా ప్రిఫెక్చర్లకు సునామీ ముప్పు ఉందని హెచ్చరిం చింది. ఇషికావా ప్రిఫెక్చర్‌లోని నోటోలో సముద్రపు అలలు 5 మీటర్ల ఎత్తుకు చేరుకుంటాయని వాతావరణ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇషికావా ప్రిఫెక్చర్‌లోని వాజిమా నగరం తీరంపై సునామీ ప్రభావం ఇప్పటికే మొదలైందని, అలలు ఒక మీటరుకు పైగా ఎగిసిపడుతున్నాయని ఎన్‌హెచ్‌కే నివేదించింది. భూకంపం తర్వాత హొకురికు అణు విద్యుత్ కేంద్రంలో భద్రత, సమగ్రతను నిర్ధారించడానికి అధికారులు తనిఖీలను నిర్వహిస్తోంది. కాగా, 2011 మార్చిలో సంభవించిన భూకంపం కారణంగా పుకిషిమా దైచీలోని అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం సంభవించింది. రియాక్టర్లు వేడెక్కి అణుధార్మికత ప్రమాదకర స్థాయికి చేరడంతో ప్లాంట్‌ను అతికష్టంతో మూసివేయాల్సి వచ్చింది.

కాగా, తాజా భూకంప వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం గురించి ఇంకా ఎటువంటి నివేదికలు అందలేదు. భూకంప కేంద్రం సహా మిగతా వివరాలపై అధికారులు ఎటువంటి ప్రకటన చేయలేదు. మరోవైపు, ఇండోనేషియాలో భూకంపం సంభవించిన 24 గంటల్లోనే ఈ భూకంపం చోటుచేసుకుంది. ఆదివారం ఇండోనేషియా పపువా ప్రావిన్సుల రాజధాని జయపురాలోని ఉప జిల్లా అబేపురాకు ఈశా న్యంగా 162 కిలోమీటర్ల దూరంలో రిక్టర్ స్కేలుపై 6.5 తీవ్రతతో భూకంపం సంభవించి నట్టు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. భూకంప కేంద్రరో 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్టు గుర్తించారు. ఈ భూకంపం వల్ల ఎలాంటి సునామీ ప్రమాదం లేదని ఇండోనేషి యాలోని వాతావరణ కేంద్రం జియోఫిజికల్ ఏజెన్సీ తెలిపింది. కానీ, భూకంపం భూమిలో కేంద్రీకృతమై ఉన్నందున మరోసారి భూకంపం సంభవించే అవకాశం ఉందని జియోఫిజికల్ ఏజెన్సీ హెచ్చరికలు చేసింది. హెచ్చరించిన టుగానే మర్నాడు జపాన్‌లో భూకంపం సంభవించింది. ఈ భూకంప సంఘటన మార్చి 11, 2011న ఈశాన్య జపాన్‌ను తాకిన వినాశకరమైన భూకంపం.. సునామీని గుర్తుచేస్తుంది.

ఫుకుషిమాలో విస్తృతమైన విధ్వంసం, అణు విధ్వంసానికి దారితీసింది. ఆ విపత్తు చేదు జ్ఞాపకం ఇప్పటికీ చాలా మంది కళ్లముందు మెదలాడుతోంది.

తక్షణ ప్రతిస్పందన ఆవశ్యకతను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తుంది. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే.. నివాసితులు అధికారిక మార్గాల ద్వారా సమాచారం ఇవ్వాలని, అధికారులు జారీ చేసిన ఏవైనా భద్రతా సూచనలకు కట్టుబడి ఉండాలని సూచించారు

హౌతీ రెబల్స్‌కు ఎదురుదెబ్బ..

గాజాపై ఇజ్రాయేల్ సైన్యం దాడులను కొనసాగిస్తుండటంతో హమాస్‌కు మద్దతుగా యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్.. ఇరాన్ సరిహద్దులు, ఎర్ర సముద్రంలో రెచ్చిపోతు న్నారు. ఇజ్రాయేల్‌కు చెందిన నౌకలు, ఆ దేశానికి మద్దతుగా నిలిచిన వారి ఓడలను టార్గెట్ చేస్తున్నారు. తాజాగా, రెండు రోజుల కిందట డెన్మార్ నౌకపై క్షిపణి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నౌకకు ఎటువంటి నష్టం జరగలేదు. కానీ, మళ్లీ ఆదివారం తెల్లవారుజామున నౌక హైజాక్‌కు ప్రయత్నించి విఫలమైనట్టు అధికారులు తెలిపారు.

గత కొద్ది రోజులుగా ఎర్రసముద్రంలో రవాణా నౌకలపై దాడులకు పాల్పడుతోన్న హౌతీ రెబల్స్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా నౌకాదళం జరిపిన హెలికాప్టర్ల దాడిలో 10 మంది హౌతీలు హతమయ్యారు. డెన్మార్క్ షిప్పింగ్ కార్పొరేషన్ మెర్స్ హంగ్‌జౌ వాణిజ్య నౌకను ఆదివారం హౌతీ రెబల్స్ హైజాక్ చేయడానికి ప్రయత్నించి, లో నాలుగు బోట్లలో దానికి సమీపంగా చేరుకున్నారు. ఈ క్రమంలో నౌక సిబ్బంది పంపిన సందేశాలతో అప్రమత్తమైన అమెరికా నేవీ.. హెలికాప్టర్లను రంగంలోకి దింపింది. బోట్లపై కాల్పులు జరిపి మూడింటిని ముంచేశారు. నాలుగోది అక్కడ నుంచి తప్పించుకొని వెళ్లిపోయింది.

స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటలకు జరిగిన ఈ ఘటనలో 10 మంది హౌతీలు హతమయ్యా రు. కాగా, ఈ సంఘటన తర్వాత ఓ ప్రకటన విడుదల చేసిన మెర్స్ సంస్థ.. ఎర్ర సముద్రం లో 48 గంటల పాటు తమ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇక, శనివారం కూడా మెర్స్ రవాణా నౌకపై హౌతీలు క్షిపణులను ప్రయో గించారని.. వాటిని తాము తిప్పికొట్టామని, మళ్లీ ఆదివారం చిన్న బోట్లతో దాడికి ప్రయత్నించారని అమెరికా వెల్లడించి ంది. కాగా, ఈ ఘటనపై హౌతీ రెబల్స్ గ్రూప్ తీవ్రంగా స్పందించింది. ఎర్రసముద్రంలో అమెరికా సహా ఏ దేశం జోక్యం చేసుకున్నా పరిణామాలు దారుణంగా ఉంటాయని హెచ్చరించింది. నౌక సిబ్బంది హెచ్చరికలను పట్టించుకోకపోవడంతో తమ బృందం దాడికి పాల్పడిందని హౌతీల ప్రతినిధి తెలిపారు. తమ పడవలపై అమెరికా దళాలు ఎర్ర సముద్రంలో దాడి చేయడంతో 10 మంది చనిపోయారని ఆయన చెప్పారు. మరోవైపు, గాజాపై ఇజ్రాయేల్ దాడుల పరంపర కొనసాగుతుంది. గడిచిన 24 గంటల్లో 100 మంది మృతి చెందారని, 286 మంది గాయాలయ్యాయని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. గాజాపై తాము చేస్తున్న యుద్ధం ఇప్పట్లో ఆగదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేశారు. గతేడాది అక్టోబరు 7న హమాస్ జరిపిన మారణహోమానికి ప్రతీకారంగా ఇజ్రాయేల్ దాదాపు 3 నెలల నుంచి భీకర దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో సుమారు 22 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. హమాస్‌కు మద్దతుగా యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్.. గత నవంబరు నుంచి ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడ్డుతున్నారు. దీంతో ప్రధాన షిప్పింగ్ కంపెనీలను సూయజ్ కెనాల్ ద్వారా కాకుండా ఆఫ్రికా కేప్ ఆఫ్ గుడ్ హోప్ చుట్టూ సుదీర్ఘమైన, ఖరీదైన మార్గాన్ని ఎంచుకుంటున్నాయి. ఎర్ర సముద్రం సూయజ్ కెనాల్‌ను ఉపయోగించే నౌకలకు ప్రవేశ స్థానం. ఇది ప్రపంచ వాణిజ్యంలో 12%ని నిర్వహిస్తుంది. ఆసియా, ఐరోపా మధ్య వస్తువుల తరలింపుకు ముఖ్యమైనది.

అంకాపూర్ అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?



డిటిసిపి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యం

జరిమానాలు విధిస్తామని చెప్పి అధికారులు సైలెంట్

ఆర్మూర్, డిసెంబర్ 27 (జనంసాక్షి)

అనుమతికి విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలపై కనీస చర్యలు తీసుకోకుండా అధికారులు వెనకడుగు వేస్తున్నారు. డిటిసిపి అనుమతులు లేకుండా ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామంలో ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. అంకాపూర్ జాతీయ ప్రధాన రహదారికి ప్రక్కనే అనుమతి విరుద్ధ నిర్మాణాలు వెలిశాయి. గ్రామపంచాయతీ నుండి అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణం చేపట్టడం వల్ల ప్రభుత్వం ఆదాయానికి తీవ్రంగా నష్టం వాటిల్లింది. అయినప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదు. గ్రామపంచాయతీ కార్యదర్శి అనుమతి విరుద్ధ నిర్మాణానికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు.

ఈ నిర్మాణాలపై అధికారులు మౌనమేల

అంకాపూర్ జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన ఇంటి నిర్మాణానికి పర్మిషన్ తీసుకుని వ్యాపారాల కోసం నిర్మాణాలు చేపట్టారు. అనుమతికి విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలకు ఇంచార్జీ డిపిఓ శివకృష్ణ, క్రింది స్థాయి అధికారులు జరిమానలు విధిస్తామని చెప్పి సైలెంట్ అయ్యారు. భవన నిర్మాణాలకు కొలతలు నిర్వహించి కొలతల ఆధారంగా కమర్షియల్ నిర్మాణానికి భారీ జరిమానా తప్పదని చెప్పారు. అనుమతి విరుద్ధ నిర్మాణాలను స్వయంగా పరిశీలించి జరిమానలు విధిస్తామని అధికారులు తెలిపారు. అంకాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సదరు యజమానికి నోటీసులు జారీ చేశామని, మరోమారు జరిమానా విధించామని, జరిమానా ఎంత విధించామనేది బయటకు చెప్పలేమని చెప్పి తప్పించుకుం టున్నారు. ఆర్మూర్ మండల ఎంపీఓ పై విషయనుసారాన్ని ప్రస్తావించగా జరిమానా విధించలేమని తప్పకుండా జరిమానా విధిస్తామని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు.

కాగా సదరు నిర్మాణాలపై అధికారుల మౌనం ఎందు కని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇట్టి అనుమతి విరుద్ధ నిర్మాణాలపై మరి చర్యలు ఎవరు తీసుకోవాలన్నది

అధికారులే ఆలోచన చేయాలి. జరిమానా ఎంత విధించాలో బయటకు చెప్పలేని స్థితిలో అధికారులు ఉన్నారా ప్రజల్లో ఆలోచన మొదలవుతుంది. ఇకనైనా అనుమతి విరుద్ధ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆలయ గోవులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

–కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (జనంసాక్షి)

వేములవాడ రాజన్నాలయానికి భక్తులు సమర్పించే నిజకోడేలను గోశాలలో ఆలయ అధికారులు సంరక్షిస్తుంటారు. ఆలయ గోవులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ఆలయ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోశాల ఆవరణ, అక్కడ చేపడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గోశాలలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సివిల్ పనులను నిర్దేశిత గడువులోగా చేయాలన్నారు. గోవుల సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, దాణా ఇతర విషయాల్లో జాగ్రత్త వహించాలన్నారు. అయన వెంట జిల్లా పశు సంవర్ధక అధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఈఈ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు సంరక్షణ చట్టం

పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు.

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 27 (జనం సాక్షి) :

ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ, బోతు మండలాలలో ఉన్న పట్టు బద్రులను ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కలిసి మద్దతు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా యాదగిరి శేఖర్ రావు పట్టభద్రులతో మాట్లాడుతూ... ప్రైవేట్ పాఠశాలలకు సంరక్షణ చట్టం అవసరం ఉందని దీనికోసం 2018 లోనే రౌండ్

టేబుల్ సమావేశం నిర్వహించి, ప్రైవేట్ బిల్లు పెట్టించామని తదనంతరం వచ్చిన గవర్నమెంట్ దానిని పట్టించుకోక మరుగున పడేసిందని ప్రశ్నించే గొంతుకను మండలికి పంపిస్తే తిరిగి ప్రైవేటు బిల్లుకై కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనములు కై కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు. జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తానని, ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజా సమస్యల కొరకు ప్రజాసేవకై పని చేస్తున్నానని, పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ట్రస్మ అధ్యక్షులు పురుషోత్తం, ప్రైవేట్ పాఠశాలల యజమానులు అనిల్, ప్రశాంత్, వెంకటరెడ్డి, గణేష్ ,రాకేష్, ధర్మన్న అనురాగ్ రెడ్డి, కపిల్ రెడ్డి, శైలజా రెడ్డి, ట్రస్మా బాధ్యులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో మన్మోహన్ సింగ్‌కి ఘన నివాళి

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 27 (జనం సాక్షి) :

మన్మోహన్ సింగ్ భారతదేశానికి చేసిన సేవలు చాలా విశిష్టమైనవని, చారిత్రాత్మక మైనవని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటు వంటి మన్మోహన్ సింగ్ సంస్మరణ సభకు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మనోహన్ సింగ్ భారత దేశ దశ – దిశ మార్చారని, ఇతర దేశాలకు దీటుగా భారతదేశాన్ని అభివృద్ధి పథాన పయనిం పచేశారని, నేడు మన దేశానికి ఎంతో గౌరవాన్ని చేకూర్చారని చెప్పారు. పలు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో విద్యావేత్తగా, సౌమ్యుడిగా, దౌత్య వేత్తగా ఖ్యాతి గడించారని ఎన్నో సంస్కరణలకు ఆధ్యుడు మన్మోహన్ సింగ్ అని చెప్పడంలో ఎటువంటి అతియోశక్తి లేదు. వారి ఆధ్వర్యంలోనే మన తెలంగాణ రాష్ట్రం సాధించిందని, పలు మార్పులు తీసుకువచ్చి ప్రజల హృదయాలు చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థల సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.

సూడాన్ దేశంలో హడలెస్తున్న కరువు

సూడాన్ ఇటీవలి చరిత్రలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆకలి సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది. సుదీర్ఘమైన కరువుతో అల్లాడుతుంది. మానవతా సహాయం లేకుంటే వందల, వేల మంది ఆకలితో మరణించవచ్చు. ముగ్గురు పిల్లలలో ఒకారు తీవ్రమైన పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారు. "కరువు మానవ బాధ యొక్క అత్యంత తీవ్రమైన వ్యక్తీకరణ. ఇది మనుగడకు అవసరమైన వ్యవస్థలు, వనరుల వినాశకరమైన పతనాన్ని సూచిస్తుంది" అని ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపిసి) తాజా నివేదిక పేర్కొంది. ఐపిసి కరువు సమీక్షా కమిటీ తాజా నివేదిక సూడాన్ లో కనీసం ఐదు ప్రదేశాలలో కరువు పరిస్థితులు ఉన్నాయని సూచిస్తున్నాయి. వీటిలో ఉత్తర డార్ఫూర్ లోని స్థానభ్రంశం శిబిరాలు, దక్షిణ కోర్డోఫాన్ లోని పశ్చిమ నుబా పర్వతాలు ఉన్నాయి. రాబోయే నెలల్లో మరో ఐదు ప్రాంతాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని గుర్తించారు. ఇది కేవలం ఆహారం లేకపోవడం మాత్రమే కాదు, ఆరోగ్యం, జీవనోపాధి, సామాజిక నిర్మాణాలను తీవ్రంగా విచ్ఛిన్నం చేస్తుంది. మొత్తం సమాజాలను నిరాశా నిస్పృహలో ఉంచుతుంది. భద్రతా పరిస్థితులు అనుమతించిన ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం వ్యవసాయానికి మద్దతు ఇచ్చినప్పటికీ, కొనసాగుతున్న సంఘర్షణ వ్యవసాయ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగించింది. రైతులు పొలాలను విడిచిపెట్టాల్సి వచ్చిందని, పంటలను కొల్లగొట్టారని లేదా నాశనం చేశారని నివేదిక తెలిపింది. నిర్వాసిత కుటుంబాలు, ముఖ్యంగా జనావాసాలు, ప్రభుత్వ భవనాలలో ఉన్నవారు పంట యొక్క ప్రయోజనాలకు దూరంగా ఉన్నారు.

క్షీణిస్తున్న ఆహార భద్రత:

ఐపిసి ఫేజ్ 4 (ఎమర్జెన్సీ) లో 81 లక్షల మంది, ఫేజ్ 5 (విపత్తు) లో 6,38,000 మంది ఉన్నారు. ఫేజ్ 3 (సంక్షోభం) లో 1.59 కోట్లకు పెరిగింది. ఐపిసి ఫేజ్ 3 క్లిష్టమైన ఆహార అంతరాలు లేదా సంక్షోభ వ్యూహాలపై ఆధారపడటం ద్వారా గుర్తించబడుతుంది. ఫేజ్ 4 తీవ్రమైన పోషకాహార లోపం లేదా అత్యవసర పరిస్థితిని ఎదుర్కునే స్థితిని కలిగి ఉంటుంది. ఫేజ్ 5 ఆకలి, మరణంతో పాటు తీవ్రమైన పోషకాహార లోపంతో కరువును సూచిస్తుంది. ఐపీసీ ప్రకారం దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఆహారం, పౌష్టికాహారం అందుబాటులో క్షీణిస్తుండటంతో సూడాన్ లో ఆహార భద్రత పరిస్థితి వేగంగా క్షీణించడంపై సెక్రటరీ జనరల్ ఆందోళన వ్యక్తం చేశారు.

దీనికి కారణం:

సూడాన్ దేశంలో ప్రస్తుత పరిస్థితికి కారణం అధికారం, పలుకుబడి కోసం ఇద్దరి వ్యక్తుల మధ్య ఆధిపత్య పోరు. వీరిలో ఒకరు సుడానీస్ మిలటరీ అధిపతి జనరల్ అబ్దెల్ ఫత్తా బుర్హాన్ కాగా మరొకరు ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్‌కు అధిపతిగా ఉన్న మహ్మద్ హమ్దాన్ దగాల. ఈ ఆధిపత్య పోరు ఏప్రిల్ 2023లో పెద్ద ఎత్తున సంఘర్షణగా మారి సూడాన్ పౌరులు తీవ్ర కరువు కోరల్లో చిక్కడానికి కారణమయింది. క్రూరమైన సంఘర్షణ కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి పారిపోయేలా చేసింది. జూన్ 2024 నాటికి స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య దాదాపు 1.2 కోట్లకు చేరుకుంది. ఈ సంఘర్షణ ఈ పరిస్థితులను మరింత తీవ్రతరం చేసింది. దాదాపు వీరి సంఖ్య సూడాన్ జనాభాలో (2.50 కోట్ల) సగానికి పైగా అవసరంలో ఉన్నారు. ఈ సంఘర్షణలో కనీసం 15,500 మంది మరణించారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. గత ఇరవై నెలల నుండి జరుగుతున్న విధ్వంసకర సంఘర్షణ, పెరుగుతున్న ప్రజల స్థానభ్రంశం, నిధులలో అంతరాయంతో పాటు మానవతా సహాయం అందుబాటుపై వీరి తీవ్రమైన ఆంక్షలు మూలంగా సూడాన్‌లోని పంట ఉత్పత్తి ప్రాంతాలైన డార్ఫర్, కోర్డోఫాన్, ఖార్టూమ్, అల్జజీరా ప్రాంతాలలో అత్యంత ఘోరమైన కరువు తాండవిస్తుంది. వ్యాపార మార్కెట్లు, మానవతా సహాయ గిడ్డంగులను దోపిడీ చేయడం ఆహార కొరతకు మరింత దోహదం చేసింది. సంఘర్షణ మూలంగా సూడాన్లో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది. ఊహే తీతమైన నిష్పత్తిలో ఆకలి సంక్షోభం ఉంది. సూడాన్ తీవ్ర స్థాయిలో ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ప్రతిరోజూ లక్షలాది ప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది ప్రజలకు తగినంత ఆహారం అందుబాటులో లేదు. వ్యవసాయోత్పత్తిపై ప్రభావం చూపుతోంది. వేలాది మంది రైతులు మరణిస్తున్నారు. ఆహార వ్యవస్థలు దిగజారాయి. ఆహార మార్కెట్లు ఖాళీగా ఉంటున్నాయి. అధిక ఆహార ధరలు, తక్కువ కొనుగోలు శక్తి మానవతా అవసరాలను పెంచుతున్నాయి. పంటలు పండించగల ప్రజల సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఇంధన ధర పెరుగుతోంది. దక్షిణ సూడాన్‌లో అవసరాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజల ఆదాయాలపై ప్రభావం చూపింది. సుడాన్ "బ్రెడ్‌బాస్కెట్", అల్ జాజిరా రాష్ట్రానికి సంఘర్షణ విస్తరించడం వలన ఐదు లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు.

సంక్షోభంలో సూడాన్ అగ్రస్థానం:

ప్రతి సంవత్సరం ప్రపంచ మానవతా సంక్షోభాల అవకాశాల్ని విశ్లేషించే అంతర్జాతీయ రెస్క్యూ కమిటీ " "ఎమర్జెన్సీ వాచ్ లిస్టు"లో సూడాన్ మొదటి స్థానంలో ఉంది. సూడాన్లో పెరుగుతున్న సంఘర్షణ, సామూహిక స్థానభ్రంశం, ఆర్థిక సంక్షోభం, ఆరోగ్య సంరక్షణ సేవల పతనం కారణంగా సూడాన్ అగ్రస్థానంలో నిలవడానికి కారణాలుగా ఉన్నాయి.

ప్రస్తుత పరిస్థితి:

ఈ సంఘర్షణసూడాన్ జనాభాలో దాదాపు పావు వంతు అంటే సుమారు 1.2 కోట్లకు పైగా ప్రజలను వారి ఇళ్ల నుండి తరిమివేసింది. సూడాన్ సంఘర్షణకు ముందే దీర్ఘకాలిక రాజకీయ అస్థిరత, ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా 1.58 కోట్ల మందికి మానవతా సహాయం అవసరమైంది. విపరీతమైన వాతావరణ షాక్‌లు, సామాజిక, రాజకీయ అశాంతి, పేదరికం, ఆకలి, పెరుగుతున్న ఆహార ధరల కారణంగా సుడాన్ ఇప్పటికే మానవతా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రస్తుతం ఇది ఆహార అభద్రతను మరింత తీవ్రతరం చేసింది. అంతర్జాతీయ మానవతా చట్టాలను కూడా దేశ నలుమూలల విస్మరిస్తూ జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భీకర పోరు కొనసాగిస్తున్నారు. పౌరులు అధిక సంఖ్యలో మరణించారు. అనేక మంది గాయపడ్డారు. లైంగిక హింస విపరీతంగా ఉంది. ఆరోగ్య సంరక్షణ, విద్యా సౌకర్యాలతో సహా అవసరమైన మౌలిక సదుపాయాలు శిథిలావస్థలో ఉన్నాయి. పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం సహా అత్యవసర సేవలు నిలిచిపోయిన నేపథ్యంలో కలరా వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి.

ఆందోళన వ్యక్తం చేసిన యుఎన్:

శరవేగంగా దిగజారుతున్న పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ " యుయన్ దాని భాగస్వాములు ఆహార సహాయం, ఇతర అవసరమైన మద్దతు కార్యక్రమాలను పెంచుతున్నారని" పేర్కొన్నారు. "కొనసాగుతున్న పోరాటం, సహాయక సామాగ్రి, సిబ్బంది కదలికలపై ఆంక్షలు కొనసాగుతుండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని" ఆయన ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. "మానవతా సహాయం, సిబ్బంది అవసరమైన చోటకు చేరుకోవడానికి వేగవంతమైన, సురక్షితమైన, ఆటంకం లేని స్థిరమైన ప్రాప్యతను సులభతరం చేయాలని సెక్రటరీ జనరల్ పార్టీలకు తన పిలుపును పునరుద్ఘాటించారు"

తక్షణమే యుద్ధ విరమణ అవసరం:

2025లో సూడాన్ సంక్షోభం, పొరుగు దేశాలపై దాని ప్రభావం మరింత పెరగకుండా నిరోధించడానికి, ప్రాణాలను కాపాడటానికి శత్రుత్వాన్ని తక్షణమే నిలిపివేయాల్సిన అవసరాన్ని గుటెరస్ నొక్కి చెప్పారు. శాశ్వత కాల్పుల విరమణ ద్వారా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి పార్టీలను దగ్గర చేయడానికి, మానవతా చర్యలకు నిధులను పెంచడానికి తక్షణ అంతర్జాతీయ మద్దతు, సహకారాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు. తక్షణమే యుద్ధ విరమణ చేస్తేనే సంక్షోభం తీవ్రతరం కాకుండా నిరోధించవచ్చని ఐపీసీ నివేదిక స్పష్టం చేసింది. ముఖ్యంగా సంఘర్షణ ప్రాంతాలలో సురక్షితమైన, అంతరాయం లేని స్థిరమైన మానవతా ప్రాప్యతను పునరుద్ధరించాలని, బహుళ రంగాల మానవతా సహాయాన్ని గణనీయంగా పెంచాలని పిలుపునిచ్చింది. అలాగే, తీవ్రమైన పోషకాహార లోపానికి చికిత్సను పెంచాలని, బలహీనమైన కుటుంబాలు తమను తాము నిలబెట్టుకోవడంలో సహాయపడటానికి ముఖ్యమైన వ్యవసాయ సహాయాన్ని అందించాలని, అలాగే ప్రతిస్పందన ప్రయత్నాలను మెరుగుపరచడానికి విశ్లేషించని ప్రాంతాల్లో ఆహార భద్రత, పోషకాహార సర్వేలను నిర్వహించాలని పిలుపునిచ్చింది.

జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

బిజెపిని బలోపేతం చేసే దిశగా పోలింగ్ బూత్ కమిటీలు

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 27 (జనం సాక్షి) :

భారతీయ జనతా పార్టీ ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పోలింగ్ బూత్ కమిటీల నిర్మాణం జరుగుతుందని, పోలింగ్ బూత్ పటిష్టత కోసం మరింత దృష్టి సారిస్తున్నామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , ఎన్నికల అధికారి కళ్లెం వాసుదేవ రెడ్డి అన్నారు. సంఘటన పర్వ్ 2024లో భాగంగా కరీంనగర్లోని సెంట్రల్, సౌత్ జోన్లలో 50, 11 డివిజన్లో బూత్ కమిటీల ఎన్నికల సమావేశం జరిగింది. సమావేశంలో ఆయా డివిజన్ల పోలింగ్ బూత్ నిర్మాణం కోసం స్థానిక నాయకుల అభిప్రాయాలతో నూతన పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. 144 పోలింగ్ బూత్ కు కొత్తకొండ అరుణ్ , 304 కు అడ్ల విక్రం రెడ్డి, 305 కు కాచం చంద్రశేఖర్ , 306 కు కోట్ర తిరుమల పటేల్, 307 కు గుర్రం శ్రీయజ్ఞ గౌడ్ 308 కు గోలి సురేష్ లు ,ఏకగ్రీవ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 290 బూత్ అధ్యక్షుడిగా మంద మహేష్ , 390 బూత్ అధ్యక్షుడుగా కనకం సన్నీ ,288 బూత్ అధ్యక్షుడిగా ఏ విజయ భార్గవ్ ,289 బూత్ అధ్యక్షుడిగా జి కనకరాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశాల్లో మాజీ మేయర్ డి శంకర్, కార్పొరేటర్ కొలిపాక అంజయ్య, సెంట్రల్, సౌత్ జోన్ కన్వీనర్ లు తణుకు సాయి కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, గుంజేటి శివకుమార్, అడిచర్ల రాజు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు దేవిశెట్టి నవీన్ కుమార్, బైరి శ్రీనివాస్ లతోపాటు స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు జంగాలపల్లి కుమార్, మైపాల్ రెడ్డి, బొడిగె సాయి చందన్, శ్యామల ,శ్రీనివాస్, రవీందర్, వెంకటేష్, శ్రీరాములు, శ్రీ సాయి తదితరులు పాల్గొన్నారు.

దేశం గొప్ప ఆర్థిక నిపుణుడిని కోల్పోయింది

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి)

భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ఒక ప్రకటన లో తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా ఆయన చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదన్నారు. ప్రధాని పి.వి సారథ్యంలో ఆర్థిక మంత్రిగా దేశానికి ఒక కొత్త దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత ఆయనది అని, ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయన్నారు. దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనది అన్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. సహనశీలిగా, వివాదరహితుడిగా, నిత్యం చిరునవ్వుతో కనిపించేవాడు. డా. మన్మోహన్ సింగ్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. దేశం ఒక గొప్ప ఆర్థిక నిపుణుడిని కోల్పోయిందని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఏజెన్సీలో పులి....!

ప్రజలను అప్రమత్తం చేసిన అటవీశాఖ

పాదముద్రల ఆధారంగా గుర్తించే ప్రయత్నం

కొత్తగూడ ఎఫ్ ఆర్ ఓ వజహత్

కొత్తగూడ డిసెంబర్ 27 జనంసాక్షి

ఏజెన్సీలో చాలా రోజుల తరువాత పులి సంచరిస్తుందనే సమాచారం గిరిజన ప్రాంత ప్రజల్లో కలవరం రేపింది. మండలంలోని ఊటాయి, కొనవూర్,సాధిరెడ్డి పల్లి పరిధిలోని ఉన్న అటవీ ప్రాంతాన్ని డీ ఎఫ్ ఓ విశాల్, ఎఫ్ డీ ఓ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నర్సంపేట రేంజ్ పరిధిలోని నీ మూడు చుక్కలపల్లి పరిధిలో ఉన్నటువంటి కొత్తగూడ రేంజ్ అటవీ ప్రాంతాన్ని కొత్తగూడ రేంజ్ అధికారి వజహత్ నేతృత్వంలో ఆ ప్రాంతాలాన్ని క్షుణంగా పరిశీలించారు.అటవీ జంతువు ఈ ప్రాంతంలో తిరిగినట్టు ఏమైనా పాదముద్రలు ఉన్నాయా అని పరిశీలించారు. ఏ జంతువు అనేది వాటి పాదముద్రల ఆధారంగా గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అవసరమైతే అనుమానాస్పద ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలు పెడతామన్నారు.అలాగే కోనాపూర్, సాధిరెడిపల్లి, ఓటాయి సమీప గ్రామప్రజలు ప్రయాణాలు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తగూడ రేంజర్ వజహత్ సూచించారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ కరుణ,సెక్షన్ ఆఫీసర్ రాజేష్,బీట్ ఆఫీసర్లు వేణు,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

వికటించిన హెర్బల్ మందు..

చికిత్స పొందుతూ మహిళ మృతి

భోజేర్వులో వెలుగులోకి వచ్చిన ఘటన

చెన్నారావుపేట, డిసెంబర్ 27 (జనం సాక్షి):

హెర్బల్ మందు వికటించడంతో వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రిలో గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ బాధిత మహిళ మట్టిపెల్లి యాదలక్ష్మి (40) శుక్రవారం మృతి చెందింది. వివరాల్లోకి వెళితే... చెన్నారావుపేట మండలంలోని భోజేర్వు గ్రామానికి చెందిన మిరాల మల్లయ్య-రాజమ్మ దంపతుల కూతురు యాదలక్ష్మి తన భర్తతో విడిపోయి 12 సంవత్సరాల కుమారుడు వెంకటేష్ తో కలిసి గత కొన్ని సంవత్సరాలుగా ఆమె పుట్టింటి వద్ద తల్లిదండ్రులతో కలిసి ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈమె మూర్ఛ వ్యాధితో బాధపడుతుంది. వైద్యుల సలహా మేరకు అలోపతి వైద్యం తీసుకుంటూ మళ్లీ మూర్ఛ రాకుండా జీవనం సాగిస్తుంది. ఈనెల 16వ తేదీన కవిత అనే మహిళ గ్రామంలో వారి ఇంటి వద్దకు వచ్చి తాను ఇచ్చే హెర్బల్ మందు ఒక 15 రోజులు వాడితే జీవితాంతం మూర్ఛ మందులు వాడనవసరం లేదని నమ్మబలకడంతో నమ్మిన యాదలక్ష్మి రూ.3 వేలు చెల్లించి అసలు పేరు లేని మందుని కొనుగోలు చేసి కవిత చెప్పినట్లు తాను వాడే మూర్ఛ మందులు ఆపి రెండు, మూడు రోజులు వాడింది. ఈనెల 19వ తేదీన అపస్మారక స్థితిలోకి వెళ్లిన యాదలక్ష్మిని కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఎంజీఎం ఆస్పత్రిలో ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్ డాక్టర్ బాలరాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గౌతమ్, కిడ్నీ వ్యాధి నిపుణులు డాక్టర్ మల్లేశ్వర్, పీజీ వైద్యులు డాక్టర్ తిరుపతిల బృందం ఆధ్వర్యంలో ఆమెను పరీక్షించారు. మూర్ఛ వ్యాధి తిరగబడడంతో పాటు పేరు లేని హెర్బల్ మందు వాడడం వల్ల కిడ్నీ, లివర్ రెండు దెబ్బతిని ప్రాణం మీదికి వచ్చిందని తెలిపారు. గత ఐదు రోజులుగా ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎంజీఎం ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఘటనపై విచారణ జరిపిన టిజిఎంసి పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ నరేష్ కుమార్, వరంగల్ హెల్త్ కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ శివ్వ సృజన్ లతో కూడిన బృందం బాధిత మహిళ చికిత్స

పొందుతున్న సమయంలో అందుతున్న చికిత్స గురించి ఆసుపత్రికి వెళ్లి తెలుసుకున్నారు. కవిత అనే మహిళ ఇచ్చిన హెర్బల్ మందు నమూనాను సేకరించి ల్యాబ్ పరీక్షకు పంపనున్నట్లు తెలిపారు. కన్నతల్లి మృతి చెందడంతో ఒక్కగానొక్క కుమారుడు వెంకటేష్ రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి అలాగే యాదలక్ష్మి మృతి చెందడంతో భోజేర్వు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

నేటి నుంచి నిలిచిపోనున్న టీజీబీ సేవలు

బెల్లంపల్లి, డిసెంబర్ 27, (జనంసాక్షి)

నేటి నుంచి మూడు రోజుల పాటు తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు నిలిచిపోనున్నట్లు తెలంగాణ గ్రామీణ ఉన్నతాధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకును తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం చేయనున్న నేపథ్యంలో కార్యాచరణలో భాగంగా బ్యాంకింగ్, యూపిఐ, మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఏఈపిఎస్, సీఎస్పి మొదలైన అన్ని బ్యాంకింగ్ సేవలు నేడు శనివారం నుంచి ఈనెలాఖరు మంగళవారం వరకు నిలిచి పోనున్నాయని వివరించారు. ఖాతాదారులు అత్యవసర అవసరాల కోసం 5 వేల రూపాయల నగదు పొందేందుకు సోమ, మంగళవారం వారల్లో బ్యాంకును సందర్శించవచ్చని అన్నారు. బుధవారం నుంచి బ్యాంకింగ్ సేవలు యధావిధిగా కొనసాగుతాయని అన్నారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1800202725 సంప్రదించాలన్నారు.

భూమి తగాదాలతో హత్య

కాటారం డిసెంబర్ 27 (జనం సాక్షి):

రెండు కుటుంబాల భూ తగాదాల మధ్య జరిగిన గొడవలు ఒకరి ప్రాణం తీసాయి. కాటారం మండల కేంద్రంలోని ఇప్పల గూడెం కు చెందిన డోంగిరి బుచ్చయ్య (55) అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన సోదారి లింగయ్య అనే వ్యక్తి కుటుంబంతో గత కొన్ని ఏండ్లుగా భూవివాదం చెదరేగుతుంది. రెండు కుటుంబాల మధ్య ఉన్న భూ వివాదంతో ఈరోజు ఒకరు ప్రాణాలు కోల్పోగా. మరో మహిళ కు తీవ్ర గాయాలయ్యాయి సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఇప్పల గూడెం కు చెందిన డోంగిరి బుచ్చయ్య శుక్రవారం ఉదయం వివాదంగా ఉన్న సోదారి లింగయ్య భూమి దగ్గరికి వెళ్లారు. లింగయ్య, భార్య పద్మ , బుచ్చయ్య మొదట ఇద్దరు గొడవ పడ్డారు. దీంతో బుచ్చయ్య ఆవేశం తో లింగయ్య భార్య పద్మను పారతో కొట్టడంతో లింగయ్య భార్య పద్మ తీవ్ర గాయాలపాలయింది. ఈ విషయాన్ని సోదారి లింగయ్య తన కుమారుడు సోదారి పవన్ కు చెప్పారు. తల్లి గాయపడిన విషయా న్ని తెలుసుకున్న పవన్ ఆవేశంతో ఇంటికి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో కాటారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని పశువుల ఆసుపత్రి ముందు దొంగిరి బుచ్చయ్య కనబడ్డాడు.

వెంటనే పవన్ అక్కడే ఉన్న కర్ర తీసుకుని బుచ్చయ్య తలపై కొట్టగా కింద పడి అక్కడికక్కడే మరణిం చాడు. రెండు కుటుంబాలు సాగు చేసుకుంటున్న భూమికి ఎవరికి భూమిపై తగిన రికార్డులు లేవని తెలిసింది. గతంలో కుడా ఈ రెండు కుటుంబాలు ఘర్షణ పడగా కేసులు నమోదు చేసినట్లు సీఐ నాగార్జున రావు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

సిపిఐ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసేదాకా పోరాడుదాం

కమ్యూనిస్టులే ఈ దేశానికి భవిష్యత్తు

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

భీమదేవరపల్లి డిసెంబర్ 27(జనం సాక్షి)

భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి శుక్రవారం దివంగత కామ్రేడ్ మంచాల తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి మంచాల రామ తో క్షేమ సమాచారాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ లో 1925 డిసెంబర్ 26న దేశానికి స్వాతంత్రం రాకముందు బడుగు బలహీన వర్గాల కు ఇలాంటి హక్కులు, స్వేచ్ఛ లేని సందర్భంలో 550 సంస్థానాలు రాచరిక పరిపాలనలో ఉన్న సందర్భంలో ఎస్సీ, బీసీ అనగారిన బడుగు బలహీన వర్గాలను వెట్టి చాకిరి తో మగ్గుతున్న సందర్భంలో ప్రజలను ఏకం చేసి బాంచన్ నీ కాల్మొక్త రోజుల నుంచి ప్రజలకు విముక్తి చేసింది సిపిఐ పార్టీ అని పేర్కొన్నారు.అ రోజుల్లో కమ్యూనిస్టులు మీద అప్పటి పాలకులు పెషావర్ లు,మీరట్ లు ఎన్నో కేసులు పెట్టారని అన్నారు.ఏడు సంవత్సరాలు జైల్లో కమ్యూనిస్టులు మగ్గారని అన్నారు.బ్రిటీష్ వారు దేశంలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఉంటే తమ అట్లు సాగ వని నాటి పాలకులు కమ్యూనిస్టు ప్రభుత్వాలు రాకుండా చేశారని అన్నారు. తల్లి పార్టీగా వామపక్షాల పార్టీలను కోరుతున్నది. అందరూ ఒక వేదిక మీదికి రావాలన్నారు అందరి ఏకమై కమ్యూనిస్టులే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే దాకా అందరం పోరాడుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రి బిక్షపతి,సిపిఐ జిల్లా కార్యదర్శి రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,మార్పాక అనిల్, పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించాలి

-ఎమ్మెల్సీ కవితకు వినతి

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 27 (జనం సాక్షి) :

నాయీబ్రాహ్మణులు తెలంగాణ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే విధంగా ప్రయత్నం చెయ్యాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శుక్రవారం రోజు హైదరాబాద్ లో వారి నివాసంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం లో దేవాలయాలోని కళ్యాణ కట్టలో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని, అన్ని దేవాలయాలలో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని, అదేవిధంగా

మా నాయీబ్రాహ్మణ కులస్థులు రోజంతా నిలబడి కులవృత్తిని నిర్వహించడం వలన అనేక ఆరోగ్యపరమైన ఇబ్బందులు వస్తున్నాయి. కాళ్ళ నరాలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు వస్తున్నాయి. అలాగే యాభై సంవత్సరాలు దాటిన నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం నేత, గీత కార్మికులకు

ఇచ్చే వృద్ధాప్య పింఛను లాంటి పథకాన్ని నాయీబ్రాహ్మణులకు కూడా వర్తింప చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మా నాయీబ్రా హ్మణుల సమస్యలు పరిష్కారం చేసే విధంగా తమరు శాసనమండలిలో ప్రస్తావన చెయ్యాలని కోరడం జరిగింది. నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం నా వంతు సహకరం అందిస్తానని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మానాల కిషన్, గొగ్గుల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు నడిగొట్టు సంతోష్ , శ్రీరాముల రమేష్ , గర్శకుర్తి విద్యానగర్, వెముగడ్డ, పరమేష్, సురంపల్లి పర్శారం తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన సమగ్ర శిక్ష ఉద్యోగస్థులు

గద్వాల నడిగడ్డ, గద్వాల 27 (జనంసాక్షి)

సమ్మెలో వినూత్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు స్మృతి వనం నుండి అంబేద్కర్ చౌక్ మీదుగా, కృష్ణవేణి చౌక్ మీదుగా సుంకులమ్మ అమ్మవారికి బోనం సమర్పించి, దర్శించుకున్నారు. అక్కడి నుండి పాత బస్టాండ్ మీదుగా రాజీవ్ మార్గు నుండి స్మృతి వనం వరకు బోనం ఎత్తుకొని సమగ్ర శిక్ష ఉద్యోగులు బోనంతో ఊరేగింపు చేసీ ర్యాలీ నిర్వహించారు. తమ డిమాండ్స్ నెరవేరాలని నిరసన తెలిపారు. నిరవధిక సమ్మె 18 వ రోజు చేరుతుందని తమ ఉద్యోగాలు రెగ్యులర్ అయ్యేలాగా ఇలానే కొనసాగిస్తామని, ఇన్ని రోజులు నిరాహార దీక్షలు చేసిన ప్రభుత్వంకు చీమకుట్టినట్టు కూడా లేదని, తమ ఉసురు తగులుతాదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ ఉద్యోగాన్ని రెగ్యులర్ చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటి కృష్ణ, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జితేందర్, పి ఈ టి అసోసియేషన్ సెక్రెటరీ భరత్ కుమార్, జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు మా సమ్మెకు మద్దతు తెలిపారు.

ఈతవనం తొలగించి.. మా పొట్టకొట్టొద్దు

జీవనోపాధి లేకుండా చేసి మా కుటుంబాలను రోడ్డుపాలు చేయొద్దు

రానాపూర్, కన్నాల గీత కార్మికుల మొర

మంథని, (జనంసాక్షి) :

ఈత వనాన్ని తొలగించి తమ పొట్టలు కొట్టి మా కుటుంబాలను బజార్ల పడేయకండి అని రానాపూర్, కన్నాలు గీత కార్మికులు ప్రభుత్వాన్ని, ఎన్టిపిసి యాజమాన్యాన్ని కోరుతున్నారు. శుక్రవారం పాలకుర్తి మండలం రానాపూర్ ఈత వనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతారు. రానాపూర్ కన్నాల గ్రామ శివారులో రెండు గ్రామాల గీత కార్మికులు ఈత చెట్లను సుమారు 500 గీత కార్మికుల కుటుంబాలు గీసుకుంటూ కలు అమ్ముకుంటూ అమ్ముకుంటూ జీవనం గడుపుతున్నారు. 1975 - 80 సంవత్సరంలో మధ్యకాలంలో కన్నాల, రాణాపూర్ శివారులోని వందలాది ఎకరాల వ్యవసాయ భూములు ఎన్టిపిసి పవర్ ప్రాజెక్టు కోసం రైతుల నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ప్రాజెక్టు నీటి నిల్వ కోసం రైతుల నుంచి భూమి సేకరణ చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం డ్యామ్ లో ఉన్న ఈత చెట్లను పూర్తిగా తొలగిస్తూ బూడిద చెరువు నిర్మాణం చేయడం కోసం ఎన్టిపిసి యమాన్యం చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతున్నదని

వారు ఆరోపించారు. ఈత చెట్లను తీసివేయడం వెంటనే ఆపివేయాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి కన్నాల, రానాపూర్ గౌడ సంఘం కార్మికులు కోరుతున్నారు. వాల్టాకు వ్యతిరేకంగా ఈత చెట్లను నరకడం సరికాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఏగోలపు రాజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు నాగుల నారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బాలగోని కుమార్ గౌడ్, సర్వాయి పాపన్న తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు పడాల రమేష్, మేడకోన రాజయ్య గౌడ్, ఎరుకల తిరుపతి గౌడ్, ఎరుకల రాముడు గౌడ్, వీరగోని శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్, మునిగల రంగయ్య గౌడ్, ఏగోలపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాలలో 76 కోట్ల 23 లక్షల నగదు జమ

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్

నస్పూర్, డిసెంబర్ 27, (జనంసాక్షి):

ప్రభుత్వ ఆదేశానుసారం మంచిర్యాల జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 76 కోట్ల 23 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేశామని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ప్రతిపాదించిన 326 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు 317 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 61 వేల 452 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసామని,ఇందులో 18 వేల 82 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని,సంబంధిత 5 వేల 144 మంది రైతుల ఖాతాలలో 76 కోట్ల 23 లక్షల రూపాయలు జమ చేశామని తెలిపారు. జిల్లాలో 24 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్ అనుమతులు జారీ చేశామని తెలిపారు

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
28 డిసెంబర్ 2024

మన్మోహనుడికి అశ్రునివాళి

- పార్థివదేహానికి నివాళ్లర్పించిన తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ సీఎంలు రేవంత్‌రెడ్డి, సుఖ్విందర్‌సింగ్ సిక్కు
- మహానేతతో జ్ఞాపకాలను నెమరువేసుకున్న తెలంగాణ మంత్రులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (జనంసాక్షి) : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కు నివాళులు అర్పించారు. వారి వెంట తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాంనాయక్, అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, ఏఐసిసి కార్యదర్శి సంపత్ తదితరులున్నారు. భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి పర్యాటక ,సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన అత్మకు సద్గతులు చేకూరాలని ఆకాంక్షించారు. భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన అత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి :

భారతదేశం మహోన్నత వ్యక్తిని కొల్పోయిందని, ఆయన మరణం దేశానికి తీరని లోటన్నారు. దేశ రూపురేఖలే మార్చేసిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ అని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయన సేవలను కొనియాడారు. దశాబ్ద పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా మార్చారని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే పార్లమెంట్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు పాసై యావత్ తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేసుకున్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన గొప్ప నాయకుడు మన్మోహన్ సింగ్ కు కృతజ్ఞతగా ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించినట్లు మంత్రి చెప్పారు.

దేశానికి తీరని లోటు : పొన్నం

భారతదేశం ఆర్థికవేత్త, నిరాడంబరి ఒక గొప్ప మహోన్నత వ్యక్తిని కొల్పోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు. దేశ రూపురేఖలే మార్చేసిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ అని ఆయన సేవలను కొనియాడారు. దశాబ్ద పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా మార్చారని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రత, సమాచార హక్కు చట్టం ఇలా ఎన్నో సంస్కరణలు చేసి దేశ రూపురేఖలు మార్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే 15వ లోకసభలో తాను పార్లమెంట్ సభ్యుడిని అని ఎన్నో సమావేశాల్లో ప్రధాని మన్మోహన్ సింగ్ తో కలిసి పాల్గొన్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు పార్లమెంట్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టే సమయంలో నేతలందరినీ ఓక్కతోటి పైకి తీసుకురావడానికి సమావే శం ఏర్పాటు చేసి తెలంగాణ పట్ల తనకంటూ ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించిన మన్మోహన్ సింగ్ ఇకలేరు అనే వార్త తీవ్రంగా కలిసి వేస్తుందని, తెలంగాణ ప్రజల గుండెల్లో మన్మోహన్ సింగ్ చిరస్థాయిగా నిలుస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఆదిలాబాద్ అడవుల్లో అరుదైన పక్షిరాజం

అదిలాబాద్ జిల్లా అంటేనే అడవుల జిల్లా పక్షుల కిలకిలరావాలు, వన్యప్రాణులు, పెద్దపులి వంటి క్రూర మృగాలు సంచరిస్తుంటాయి. శీతాకాలంలో జిల్లా అడవుల్లో దేశ విదేశాల నుంచి అరుదైన పక్షులు ఇక్కడికి వస్తుంటాయి. ఇక్కడి అడవుల్లో ఉండే చెట్లపై గూళ్ళు నిర్మించుకుని మార్చి నెలలో తిరిగి వాటి గమ్య స్థానానికి వెళ్ళి పోతాయి. దీంట్లో భాగంగానే ఇటీవల ఓ కొత్తరకమైన పక్షిరాజం అందరిని ఆకట్టుకుంటుంది. పేరు బ్లాక్ నేప్డ్ మోనార్చ్ అనే పక్షి. ఇది నీలపు రంగులో ఉండి తలపైన కిరీటం మాదిరిగా ఉండి తలపై గుండ్రటి నల్లటి బూరు కలిగి ఉంటుంది. చూడడానికి ఈ పక్షి అందంగా ఉంటుంది. ఈ ప్రాంతంలో ఈ పక్షి కనిపించడం ఇదే మొదటిసారి. జిల్లాలోని తలమడుగు మండలం కోసాయ్ అటవీ ప్రాంతంలో ఈ పక్షి కొన్ని రోజులుగా కనిపిస్తూ అందరిని ఆకట్టుకుంటుంది. ఈ పక్షి ఫోటోను శుక్రవారం జనంసాక్షి తన కెమెరాల్లో బంధించింది.

– ఆదిలాబాద్ ప్రతినిధి(జనంసాక్షి) (లింగంపల్లి కృష్ణ)

మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి, డిసెంబర్ 27 (జనంసాక్షి) : మాజీ ప్రధాని, ప్రఖ్యాత ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌జీ మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థిక రాజనీతిజ్ఞుడని కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేసిన ఆర్థిక సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా ఎదిగి దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని అన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. ఆయన కుటుంబానికి, ఆత్మీయులకు, అభిమానులకు సానుభూతి తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విచారం వ్యక్తం చేశారు. అతని దూరదృష్టి విధానాలు, ఆర్థిక సంస్కరణలు భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదగడానికి పునాది వేసిందని జగన్ అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కానిస్టేబుల్ వేధింపులు.. పిహెచ్‌డి విద్యార్థి బలవన్మరణం



హైదరాబాద్, డిసెంబర్27 (జనంసాక్షి) : కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పరిశోధక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు తిరిగివ్వాలని వేధించడంతో మనస్తాపానికి గురైన దీప్తి ఉరేసుకుని బలవన్మరణాని పాల్పడింది. ఈ కేసులో సంగీతరావు, అనిత, ఆమె తండ్రి సోమయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనిత భర్త అనిల్, సైదులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలిలా ఉన్నాయి. నాచారంలోని బాపూజీనగర్ సరస్వతీకాలనీకి చెందిన పులివర్తి దీప్తి(28) హబ్సిగూడలోని ఐఐసీటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)లో ప్రాజెక్టు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దీప్తి తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. సంగీతరావుకు డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బెల్లా అనిల్‌తో పరిచయముంది. సంగీతరావు.. అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం రూ.15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో అనిల్ తన డబ్బు తిరిగివ్వాలని దీప్తిని అడిగేవాడు. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అనిల్ పట్టించుకోకుండా తన భార్యతో నాచారం ఠాణాలో ఫిర్యాదు చేయించాడు. దీప్తి, సంగీతరావు మీద ఛీటింగ్ కేసు నమోదైంది. అనిల్, అనిత న్యాయస్థానంలో సివిల్ దావా కూడా వేశారు. మనస్తాపానికి గురైన దీప్తి బుధవారం రాత్రి 10 గంటల సమయంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి వచ్చి చూసేసరికి అప్పటికే మరణించింది. ఫోన్ తనిఖీ చేస్తే.. సెల్ఫీ వీడియో ఉంది. నాచారం పోలీసులు అనిత, అనిల్, సోమయ్య, సైదులు మీద కేసు నమోదు చేశారు. 'నా మరణానికి అనిల్, ఆయన భార్య అనిత, ఆమె తండ్రి సోమయ్య కారణం. నాన్న డబ్బు తీసుకుంటే నామీద నకిలీకేసు నమోదు చేయించి జీవితాన్ని నాశనం చేశారు. ఈ కేసుల మీద పోరాడే స్థోమత లేదు. నా మరణంతోనైనా కుటుంబానికి న్యాయం జరుగుతుంది. నా చావుకు కారణమైన వాళ్లకు శిక్షపడాలి. నా మృతదేహాన్ని వైద్య పరిశోధనకు ఇచ్చేయండి' అని కన్నీరు పెట్టుకుంటూ సెల్ఫీ వీడియో చిత్రీకరించింది. దీప్తి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓరుగల్లుతో మన్మోహన్‌తో విడదీయరాని బంధం

- ఆనాటి జ్ఞపకాలు గుర్తు చేసుకున్న నేతలు

వరంగల్, డిసెంబర్27 (జనంసాక్షి) : ఓరుగల్లుతో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు అనుబంధం ఉంది. వరంగల్ ఆర్ఈసీలో 1992లో జరిగిన కాకతీయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి నాడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి హోదాలో డాక్టర్ మన్మోహన్‌సింగ్ హాజరయ్యారు. కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ జయశంకర్ సారథ్యంలో జరిగిన వేడుకల్లో ఆయన చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఆయన మామునూరుకు రాగా అక్కడి నుంచి ఆర్ఈసీకి చేరుకున్నారు. నాడు రాష్ట్ర మంత్రులుగా పొన్నాల లక్ష్మయ్య, మాదాడి నర్సింహారెడ్డి, జగన్నాయక్, పీవీ రంగారావు, వరంగల్, హనుమకొండ పార్లమెంటు సభ్యులుగా ఆర్.సురేందర్‌రెడ్డి, కమాలుద్దీన్ అహ్మద్, కేయూ పాలక మండలి సభ్యుడిగా డాక్టర్ బండా ప్రకాశ్ బృందం మన్మోహన్‌సింగ్‌తో వేడుకలలో పాల్గొన్నారు. ఈ వేదికపైనే ప్రపంచ ధ్వని అనుకరణ కళాకారుడు నేరెళ్ల వేణుమాధవ్, ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు గౌరవ డాక్టరేట్ అందించారు. తొలిసారిగా ఎంపీగా గెలిచిన తర్వాత తనకు కేంద్రసహాయ మంత్రి రావడంలో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ పాత్ర ఎంతో ఉందని ఎంపి పోరిక బలరామ్ అన్నారు. గిరిజన సామాజిక వర్గం నుంచి ఎన్నికైన తనను మన్మోహన్‌సింగ్ ఎంతో ప్రోత్సహించేవారు. విద్య, వైద్యంతో పాటు పేదలకు ఉపయోగపడే ఏ పని కావాలన్నా తనను అడుగు ఇస్తానంటూ వెన్నుతట్టి ప్రోత్సహించిన ఆయన మృతి చెందారనే విషయం తెలిసి తండ్రిని కోల్పోయినంత బాధగా ఉంది. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయన సహకారంతోనే తాడ్వాయి–పస్రా అటవీ రహదారి విస్తరణతోపాటు పలు అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేసుకున్నారు. భారత మాజీప్రధాని మన్మోహన్‌సింగ్‌తో తనకు విడదీయరాని అనుబంధం ఉందని రాష్ట్ర మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సంతాపాన్ని ప్రకటించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, దేశ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ పనిచేసిన సమయంలో తాను అనేకసార్లు కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి ఏపీలో తాను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిగా బాబ్లీ ప్రాజెక్టు, నాగార్జునసాగర్ అంశంలో మన్మోహన్‌సింగ్‌ను కలిసి మాట్లాడానని చెప్పారు. మన్మోహన్‌సింగ్ మరణం తీరని లోటని పేర్కొన్నారు.

బుక్‌ఫెయిర్ వేదికలు బిజీబిజీ

హైదరాబాద్, డిసెంబర్ 27 (జనం సాక్షి) : హైదరాబాద్ బుక్ ఫెయిర్లో రెండు వేదికలు పలు సాహితీ కార్యక్రమాలతో, పుస్తకావిష్కరణలతో కళకళలాడుతున్నాయి. వారం నుంచి క్రమం తప్పకుండా ప్రజల నుంచి భారీ స్పందన వస్తోంది. స్టాళ్లు పుస్తక ప్రియులతో నిండిపోతున్నాయి. మరో రెండు రోజుల్లో అంటే డిసెంబర్ 29న బుక్ ఫెయి ర్ ముగిసుం డటంతో పుస్తకప్రియులు ఈ రెం డు రోజులూ బుక్ ఫెయిర్ను మరింత సద్వినియోగం చేసుకోవాలని బుక్ ఫెయిర్ అధ్యక్ష, కార్యదర్శులు యాకూబ్, ఆర్ వాసు కోరారు.

పింఛను చెల్లించాల్సిన బాధ్యత యాజమాన్యానిదే..

- సిఎంపిఎఫ్ఓ సమావేశంలో చర్చ

(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)

కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సిఎమ్‌పిఎఫ్ఓ)కి సంబంధించిన పెన్షన్ ఫండ్ బలోపేతం కోసం ఏర్పాటైన అత్యున్నత స్థాయి కమిటీ మూడో సమావేశం గురువారం సిఐఎల్ ప్రధాన కార్యాలయంలో జరిగింది. బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బొగ్గు ఉద్యోగులు, అధికారులకు నిరంతరం పింఛను అందజేసే అంశంపై చర్చించారు. పింఛను చెల్లించాల్సిన బాధ్యత యాజమాన్యానిదేనని సమావేశంలో పేర్కొన్నారు. అంటే, పెన్షన్ ఫండ్‌ను బలోపేతం చేయడానికి, ఈ మొత్తాన్ని కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) మరియు సింగరేణి కొలీరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్) మాత్రమే విడుదల చేస్తాయి. పింఛన్‌లో కోత ఉండదని కూడా సమావేశంలో అంగీకరించారు. సమావేశంలో సీఎంపిఎఫ్ సంస్థ మరియు కోల్ ఇండియా సమర్పించిన గణాంకాలలో వ్యత్యాసం కారణంగా, సీఎంపిఎఫ్ కమిషనర్ మరియు కోల్ ఇండియా డైరెక్టర్ ఫైనాన్స్ తమలో తాము సమావేశమై గణాంకాలను సరిదిద్దాలని నిర్ణయించారు. దీని తర్వాత, ఈ కమిటీ జనవరి 8, 2025న మళ్లీ సమావేశం కానుంది. డేటాపై అంగీకరించిన తర్వాత, అది సీఎంపీఫ్ సంస్థ యొక్క ట్రస్టీల బోర్డుకు సిఫార్సు చేయబడుతుంది.సీఎంపిఎఫ్ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, కోల్ ఇండియా డైరెక్టర్ (పర్సనల్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్) వినయ్ రంజన్, డైరెక్టర్ (ఫైనాన్స్) ముఖేష్ అగర్వాల్, ఈపీఎఫ్ ఓ ??అడిషనల్ కమిషనర్ అపరాజిత జగ్గీ, సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్) సమావేశంలో పాల్గొన్నారు. యూనియన్ ప్రతినిధులుగా రామేంద్ర కుమార్ (ఎఐటియుసి), డిడి రామానందన్ (సిఐటియు), రాకేష్ కుమార్ (హెచ్ఎంఎస్), ఆశిష్ మూర్తి (బిఎంఎస్) హాజరయ్యారు. సమావేశంలో కమిటీ, ట్రస్టీ బోర్డు సభ్యుడు బిఎంఎస్ నాయకుడు కె. లక్ష్మారెడ్డి పాల్గొనలేదు. పింఛను నిధిని పటిష్టం చేసేందుకు ఈ ఏడాది జూన్‌లో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన విషయం ఇక్కడ ప్రస్తావించాలి. కమిటీ మొదటి సమావేశం జూలై 1, 2024న జరిగింది. కమిటీలో యూనియన్ ప్రతినిధిగా సిఐటియు నాయకుడు డిడి రామానందన్‌ను మాత్రమే చేర్చారు. శ్రీరామానందన్ అభ్యర్థన మేరకు హెచ్ఎంఎస్, బీఎంఎస్, ఏఐటీయూసీ ప్రతినిధులను కూడా కమిటీలో చేర్చారు. దీని తరువాత, దాని సమావేశం సెప్టెంబర్ 30, 2024 న న్యూఢిల్లీలో జరిగింది. మూడవ సమావేశం డిసెంబర్ 26, 2024 న జరిగింది.

నిమ్స్‌లో ఓపీ సేవలు బంద్

హైదరాబాద్, డిసెంబర్ 27 (జనంసాక్షి) : భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి దేశమంతా నివాళులర్పిస్తోంది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి కూడా మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించింది. అయితే మాజీ ప్రధాని మృతికి నివాళిగా శుక్రవారం ఓపీ(ఔట్ పేషెంట్) సేవలను నిలిపివేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ బీరప్ప ప్రకటించారు. కేవలం ఎమర్జెన్సీ, క్యాజువలిటీ సర్వీసులు మాత్రమే పని చేస్తాయని పేర్కొన్నారు. ఓపీ సాధారణ సేవలు డిసెంబర్ 28 నుంచి అందుబాటులోకి వస్తాయని డాక్టర్ బీరప్ప స్పష్టం చేశారు. ఓపీ సేవలను ఆకస్మికంగా నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తాము ఎక్కడ చూయించుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఓపీ సేవలు బంద్ చేస్తున్నట్లు ఎలాంటి ప్రకటన చేయకపోవడం, ఇక్కడికి వచ్చాక సేవలు నిలిపివేసినట్లు తెలియడంతో రోగులు, వారి అటెండర్లు నిమ్స్ డాక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370